సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం | 27 ఆగస్టు 2017 | హైదరాబాద్
సంపుటి 10 | సంచిక 296 | పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


Lalithaa™

హైదరాబాద్ • తిరుపతి • విశాఖపట్నం • చెన్నై • మధురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు

34 ఏళ్లకు పైగా, నగల సామ్రాజ్యంలో ఉన్నత సంప్రదాయాలతో, చేతిరాశికి ప్రతిరూపంగా నిలుస్తూ.. దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా భాసిల్లుతున్న లలితా జ్యువెల్లరి మీ శుభాశిస్సులతో తెలంగాణలో అడుగిడుతోంది.

హైదరాబాద్, సోమాజిగూడలోని మా కొత్తషోరూంకు సుస్వాగతం!

జ్యోతి ప్రజ్వలన



శ్రీ బండారు దత్తాత్రేయ గారు
కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వర్యులు.

గౌరవ అతిథులు



శ్రీ డా॥ టి.సుబ్బరామిరెడ్డి గారు
పార్లమెంటు సభ్యులు మరియు ఛైర్మన్ కమిటీ ఆన్ సబార్డినేట్ లెజిస్లేషన్, రాజ్యసభ.



శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారు
హోం, కార్మిక శాఖ మంత్రి వర్యులు, తెలంగాణ.



శ్రీ చింతల రామచంద్రారెడ్డి గారు
శాసనసభ సభ్యుడు, ఖైరతాబాద్.



శ్రీ దిలీప్ చాబ్రియా గారు
ఛైర్మన్, డీసీ డిజైన్ ప్రై. లిమిటెడ్.



శ్రీ డా॥ ఐసరి కె.గణేశ్ గారు
ఛైర్మన్, వేల్స్ విశ్వవిద్యాలయం, చెన్నై.



శ్రీ కె.టి.శ్రీనివాస రాజా గారు
మేనేజింగ్ డైరెక్టర్, అడయార్ ఆనందభవన్ (ఏ2బి).

అధిక తరుగు నుండి స్వాతంత్ర్యం

అన్ని ఆభరణాల శ్రేణిపై ఆశ్చర్యపోయేరీతిలో అతి తక్కువ తరుగు!

కేవలం 1 నుంచి 9% వరకు తరుగు. కొన్ని ఆభరణాలకు మాత్రమే 10 నుంచి 16%. చైన్లు 3% నుంచి తరుగు | గాజులు 4% నుంచి తరుగు.

మీరు మునుపెన్నడూ చూడని ఆకట్టుకునే లక్షలాది డిజైన్లతో లెక్కలేనన్ని కౌంటర్లు. తయారీ ధరకే.. బంగారు, వజ్రాభరణాలు..!


ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక సదుపాయం

అన్ని బంగారు నగలకు **తరుగులో 1% రాయితీ** | అన్ని వజ్రాభరణాలకు క్యారెట్‌కు **రూ.2000 తగ్గింపు**

ఇది అత్యంత పరిమితకాలమే !

బంగారం, వజ్రం, వెండి, ప్లాటినం
ఆభరణాల మహా సామ్రాజ్యం.

BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు !



www.lalithaajewellery.com

వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.48000 నుంచి
V.A గ్రాముకు రూ.975 మాత్రమే

స్వర్ణ ఉదయం
11 నెలల 'నగల కొనుగోలు పథకం'
మొదటినెల వాయిదా ఉచితం !
100% తరుగు లేదు.


అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఒకసారి నగదు చెల్లించి తరుగు లేకుండా 7 నెలల తర్వాత మనసుకు నచ్చిన నగలను కొనొచ్చు.
100% తరుగు లేదు
పాత నగలు ఇచ్చి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు.

6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్. ఫోన్: 040 - 6748 6677.



సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
సంపుటి 10 | సంచిక 296
ఆదివారం | 27 ఆగస్టు 2017 | విజయవాడ
పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : షష్ఠి రా. 11.07, నక్షత్రం : స్వాతి రా. 7.21, వర్జ్యం రా. 1.25 నుంచి రా.3.09 వరకు, రాహుకాలం: సా. 4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా. 4.47 నుంచి 5.38 వరకు, సూర్యోదయం: ఉ. 6.05 గం; సూర్యాస్తమయం: సా. 6.30 గం.

వెంకయ్య సేవలు అమోఘం

- రాష్ట్రానికి వెంకయ్య ఎంతో చేశారు
- నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డారు
- విభజన సమయంలో ఆయన స్ఫూర్తి ప్రశంసనీయం
- ఆయన నేతృత్వంలో రాష్ట్రానికి మూడు స్మార్ట్ సిటీలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడు తన రాజకీయ జీవితంలో సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను అలంకరించిన అన్ని పదవులకూ వన్నె తెచ్చారని కొని యాడారు. క్రమశిక్షణకు, సేవా భావానికి మారుపేరుగా నిలిచారని చెప్పారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మిగతా 6లో

తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లు

- అమరావతిలో వెంకయ్యకు అపూర్వ స్వాగతం
- అసమానతలు తొలగినపుడే అభివృద్ధి సాధ్యం
- తెలుగును పరిపాలనా భాషగా మార్చాలి
- ప్రతి గ్రామానికీ రోడ్లు నిర్మాణం కావాలి
- ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలహించుకోకుండా కలిసి మెలిసి పనిచేయాలని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు భాషను పరిరక్షించాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగబద్ధ పదవిని అలంకరించిన తర్వాత అడుగుపెట్టిన తనకు అపూర్వ మిగతా 6లో



విజేత ఎవరో?



- నంద్యాల కౌంటింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ
- గెలుపుపై ధీమాగా ఇరుపార్టీల నేతలు
- ఎవరు గెలిచినా మెజారిటీ మాత్రం అంతంతే
- కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు- 15 బల్లల ఏర్పాటు
- 28న ఓట్ల లెక్కింపునకు సన్నద్ధం

6లో

అట్టుడికిన హర్యానా

- డేరా చీఫ్‌పై తీర్పు పర్యవసానం
- పరిస్థితి ఉద్రిక్తం
- అల్లర్లలో పాల్గొన్న 524 మంది అరెస్టు



- 2500 లాఠీలు, పదునైన ఆయుధాలు స్వాధీనం
- డేరాకు సంబంధించిన అన్నీ భవనాల్లో సోదాలు
- నష్టాన్ని పూడ్చేందుకు గుర్మీత్ ఆస్తులను వినియోగించాలని హైకోర్టు సూచన
- గుర్మీత్ సింగ్‌కు ఖైదీ నంబర్ 1997 కేటాయింపు
- ఆయనకు జైల్లో ఎటువంటి ప్రత్యేక సదుపాయాలూ లేవు
- సంయమనం పాటించాలంటూ రాష్ట్రపతి ట్వీట్

చండీగఢ్: డేరా సచ్చా సౌదా అధినేత రామ్ రహీమ్ సింగ్ దోషిగా తేలిన అనంతరం చెలరేగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో పంజాబ్, హరియాణా హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. తీర్పు అనంతరం చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో కలిగిన నష్టాన్నిపూడ్చేందుకు మిగతా 6లో

సంపాదకీయం

editpage@suryaa.com

“ఈ దాడి నేపథ్యంలో సమీప ప్రాంతంలో ఉన్న కుటుంబాలు అన్నిం టినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఉగ్రవాదులకు బందీలుగా ఎవరు చిక్కలేదని, ఇతర ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టేందుకు అదనపు బలగా లను ఆ ప్రాంతానికి పంపామని జమ్మూ కాశ్మీర్ పోలీసు అధికారులు తెలి పారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు తోడు, ఆ రాష్ట్రంలోని వేర్పాటువాద నేతలు ముఖ్యంగా కాశ్మీర్ లోయలో కల్లోలాన్ని మరింత ప్రజ్వరిల్లజేస్తున్నారు. పాక్ సైన్యం, దాని గూఢచారి సంస్థ ఐఎస్ఐ ప్రోద్బలంతో తీవ్రవాదులు కాశ్మీర్‌లో చొరబాటుకు సదా ప్రయత్నిస్తూనే ఉన్నారు. వారి ప్రయత్నాన్ని సరిహ ద్దులో భద్రతా దళాలు అడ్డు కుంటున్నాయి. పర్యవసానంగా ఉభయ వర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకు ంటున్నాయి. పాక్ సైన్యం కూడా తన వంతుగా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు పాల్పడుతోంది. ఆ కాల్పులలో సాధారణ ప్రజానీ కానికీ నష్టం వాటిల్లుతోంది. ఎన్‌కౌంటర్లలో తీవ్రవాదులు మరణిస్తే అందుకు నిరసనసూచకంగా కాశ్మీర్ లోయలో తీవ్ర స్థాయిలో సంఘర్షణలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తోంది. పలువురు క్షతగాత్రులు అవుతున్నారు. ఇది మళ్లీ నిరసన ప్రదర్శనలకు, బంద్‌లకు దారి తీస్తోంది. ఇది ఒక విష వలయంలా మారిపోయింది.”

కాశ్మీర్‌లో మళ్లీ ఆత్మాహుతి దాడి

దాయాది దేశం పాకిస్తాన్, వేర్పాటువాద సంస్థలు, తీవ్రవాదుల ధర్మమా అని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రావణకాష్ఠంలా తయారైంది. దేశానికి కిరీటం అనదగిన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాశ్మీర్ లోయ ప్రాంతం ప్రస్తుతం అల్లకల్లోలంగా ఉన్నది. పాకిస్తాన్ ఆ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు నెలకొ నకుండా రకరకాల కుట్రలు సాగిస్తోంది. పాకిస్తాన్ ప్రేరేపిత వేర్పాటువాద నేతల నిరసన పిలుపుల ఫలితంగానే కాకుండా, ఆ దేశంలో తిష్ట వేసి రాష్ట్రంలో ఉగ్ర కార్యకలాపాలను అన్ని విధాల ప్రేరేపిస్తున్న లష్కర్, జైషే వంటి ఉగ్రవాద సంస్థల నేతల అండదండలతో చెలరేగుతున్న ఉగ్రవాదుల వల్ల కూడా అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా తయారయ్యాయి. రాష్ట్ర పోలీసు బలగాలతో పాటు భద్రతా దళాలు ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ పరిస్థితులు చక్కబడడం లేదు. తాజాగా రాష్ట్రంలోని పుల్వామాలో జిల్లా పోలీస్ కాంప్లెక్స్‌పై ఉగ్రవాదులు శనివారం తెల్లవారు జామున జరిపిన ఆత్మాహుతి దాడిలో ఎనిమిది మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మరి ఆరుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. దీనితో అక్కడ భారీ స్థాయిలో ఎదురుకాల్పులు సాగాయి. ఈ ఎదురుకాల్పులలో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. మరింత మంది ఉగ్రవాదులు పుల్వామా జిల్లాలో సంచరిస్తున్నట్లుగా భద్రతా దళాలు భావిస్తు న్నాయి. విదేశీ ఉగ్రవాదులుగా భావిస్తున్న ఆ ముష్కరులను ఏరివేసేందుకు భద్రతా దళాలు ప్రస్తుతం భారీ ఆపరేషన్ చేపట్టాయి. పుల్వామాలో పోలీసు లైన్ల వద్ద కాపలాగా ఉన్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగారు. ఈ దాడి నేపథ్యంలో సమీప ప్రాంతంలో ఉన్న కుటుంబాలు అన్నిం టినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఉగ్రవాదులకు బందీలుగా ఎవరు చిక్కలేదని, ఇతర ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టేందుకు అదనపు బలగా లను ఆ ప్రాంతానికి పంపామని జమ్మూ కాశ్మీర్ పోలీసు అధికారులు తెలి పారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు తోడు, ఆ రాష్ట్రంలోని వేర్పాటువాద నేతలు ముఖ్యంగా కాశ్మీర్ లోయలో కల్లోలాన్ని మరింత ప్రజ్వరిల్లజేస్తున్నారు. పాక్ సైన్యం, దాని గూఢచారి సంస్థ ఐఎస్ఐ ప్రోద్బలంతో తీవ్రవాదులు కాశ్మీర్‌లో చొరబాటుకు సదా ప్రయత్నిస్తూనే ఉన్నారు. వారి ప్రయత్నాన్ని సరిహ ద్దులో భద్రతా దళాలు అడ్డు కుంటున్నాయి. పర్యవసానంగా ఉభయ వర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకు ంటున్నాయి. పాక్ సైన్యం కూడా తన వంతుగా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు పాల్పడుతోంది. ఆ కాల్పులలో సాధారణ ప్రజానీ కానికీ నష్టం వాటిల్లుతోంది. ఎన్‌కౌంటర్లలో తీవ్రవాదులు మరణిస్తే అందుకు నిరసనసూచకంగా కాశ్మీర్ లోయలో తీవ్ర స్థాయిలో సంఘర్షణలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తోంది. పలువురు క్షతగాత్రులు అవుతున్నారు. ఇది మళ్లీ నిరసన ప్రదర్శనలకు, బంద్‌లకు దారి తీస్తోంది. ఇది ఒక విష వలయంలా మారిపోయింది. ఇది వరకు ఎల్ఒసి మీదుగా కాశ్మీర్‌లోకి చొరబాటుకు పాక్ ప్రేరేపణతో ఉగ్రవాదులు పన్నిన కుట్రను భారత సైన్యం భగ్నం చేసింది. ఈ సందర్భంగా రెండు వేర్వేరు ప్రాంతాలలో భారీ స్థాయిలో ఎన్‌కౌంటర్లు జరి గాయి. ఆ ఎన్‌కౌంటర్లలో పది మంది తీవ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. వారిలో ఒక ఉగ్ర సంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ అధినేత సబ్జార్ అహ్మద్ భట్ కూడా ఉన్నాడు. అతని మృతి హిజ్బుల్ ముజాహిదీన్‌కు తీవ్ర శరాఘాతమే. శనివారం భద్రతా దళాలు మట్టుబెట్టిన అహ్మద్... జకీర్ మూసా తరువాత హిజ్బుల్ చీఫ్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు చెబుతున్నారు. మూసా గత ఏడాది బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్ అనంతరం హిజ్బుల్ బాధ్యతలు చేపట్టాడు. వేర్పాటువాదులపై చేసిన ఒక ప్రకటనతో హిజ్బుల్ విభేదించడంతో మూసా ఇటీవలే హిజ్బుల్ నుంచి బయటికి వచ్చేశాడు. రామ్‌పూర్ సెక్టార్‌లో ఎల్ఒసి వద్ద ఉగ్రవాదుల కదలికలను గస్తీ బృందం పసిగట్టిందని సైనికాధికారి ఒకరు వెల్లడించారు. చొరబాటును నిలువరించే క్రమంలో సైనికులకు, ఉగ్రవాదులకు పెద్ద ఎత్తున కాల్పులు జరిగాయి. మొత్తం నలుగురు ఉగ్రవాదులు మృతి చెందగా మరికొందరు ఉగ్రవాదులు దాక్కునే అవకాశం ఉండడంతో సైనికులు ఆ ప్రాంతం మొత్తం జల్లెడపట్టారు. మరో వైపు పుల్వామా జిల్లాలోని ట్రాల్ ప్రాంతంలోనూ అదే సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. సోయ్‌మోహ్ గ్రామంలో హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న సమాచారంతో ఆ ప్రాంతమంతా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మిలిటెంట్లు దాగి ఉన్న ఒక ఇంటిని చుట్టుముట్టిన భద్రతా సిబ్బంది వారిపై కాల్పులు జరిపారు. దీనితో మిలిటెంట్లు ఎదురుకాల్పులకు పాల్పడ్డారు. ఈ ఎన్‌కౌంటర్‌లో హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ సబ్జార్ భట్‌ను, మరొక ఉగ్రవాదిని సైన్యం మట్టుబెట్టింది. అది వేసవి కావడంతో మంచు మొత్తం కరిగిపోయి ఉగ్రవాదులు చొరబడేందుకు సరిహద్దు వెంబడి అనుకూల వాతావరణ నెలకొందని, ఈ నేపథ్యంలోనే ఇటీవల చొరబాటు యత్నాలు విపరీతంగా పెరిగాయని సైన్యం చెప్పింది. అయితే, అటువంటి ప్రయత్నాలన్నిటినీ సమర్థంగా తిప్పికొడుతున్నట్లు మేజర్ జనరల్ అశోక్ నారులా వెల్లడించారు. కాగా, గత మే నెల 1న పాకిస్తాన్ సైనిక మూకలు ఉగ్రవాదులతో కలిసి ఇద్దరు సైనికులను పాశవికంగా హత్య చేసి, ఛిద్రం చేసిన ఘటనపై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న విషయం విదితమే. చొరబాటుకు ప్రయత్నించిన ఇద్దరు పాకిస్తాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బిఎటి) ముష్కరులను భారత సైన్యం హతమార్చింది. కాశ్మీర్ లోయలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుం టున్నప్పుడు పలు ప్రాంతాలలో కొన్ని రోజుల పాటు బంద్‌కు వేర్పాటువాద సంస్థలు పిలుపు ఇవ్వడం పరిపాటి అయింది. వారు ఇందుకు సామాజిక మీడి యాను ఉపయోగించుకుంటుండడంతో జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తోంది. హిజ్బుల్ ముజాహిదీన్ తీవ్రవాది సబ్జార్ అహ్మద్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టినట్లు తెలియగానే రాష్ట్రంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం అదే విధంగా నిలిపివేసింది. కాగా రాళ్లు విసిరే ఆందోళనకారులు వాట్సాప్ ద్వారా ఆడియో మెసేజ్‌లు పంపుకుంటున్నారనీ, అహ్మద్ ఎన్‌కౌంటర్, అంత్యక్రియలపై రెచ్చగొట్టే ప్రచారం చేస్తుండడం వల్లే మొబైల్ సేవలు నిలిపివేసినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. రాళ్లు విసిరే నిరసనకారులకు వివిధ వాట్సప్ గ్రూప్‌ల ద్వారా సందేశాలు అందుతున్నాయనీ, అప్పటికే కాశ్మీర్ లోయలో పలు చోట్ల హిజ్బుల్ మద్దతుదారులు రోడ్లపై అడుగుపెట్టారని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నం కనీస వేతనాల జాడేది



కప్పర ప్రసాదరావు : 9676776622

- అమలుకు నోచని బోర్డు సిఫారసులు
- కర్మాగారాల అనుమతులకు సింగిల్ విండో
- కార్మికుల సమస్యల పరిష్కారానికి నో వే
- మాటలకే పరిమితమవుతున్న పథకాలు
- విద్య, వైద్యం అందక కార్మికుల వెతలు

కష్టేఫలి... అంటే కష్టం ఫలించాలి. కష్టపడిన వాడికి ఫలితం దక్కుతుంది. ఇది పెద్దలు చెప్పిన మాట. కానీ ఇప్పుడు కూడా కష్టానికి ఫలితం దక్కుతుంది. కానీ కష్టపడ్డవాడికి కాదు. వాడి కష్టాన్ని దోచుకుంటున్న వాడికి. ఎవరి కష్టానికి ఏరకమైన ఫలితం దక్కాలన్నది ప్రభు త్వం నిర్ణయిస్తుంది. కానీ ఆ నిర్ణయం అమలవు తుందా లేదా అన్నది మాత్రం పట్టించుకోవడం లేదు. కార్మికుల వేతనాలను అధికారికంగా ప్రతి ఐదు సంవత్సరాలకోసారి సవరించాల్సి ఉంటుంది. అలాం టిది ఎనిమిది సంవత్సరాలైనా సవరణ కాగితాలను ప్రభుత్వాధినేత చూడటమే లేదు. బంగారు తెలంగాణ, సౌభాగ్య తెలంగాణ, కార్మికుల కళ్ళలో ఆనందం, కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట, నాణ్యమైన గృహవసతి, కార్మికుల పిల్లలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య, ఇలా ఎన్నో మటలు చెపుతున్న తెలంగాణ పాలకులు కార్మికుల కనీసవేతనాల గురించి ఏమాత్రం పట్టించుకోవడమే లేదు. ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకునే ముఖ్యమంత్రి కేసిఆర్ అసంఘటిత రంగ కార్మికుల వేతన సవరణకు సంబంధించిన ప్రతిపాదనలను మాత్రం తొక్కిపెడుతున్నారు. కార్మికుల వేతనాలను సవరిస్తూ కార్మిక కనీసవేతనాల బోర్డు చేసిన ప్రతిపాదనలను ఎందుకు తొక్కిపెడుతున్నట్లు, కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా కళ్ళలో ఒత్తులేసుకుని చూస్తున్నా వాటి అమలుకోసం ముఖ్యమంత్రి ఎందుకు చొరవ తీసుకోవడం లేదు. ఎవరి ఒత్తిడి మేరకు వాటిని తొక్కిపెడుతున్నారో కార్మి కులకు అర్థం కావడం లేదు. చెప్పే మాటలకు, చేస్తున్న చేతలకు ఏమాత్రం పొంతనే కనపడటం లేదు. కార్మికుల్లో రెండు రకాలు ఒకటి సంఘటిత కార్మి కులు, రెండు అసంఘటిత కార్మికులు.

సంఘటిత కార్మికులకు హక్కులు కాపాడుకునేందుకు వారికి కార్మిక సంఘాలుంటాయి. నాయకులుంటారు. సమ్మెచేసైనా సరే వారి హక్కులను కాపాడుకుంటారు. కానీ అసంఘటిత కార్మికులకు అలాంటి వెసులుబాటు లేదు. ఇక్కడ సమ్మెలచేయడం, సంఘాలు కట్టడం కుదరదు. అందుకే యాజ మాన్యాలు ఈ అసంఘటిత కార్మికుల శ్రమను దోపిడీచేస్తున్నాయి. వారి కష్టా నికి యాజమాన్యాలు ఫలితాలు అనుభవిస్తున్నాయి. అసంఘటిత రంగ కార్మి కులకు కూడా న్యాయం చెయ్యాలి. వారి కష్టానికి తగ్గ ఫలితం వారే అనుభవి ంచాలని తలపోసిన ప్రభుత్వం వారికి కొన్ని హక్కులను కల్పించింది. కష్టానికి ఏ రకమైన ఫలితం ఇవ్వాలో కూడా తేల్చిచెప్పింది. ఇందుకోసం మినిమమ్ వేజ్‌బోర్డు ను ఏర్పాటు చేసింది. కనీసవేతనాల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. బోర్డు ఏర్పాటైనా, చట్టాలు చేసినా కార్మికులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. 1945వ సంవత్సరంలో తొలిసారి కనీసవేతనాలు ఏ ప్రమాణంలో ఉండాలన్నదానిపై ఒక బిల్లు తయారైంది. 1946 లో 8వ స్టాండింగ్ లేబర్ కమిటి సూచనల ప్రకారం కనీసవేతనాలు, పనిగంటలు, వేతనంతో కూడిన సెలవులు కు సంబంధించి చట్టం చెయ్యాలని ప్రతిపాదించారు. కనీసవేతనాలే కాకుండా కార్మికులకు, కుటుంబాలకు విద్య, వైద్యం, ఇతరత్రా ఖర్చులు కూడా ఉండాలని సూచిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇలా 1948 మార్చి 15న ఈ చట్టం పార్లమెంట్‌లో ఆమోదిం చబడింది. ఈ చట్టం అయిన 12 సంవత్సరాల తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1960లో మన దగ్గర ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. అప్పటి నుంచి



కనీసవేతనాల బోర్డులు వేస్తున్నా, కనీసవేతనాలను ప్రభుత్వం ప్రకటిస్తున్నా ఆచరణలో మాత్రం అవి కార్మికులకు అందడమే లేదు.

సింగిల్‌విండో ద్వారా యాజమాన్యాలకు అనుమతులు

కంపెనీలు పెట్టాలనుకునే యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేం దుకు ప్రభుత్వం సింగిల్‌విండో విధానాన్ని ప్రవేశపెట్టింది. అడిగిందే తడవుగా అనుమతులిచ్చేస్తున్నది. కానీ ఆయా రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీసవేతనాలు అందుతున్నాయా లేదా అన్న విషయాలను పరిశీలించేందుకు మాత్రం ఎలాంటి యంత్రాంగాన్ని నియమించలేదు. అసలు కార్మికులకు ఏ పనికి ఎంతవేతనం దక్కాలో కూడా తెలియజేయడమే లేదు. యాజమాన్యాలు పనివ్వడమే ఎక్కువ ఇక వాళ్లిచ్చినంత తీసుకోవాలి కానీ డిమాండ్‌చేసి అడగడ మంటే సామాన్యమైన విషయం కాదు. ఒకవేళ ఎవరైనా ధైర్యంచేసి అడిగినా వారికి తెల్లారేసరికి ఉద్యోగం ఉంటుందో, ఊడుతుందో తెలియదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కార్మికులుంటే వారి గురించి ఆలోచించాల్సి ఒదిపోయి. యాజమాన్యాలు కంపెనీలు పెట్టడానికి రావడమే అన్నింటికంటే ముఖ్యమన్నట్లు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కంపెనీలకు అవసరమయ్యే వివిధ రకాల అనుమ తులను యాజమాన్యాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ ఒకచోటే సమకూరేలా సింగిల్‌విండో పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆఫీసులో ఒక దరఖాస్తు అదీ ఆన్‌లైన్‌లో పంపితే చాలు వారికి అన్ని అనుమతులు వచ్చే స్తాయి. కానీ కార్మికులకు మాత్రం ఎలాంటి సౌకర్యమూ ఉండదు. అనుమ తిలిచ్చే ముందు కార్మికచట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్న హామీ కూడా యాజ మాన్యాల నుంచి తీసుకుంటారు. కానీ అవి అమలవుతున్నాయా లేదా చూసేం దుకు అధికారులకు తీరికే ఉండదు.

బోర్డుంది....అమలే లేదు.

తెలంగాణ ఏర్పడి మూడేళ్ళయ్యింది. రాష్ట్రంలో కనీసవేతనాల బోర్డు అమల్లో ఉంది. దీనికి పాలకవర్గాన్ని కూడా నియమించారు. దాని కాలపరిమితి కూడా తీరిపోయింది. కానీ ఆ పాలకమండలి పంపిన ఏ ఒక్క సిఫారసు కూడా అమలు కాలేదు. ఇప్పటికి 13 సార్లు పాలకమండలి సమావేశమై అనేక సిఫారసులు చేసినా అవన్నీ ప్రభుత్వం వద్ద , ముఖ్యమంత్రి టేబుల్‌పైనే మగ్గిపోతున్నాయి. మినిమమ్‌వేజ్‌బోర్డు 47 షెడ్యుల్డు (పరిశ్రమలను)లను గుర్తించి వేతన సవరణ చేయాలని సిఫారసు చేసింది. అసంఘటిత కార్మికులకు ప్రతి ఐదు సంవత్స రాలకోసారి వేతన సవరణ చేయాల్సి ఉంటుంది. అలా వేతన సవరణ జరిగిన ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. దీంతో కార్మికులు ఏడేళ్ళుగా తమకు రావాల్సిన పెంచిన వేతనాన్ని నష్టపోతున్నారు. వేతనం తో పాటు ప్రతి ఆరునెలలకోసారి కరువుభత్యం కూడా పెంచాల్సి ఉంటుంది. అదీ ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు.

24 డిసెంబర్ 2014న తెలంగాణ ప్రభుత్వం నూతన బోర్డును ఏర్పాటు చేసింది. అయితే ఈ బోర్డు ఇప్పటివరకు 13 సార్లు సమావేశమై సిఎల్ఐ పాయింట్స్ 1030 దగ్గర విడిఏ ను విలీనం చేస్తూ అన్ని షెడ్యూల్డు పరిశ్ర మల్లోని అన్‌స్కిల్డ్ కార్మికునికి 12 వేలు మూలవేతనంగా 11,65 పైసలు విడిఏ గా నిర్ణయించింది. అలాగే సెమీస్కిల్డ్ కు 14,400 వేతనంగాను వీడియే పాయి ంట్ రేటును 13.95 పైసలుగా, స్కిల్డ్ కార్మికునికి 15,960 రూపాయలు వేతన ంగాను, 15.45 పైసలు విడిఏ ,హై స్కిల్డ్ కార్మికునికి 17,520 మూల వేత నంగా ,విడిఏ పాయింట్ 17 గా నిర్ణయించింది. ఇలా అన్ని సూచనలను ప్రభుత్వం తొక్కి పెట్టింది. 2016 నవంబర్ వరకు వివిధ దశల్లో ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనలన్నీ ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఐదు సంవత్సరాలకు ఒకసారి మూలవేతన సవరణ జరగాల్సి ఉన్నా ఇప్పటికు అత్య ధికంగా 8 సంవత్సరాలు ఆలస్యం జరిగింది అయినా ఇంకా అమలుకు నోచు కోవడం లేదు. ఈ ఆలస్యం నిర్లక్ష్యం దేనికి కారణం. ప్రభుత్వాధికారులను ఈ విషయం ఎన్నిసార్లు కార్మిక నేతలు నిలదీసినా వారి నుంచి వచ్చే సమాధానం ఒక్కటే ఫైలు ముఖ్యమంత్రి గారిదగ్గర ఉందని. డిసెంబర్ 2016 వరకు కొనసాగిన కనీసవేతనాల బోర్డు చేసిన సూచనలను తొంగలో తొక్కడం దేనికి సంకేతం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడేళ్ళు పూర్తయ్యింది. కార్మికుల స్వేద ంతో తడవని నేలే లేదు. ఉద్యమంలో అసంఘటితరంగ కార్మికులదే ప్రధాన భూమిక. బతుకులు బాగుపడుతాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడుతాయని భావించిన కార్మికులకు ఇప్పుడు కన్నీళ్లే మిగులుతున్నాయి. అసంఘటిత రంగ కార్మికులకు కనీసవేతనాలు, కార్మిక చట్టాల అమలు గగనకుసుమమే అయ్యింది.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 27

జననాలు

1908: డోనాల్డ్ బ్రాడ్‌మాన్, అద్భుతమైన సార్వకాలిక బ్యాట్స్‌మన్‌గా పేరు గాంచిన ఆస్ట్రేలియా క్రికెటర్. (మ. 2001)

1908: లిండన్ బి జాన్సన్, సుప్రసిద్ధ రాజకీయవేత్త, రచయిత.

1933: నాన్సీ ఫ్రైడే, స్త్రీ లైంగిక తత్వం మరియు స్వేచ్ఛల పై పుస్తకాలని వ్రాసిన రచయిత్రి

1963: సుమలత, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ మరియు హిందీ సినిమా నటి.

1976: ముకేష్, భారతీయ హిందీ సినిమారంగ నేపథ్య గాయకుడు.

సుమలత

సుమలత అంబరీష్ (ఆగష్టు 27, 1963) తెలుగు సినిమా నటి. ఈమె 200కు పైగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ మరియు హిందీ చిత్రా లలో నటించింది. 1963, ఆగష్టు 27న మద్రాసులో పుట్టి, బొంబాయి మరియు ఆంధ్ర ప్రదేశ్‌లలో పెరిగిన సుమలత గుంటూరులో జరిగిన ఒక అందాల పోటీలో నెగ్గిన తర్వాత తన 15వ యేట సినీ రంగములో ప్రవే శించింది. ఈమె ఆరు భాషలు మాట్లాడగలదు. తెలుగు సినిమాలే కాక తమిళ, కన్నడ, మలయాళ మరియు హిందీ చిత్రాలలో కూడా నటించింది. తెలుగులో తొలిచిత్రం విజయచందర్ హీరోగా నటించి, బాపు దర్శకత్వం వహించిన 'రాజాధిరాజు'. సినీ రంగములో 11 యేళ్ల పాటు పనిచేసి డిసెంబర్ 8, 1992న సహ కన్నడ నటుడు అంబరీష్ను ప్రేమించి పెళ్ళి చేసుకొని బెంగుళూరులో స్థిరపడింది.

ముకేష్




ముకేష్ (జూలై 22, 1923– ఆగస్టు 27, 1976) భారతీయ హిందీ సినిమా రంగం నేపథ్య గాయకుడు. 1950 నుండి 1970ల మధ్య కాలంలో ప్రముఖ గాయకుడు. ముకేష్, తనకాలంలో కొద్ది పాటలు పాడినా, నేటికినీ మరవురాని గాయకునిగా చిరస్మరణీయుడు.

ముకేష్ పాడిన కొన్ని మధుర గీతాలు: జానే కహాఁ గయే వొ దిన్, కెహ్తే థే తేరీ రాహ్ మేఁ, నజరోఁ కో హమ్ బిఛాయేఁ గే; దునియా బనానే వాలే కా తేరే మన్ మేఁ సమాయీ, కాహే కో దునియా బనాయీ; సజన్ రే ఝూట్ మత్ బోలో, ఖుదా కే పాస్ జానా హై; హమ్ తుమ్ సే మొహబ్బత్ కర్ కే సనమ్ రోతే హీ రహే

జాతీయ పురస్కారాలు: 1974 భారత జాతీయ చలనచిత్ర పుం స్కారాలు– ఉత్తమనేపథ్య గాయకుడు– రజనీగంధ సినిమాలోని కయీ బార్ యూహీ దేఖా హై పాటను గానం చేసినందుకు.

నాన్సీ ఫ్రైడే



నాన్సీ కోల్బర్ట్ ఫ్రైడే (ఆగష్టు 27, 1933) స్త్రీ లైంగిక తత్వం మరియు స్వేచ్ఛల పై పుస్తకాలని వ్రాసిన రచయిత్రి. స్త్రీలు ఆదర్శ మహిళలుగానే ఎదగాలనే సనాతన, సంకుచిత భావాలతోనే పెంచబడ్డారని, వారి అంత ర్లీన భావాలను వ్యక్తపరచటానికి అటువంటి పెంపకం అడ్డంకి అని, ఆ భావాలని తెలుసుకోగలగటం వలన స్త్రీలు తమని తాము మరింతగా తెలుసుకొని తాము తాముగా జీవించగలరని ఈమె తన రచనల ద్వారా వాదించారు. ఇది ఎవరికీ హాని చేయటానికి కాదని, సాంఘిక అంచనాకి, స్త్రీ పురుషులిరువురి లాభానికి, స్వేచ్ఛని ఇరువురూ సమంగా ఆస్వాదించటానికి, చురుకుగా ఉండటానికి మరియు ఒకరినొకరు బాగా అర్థం చేసుకోవటానికి అని వక్కాణిస్తుంది.

రచనలు: మై సీక్రెట్ గార్డెన్: వుమెన్స్ సెక్షువల్ ఫ్యాంటసీస్, సైమన్ షూస్టర్, 1973; ఫర్బిడెన్ ఫ్లవర్స్: మోర్ వుమెన్స్ సెక్షువల్ ఫ్యాంటసీస్, సైమన్ షూస్టర్, 1975; మై మదర్, మై సెల్ఫ్: ద డాటర్స్ సెర్చ్ ఫర్ ఐడెంటిటీ, డిలకోర్టె ప్రెస్, 1977; మెన్ ఇన్ లవ్, మెన్స్ సెక్షువల్ ఫ్యాంటసీస్: ద ట్రయంఫ్ ఆఫ్ లవ్ ఓవర్ రేజ్, డెల్ పబ్లిషింగ్, 1980; జెలసీ, ఎమ్. ఇవాన్స్ కో., 1985.


బడుగు యువతను ప్రోత్సహిస్తేనే కాంగ్రెస్‌కు మనుగడ

సిహెచ్.వి ప్రభాకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్. 9391533339

- కురువృద్ధులైనా నాయకత్వాన్ని వదలరు
- కాంగ్రెస్‌లో యువతకు ప్రోత్సాహం కరవు
- పేరుకే బిసిలకు నాయకత్వం అధికారం అగ్ర వర్ణాలకే
- టిఆర్ఎస్ వెనుకే వెళుతున్న బిసిలు
- ఎన్నికల ముందే హడావిడి తరువాత గడిబిడి

తెలంగాణ లో బిసి నాయకుల హడావిడి ఎన్నికలకు ముందు కనబడుతుంది. బి సి నాయకుల ఐక్యత, బి సి నాయకత్వ పటిమ, పటిష్టత గురించి ఎన్నికల తరువాత ఎవరు పట్టించుకోరు. అవిభాజ్య తెలుగురాష్ట్రం లో ఇందిరాగాంధీ, ఏమర్జెన్సీ తరువాత జరిగిన , కాంగ్రెస్ పార్టీ చీలిపోయి,ఏర్పడ్డ ఇందిరాకాంగ్రెస్ లో మొదటిసారిగా బి సి లకు ప్రాధాన్యత దక్కింది. మన రాష్ట్రంలో, 1978 లో శాసన సభకు జరిగిన ఎన్నికలలో ఇందిరాకాంగ్రెస్ పేర చెన్నారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పోటి చేసి, అధికారం చేజిక్కిచ్చుకున్నది ఎమర్జెన్సి కాలంలో కమ్యునిస్ట్, అప్పటి జన సంఘ నాయకులపై తప్ప ఇతర సామాన్య ప్రజలపై కర్నాటక, ఆంద్ర,తెలంగాణ ప్రాంతాలలో ప్రభుత్వ దమనకాండ ప్రభావం అంతగా లేకపోవడంతో ఇందిరా గాంధి ఇక్కడా, కర్నాటకలో మళ్లి అధికారంలోకి రాగలిగింది. దీనికి బిసిలు ఇతర బలహీన వర్గాల ప్రజల వోట్లే ప్రధాన కారణం. తరువాతి కాలంలో కూడా కాంగ్రెస్ పార్టి ఎంతోమంది బలహీన వర్గాల నాయకులకు ప్రాధాన్యత నిచ్చి, అధికార పీటం పై కూర్చోబెట్టింది. అయినా బిసిలుగా ఎదిగిన నాయకులు తమ తరువాత, బిసి నాయకత్వాన్ని ఎదిగించాలేకపోయారు. బి సి ల బలం, బలహీనతలు అప్పుడే తెరపైకి వచ్చాయి. ఆతరువాత వచ్చిన తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టిలో ఉన్న బి సి లు పోను, మిగతా నూతన నాయకత్వాన్ని బలపరిచి, బలహీన వర్గాలకూ,ముస్లిం లలోని బలహీన వర్గాలకు, రాజకీయంగా తెలుగు దేశం గట్టి పునాదివేసింది. జాతీయ స్థాయిలో కాన్సిరాం ఏర్పాటు చేసిన బహుజన పార్టి ఆలోచనా పరిధిలోనే దాదాపు ఇక్కడి సోషలిస్ట్ నాయకులు తెలుగు దేశం పార్టికి సైద్దాంతిక భూమిక అందించారు. కాంగ్రెస్ పార్టికి క్షేత్రస్తాయిలో ఉన్న బి సి వర్గాల మద్దతును పొందడంలో ఇందిరా గాంధిపై ఏమర్జేన్సీ తరువాత జనతా పార్టి ప్రభుత్వం చేసిన దాడులను, వేధింపులను వాడుకొని బి సి, ఎస్సి,ఎస్టిల మద్దతు కూడగట్టుకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆతరువాత, బి సి నాయకులను కాదని, మళ్లి పాత తరం రెడ్డి కాంగ్రెస్ లో ఉండి పోయిన అగ్రవర్ణాల నాయకులను పార్టిలో చేర్చుకోవడం తో కాంగ్రెస్ లో బి సి ల ప్రాముఖ్యత రోజురోజుకు తగ్గింది. ఇదే తెలుగు దేశం గ్రామ స్థాయిలో వేళ్ళూనుకోవడానికి ప్రధాన కారణం.

బిసిల లో ఎదిగిన నాయకత్వం అంతా కాంగ్రెస్ పార్టిలో ఉండిపోగా, రెండవస్తాయి నాయకులు, యువకులు తెలుగుదేశం వైపుమొగ్గారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టి అంటే బడుగు బలహీనవర్గాల పార్టి అనే పేరు



మొదటి పాహేనేళ్లు కొనసాగింది. ఆతరువాత పాతతరం నాయకత్వం యువనాయకత్వం పేర జట్టుకట్టి, పార్టి సోషలిస్ట్ స్వరూపాన్ని పూర్తిగా మార్చివేయడం తో మళ్లి బి సి ల ఆధిపత్య ధోరణులు తగ్గిపోయాయి. పేరు బిసి లదే అయినా, ఆదిపత్యం మళ్లి ఆయా ఉన్నత వర్గాల వారికేదక్కింది.

బిసిలను నమ్మించగల నాయకత్వం, అది కాంగ్రెస్ అయినా, తెలుగుదేశం అయినా, ఆనాటి కాలమాన పరిస్తితులకు అనుగుణంగా బడుగు,బలహీన వర్గాలవారిని నమ్మిస్తూ, అధికారంలోకి రాగలిగింది. క్షేత్రస్థాయిలో పనిచెసినవారు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎదగడానికి 2004 లో ఇతర వర్గాల నాయకులు అన్ని మార్గాలను మూసివేసి, సంప్రదాయ రాజకీయాలకే ప్రాముఖ్యతనిచ్చారు. బిసిలలో కొంతవరకు ఎదిగిన నాయకత్వాన్ని బలహీన పరిచిన వారే, మళ్లి వారికి ప్రాధాన్యతనిస్తున్నట్లు భ్రమలు కల్పించారు. పార్టి పగ్గాలు బిసిలకు ఇచ్చినా, ఎన్నికల సమయంలో టిక్కెట్ల విషయంలో మళ్లి రెడ్ల ప్రభావమే కనిపించింది. రెడ్ల ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగానే తెలుగుదేశం పార్టి ఉద్భవించింది. ఐనా ఏడేళ్ళలో రెడ్లు కోలుకుని, వ్యూహాలు మార్చి, ఇతర అగ్రవర్ణాలను, తెలుగుదేశం లోని అసంతృప్తవర్గాలను కలుపుకొని. మళ్లి కాంగ్రెస్ పార్టికి, ప్రభుత్వానికి 1989లో జీవం పోశారు.

కాంగ్రెస్ పార్టిలోని కొంతమంది బిసి నాయకులు, మళ్లి ఇప్పుడు తమ ప్రాభల్యం కొరకు,పీర్టీలోనే ఉంటో, తమ ఉనికి కొరకు తెరపైకి రావడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వారిలోని అనైఖ్యత, కులాలవారి ఆధిపత్య దొరనులు ఏమాత్రం తగ్గలేదని వారి ప్రకటనలల్లో తేలిపోతుంది. హిందూ బి సి వర్గాలలో ఉన్న నూట పదమూడు కులాలతో పాటు, ముస్లింలలో 85 శాతం ముస్లీంలను కలుపుకోనిపోగల నాయకత్వ లక్ష్యణాలు గల నాయకులు, కాంగ్రెస్ లో ఉన్నా వారికి మిగత నాయకుల మద్దతు లేకపోవడంతో, ఎవరికీ వారే తామే అధినాయకులమనే ధోరణితో ముందుకు పోతున్నారు.

“లేడికి లేచిందే పరుగన్నట్లు,” సంవత్సరానికోసారి, కొంతమంది నాయకులు తాము రంగంలో ఉన్నామని ప్రచారం చేసుకోవడనికన్నట్లుగా సమావేశాలు ఏర్పాటు చేసి, పత్రికా ప్రకటనలు జారిచేయడంతో వారి పోరాటం ఆగిపోతుంది. పార్టి అంతర్గత వేదికలపై కాని, ప్రత్యేక సమావేశాలలో కాని, కాంగ్రెస్ పార్టిలోని బి సి నాయకులంతా ఒకే మాట, ఒకే నాయకత్వం అనే నినాదంతో లేకపోవడం, వారిలో వారికి నమ్మకం లేకపోవడం బిసిల దురదృష్టమే. నిన్నమొన్న ఆడరంభారంగా జరిగిన కాంగ్రెస్ బిసి నాయకుల సమావేశంలో కూడా స్వోత్కర్ష, పరనిందలకే సమయం గడిచిపోయింది. నిజంగా బిసిలకే రాజ్యాధికారం రావాలని భావించే నాయకుల, ఆ స్థాయిలో నాయకత్వాన్ని ఎదిగించగలిగి, బి సి లతో పాటు, ముస్లింలలోని వెనుకబడిన వర్గాల ప్రజలను, నాయకులను ఒకే ఛత్రం కిందికి తీసుకరాగాలిగితే వారి ఆలోచనలకు రూపం వస్తుంది. కాని పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనే ప్రశ్నకు జవాబు వెతకడం లోనే కాలం వెల్లదీస్తుంటే, ఎవరుకూడా చేసేది ఏమి ఉండదు. ఇలాంటి సమావేశాలు కమ్యునిస్ట్ పార్టీలు సామ్య వాదం పేర గత 80 ఏళ్లుగా నిర్వహిస్తూనే ఉన్నారు. అయినా వాళ్ళ పరిస్థితి ఎలాఉందో, వారు ఎలా తోక పార్టీలుగా మారి పోయారో, అందరికి తెలిసిందే. కాని వారు చేసిన పోరాట ఫలితాలు మాత్రం ఇతర సంప్రదాయ పార్టీలు అందిపుచ్చుకొని ముందుకుపోతున్నాయి.



రిలయన్స్ జియో4జి ఫోన్‌కుఅనూహ్యస్పందన: బుకింగ్స్‌కు బ్రేక్

న్యూఢిల్లీ : టెలికమ్ మార్కెట్‌లో సంచలనం సృష్టించిన రిలయన్స్ జియో ఈ నెల 24న సాయంత్రం 5.30 గంటల నుంచి తమ 4జి ఫోన్ కోసం ఆన్‌లైన్‌లో బుకిం గ్‌లు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఫోన్‌కు ఎనలేని స్పందన రావడంతో ఆ సమయంలో జియో.కామ్ వెబ్‌సైట్ క్రాష్ కూడా అయింది. అనంతరం ఓపెన్ అయిన ఈ వెబ్‌సైట్ ద్వారా ఒక్క రోజులోనే ఏకంగా 30 లక్షల మంది ఈ ఫోన్‌ను బుక్ చేసుకున్నారట. తాజాగా ఆ కంపెనీ ప్రతినిధులు ఒక ప్రకటన చేశారు. ఈ ఫోన్‌లను ఇప్పటికే లక్షల మంది బుక్ చేసుకున్నారని, ఈ ఫోన్ ప్రీ-బుకింగ్‌లను నిలిపివేస్తున్నామని వారు తెలిపారు. మొత్తం 36 గంటలు మాత్రమే ఈ ఫోన్ల బుకింగ్‌లు జరిగాయి. జియో ఫోన్‌లను బుకింగ్ చేసుకున్న వినియోగదారులు వచ్చే నెల నుంచి వాటిని అందుకుంటారు.

కేవలం రూ. 1500కే 4జి ఫీచర్ ఫోన్ ను అందిస్తామని రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ ప్రకటించిన నేపథ్యంలో కేవలం రూ. 500 చెల్లించి ఫోన్‌ను బుక్ చేసుకునే వెసులుబాటును సంస్థ కల్పిం చింది. ఈ నెల 24 సాయంత్రం 5.30 గంటలకు ప్రీ బుకింగ్ ప్రారంభమైంది. కొద్దిసేపటికే సర్వర్ క్రాష్ కావడంతో సేవలు నిలచిపోయాయి. అనంతరం మళ్లీ బుక్ చేసుకోవడానికి వీలు కల్పించారు.

జియో ఫోన్ విశిష్టతలు : 2.4 అంగుళాల డిస్‌ప్లే, వాయిస్ కమాండ్స్‌పై పని చేసే సామర్థ్యం, 512 ఎంబి ర్యామ్, 0.3 ఎంపి ముందు కెమెరా, 2 ఎంపి వెనుక కెమెరా, మెమొరీని 128 జిబి వరకు పెంచుకునే సదుపాయం, 2000 ఎంఎహెచ్ బ్యాటరీ సామర్థ్యం.

ప్రజల చేతుల్లోకి రూ. 200, రూ. 50 కొత్త నోట్లు



న్యూఢిల్లీ : పెద్ద నోట్ల చలామణీ రద్దు తరువాత ప్రజల చిల్లర కష్టాలను తీర్చేందు కు కొత్తగా రూ. 200 నోటును శుక్రవారం నుంచి చలామణీలోకి తీసుకువస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంబిఐ) ప్రకటించిన విషయం తెలిసిందే. వాటిని తీసుకునేందుకు ప్రజలు ఢిల్లీలోని ఆర్‌బిఐ కార్యాలయం వద్ద క్యూ కట్టారు. కొత్త రూ. 200, రూ. 50 నోట్లను చూపిస్తూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త నోట్లు ఎంపిక చేసిన కొన్ని బ్యాంకులు, రిజర్వు బ్యాంక్ కార్యాలయాల్లో లభ్యం కానున్నాయి. ప్రస్తుతం ఇవి బ్యాంకుల ద్వారా మాత్రమే ప్రజలకు చేరతాయి. కొత్త నోట్లను ఎటిఎంలలో పెట్టాలంటే ఆ యంత్రాల్లో కొన్ని మార్పులు చేయవలసి ఉంటుంది. రూ. 200 నోటు కంటే రూ. 50 నోటు పరిమాణం కొద్దిగా చిన్నగా ఉంది. మహాత్మా గాంధీ సీరీస్‌లో ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకంతో ఈ కొత్త నోట్లు వచ్చాయి. పసుపు వర్ణంలో మెరుస్తున్న రూ. 200 నోటు వెనుక వైపు భారతీయ సంప్రదాయ వారసత్వానికి ప్రతీకగా సాంచి స్తూపం చిహ్నాన్ని ముద్రించారు. ఫ్లోరసెంట్ బ్లూ కలర్‌లో ఉన్న రూ. 50 నోటు వెనుక వైపు హంపీ రథం ముద్రించారు. ఈ రెండు నోట్లలో స్వచ్ఛ భారత్ లోగో ఉంది.

ముఖేష్ అంబానీనా మజాకా!

పార్టీకి టెండూల్కర్ సహా బాలీవుడ్ తారాగణం మొత్తం తరలి వచ్చింది



ముంబయి : గణేశ్ చతుర్థి సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ శుక్రవారం రాత్రి భారీ పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి బాలీవుడ్ తారాగణం మొత్తం తరలివచ్చింది. అమితాబ్ బచ్చన్, జయా బచ్చన్, అభిషేక్ బచ్చన్, ఐశ్వర్యరాయ్, షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, దీపికా పదుకుణె, రణవీర్ సింగ్, ప్రియాంకా చోప్రా, రణబీర్ కపూర్, కరణ్ జొహార్, కాజోల్, హేమమాలిని తదితరులు పార్టీలో సందడి చేశారు. సచిన్ టెండూల్కర్ తన భార్య అంజలి, కుమారుడు అర్జున్‌లతో కలసి వచ్చాడు.


సైఫ్ అలీ ఖాన్ కుమార్తె సారా అలీ ఖాన్, శ్రీదేవి కుమార్తె జాహ్నవి కపూర్ కూడా పార్టీలో హల్‌చల్ చేశారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన రైల్వే

20 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

న్యూఢిల్లీ : భారీ ఎత్తున ఉద్యోగాల భర్తీకి భారతీయ రైల్వే నడుం బిగించింది. మొత్తం 19,952 రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. పదవ తరగతి పాసైన 18-25 సంవత్సరాల యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని రైల్వే శాఖ సూచించింది. మొత్తం ఉద్యోగాల్లో 8901 జనరల్ కేటగరీకి, 4371కి ఒబిసికి, 3363 ఎస్టీకి, 3317 ఎస్సీకి కేటాయించింది. గడువు, మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని రైల్వే శాఖ సూచించింది.

జీఎస్టీ చెల్లింపులో అనేక అనుమానాలున్నాయి




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: జీఎస్టీ అమలు మొదలైన కూడా టాక్స్ కట్టే వారిలో పలు అనుమానాలున్నాయని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. వారి అనుమానాల్ని నివృత్తి చేయడానికి మరికొంత సమయం పడుతుందన్నారు . జీఎస్టీ అమలు తీరులో వస్తున్న సమస్యలు-పరిష్కరాలపై ప్రతినెలా వర్తక వ్యాపార సంఘాలతో సమావేశం కానున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పత్తి, మిర్చి, పసుపు వ్యాపారస్థులతో సచివాలయంలో ఆర్థిక మంత్రి ఈటల, రెవిన్యూ, వాణిజ్యపన్నులశాఖ, ప్రిన్సిపాల్ సెక్రటరీ సోమేశ్ కుమార్ సమావేశమయ్యారు. పత్తి, మిర్చి, పసుపు పంటలను వ్యాపారస్తులు రైతు నుండి కొనుగోలు చేసేటప్పుడు టాక్స్ కట్టడం వల్ల పెట్టుబడి వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. అలాకాకుండా తాము అమ్మేటప్పుడు టాక్స్ కట్టుకొనే వెసులుబాటు కల్పించాలని ఈసందర్భంగా ట్రేడర్స్ కోరారు. అలాగే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయన్న ఈటల, ప్రతి ఒక్కరి సమస్యలని ప్రభుత్వం తరుపున కౌన్సిల్ లో వినిపించే ప్రయత్నం చేస్తా మని చెప్పారు. జీఎస్టీపై అవగాహన లేని వారికి కమర్షియల్ టాక్స్ విభాగం తరుపున అన్ని జిల్లాల్లో అవగాహన కల్పిస్తామని సోమేశ్ కుమార్ తెలిపారు. రెండు, మూడు నెలలు ఇబ్బంది ఉంటుందని, ఆ తరువాత సులభం అవుతుందని ఆయన అన్నారు.

నాకు ఉద్యోగం ఇచ్చింది మూర్తే

ఇన్ఫీలో భేదాభిప్రాయాలు లేవు నీలేకని



బెంగళూరు : దేశీయ రెండవ అతిపెద్ద ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్‌కు నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నందన్ నీలేకని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఇన్ఫోసిస్‌తో, కేంద్ర ప్రభుత్వంతో కలసి పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. అంతే కాదు. తనకు ఉద్యోగ అవకాశం ఇచ్చింది ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తే అని ఆయన తెలియజేశారు. భారతదేశ కార్పొరేట్ పాలనకు ఆద్యుడైన ఆయన ఒక అద్భుత నాయకుడని నీలేకని కొనియాడారు. ఐఐటి బొంబాయిలో చదువుతున్న సమయంలో పత్ని కంప్యూటర్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మొదట ఉద్యోగ అవకాశం ఇచ్చింది నారాయణమూర్తే అని నిలేకని తెలిపారు. అంచెలంచెలుగా ఎదిగి ఇన్ఫోసిస్ సిఇఒగా, వైస్ చైర్మన్‌గా పని చేసిన అనంతరం 2009లో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధార్ కార్డు సాంకేతికత విషయంలో ప్రభుత్వంతో పని చేయాలని ఆహ్వానించారని నీలేకని గుర్తు చేసుకున్నారు. భారత ప్రజల గుర్తింపు విషయంలో ప్రభుత్వంతో కలిసి పని చేయడం సంతోషాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. వాటాదారులు అందరికీ సమాన హక్కులు కల్పిస్తానని, వారందరికీ ఒకే తరహా ప్రాధాన్యం ఉంటుందని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో వస్తున్న వార్తలకు బెదరనని ఆయన స్పష్టం చేశారు. వ్యవస్థాపకులు, ఉద్యోగులు ఎవరూ లేరని, అందరూ ఒకటే అని నీలేకని అన్నారు. నీలేకని శుక్రవారం తొలిసారిగా ఇన్వెస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ, కంపెనీకి స్థిరత్వం తీసుకువచ్చేం దుకు కృషి చేస్తానని చెప్పారు. రాబోయే సవాళ్లను ఎదుర్కొవాలని ఆయన సూచించారు. 'నేను నారాయణ మూర్తిని ఆరాధిస్తాను. మూర్తి, కంపెనీ వ్యవస్థా పకుల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని నేను భావిస్తున్నాను. కంపెనీలో ఎవరి మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలూ లేవని హామీ ఇస్తున్నాను' అని ఆయన తెలిపారు. నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా తన పాత్ర కంపెనీ పని తీరు, పర్యవేక్షణ, పాలన పరంగా ఉంటుందని, కొత్త సిఇఒను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని నీలేకని చెప్పారు. కంపెనీకి తన అవసరం ఉన్నంత కాలం పని చేస్తానని ఆయన చెప్పారు. ఇన్ఫోసిస్ ఏడుగురు వ్యవస్థాపకుల్లో నీలేకని ఒకరు.సిఇఒగా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల ఆ కంపెనీ సిఇఒ, ఎండిగా ఉన్న విశాల్ సిక్కా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దాంతో కంపెనీ షేర్లు నష్టాలను చవి చూశాయి. ఎలా అయినా మళ్లీ నీలేకనిని కంపెనీలోకి తీసుకురావాలని సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన ప్రయత్నం ఫలించింది. నీలేకనిని నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా గురువారం రాత్రి అధికారికంగా ప్రకటించారు.

26లో జాయిన్.. 62లో రీజాయిన్

ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియుక్తుడైన తరువాత నీలేకని ఒక ట్వీట్ చేశారు. '26 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్‌లో చేరాను. మళ్లీ 62 ఏళ్ల వయసులో పునరాగమనం చేస్తున్నాను. జీవితం గుండ్రంగా తిరుగుతోంది' అని సంతోషం వ్యక్తం చేస్తూ నీలేకని ట్వీట్ చేశారు.

నేను హెచ్‌పిఇలో చేరడం లేదు: సిక్కా



బెంగళూరు: హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌పిఇ)లో చేరుతున్నట్లు వచ్చిన వార్తలను ఇన్ఫోసిస్ మాజీ సిఇఒ విశాల్ సిక్కా శనివారం ఖండించారు. ఈ సందర్భంగా సిక్కా మాట్లాడుతూ, 'నేను హెచ్‌పిఇలో చేరుతున్నట్లు వస్తున్న కథనాలు తప్పు. నన్ను ఎవరో కావాలనే ఇరికిస్తున్నట్లు ఉంది' అని వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల టివి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిక్కా మాట్లాడుతూ, నీలేకని ఇన్ఫీ పగ్గాలు చేపట్టడమనేది అద్భుతమైన ఆలోచన అని అన్నారు. నీలేకని పూర్తి స్వేచ్ఛగా పని చేసేందుకు వీలుగా వైస్ చైర్మన్ పదవి నుంచి కూడా తప్పుకొన్నట్లు సిక్కా చెప్పారు. దీనితో ఇన్ఫీలోకి కొత్త నాయకుడు వచ్చే ప్రక్రియ సాఫీగా జరిగేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. తాను గత వారమే ఇన్ఫీ నుంచి పూర్తిగా బయటకు వచ్చేద్దామని అనుకున్నానని, కానీ బోర్డు సూచనల మేరకు ఇన్ని రోజులు కొనసాగానని సిక్కా తెలిపారు.

బి.సి. ల జీవితాల్లో వెలుగును నింపిన బి.పి.మండల్


- **వచ్చే మండల్ శత జయంతి ఉత్సవాలను జాతీయ ఉత్సవంగా ప్రకటించాలి**
- **బిపి మండల్ 99వ జయంతి సభలో బీసీ నేత ఆర్. కృష్ణయ్య**



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: బి.సి లను పట్టి పీడిస్తున్న పేదరికం, వెనుకబాటుతనం నుండి నవసమాజంలో భాగస్వాములను చేసే ప్రయత్నంలో బిందేశ్వరి ప్రసాద్ (బి.పి మండల్) చేసిన కృషి చరిత్రలో చెరగని స్థానాన్ని సంపాదించి పెట్టిందని జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. మండల్ కమిషన్ లోని మిగతా 38 సిఫారసులను పూర్తిగా అమలులోకి తెచ్చి బిసి ల సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన ఘన నివాళి అర్పించినట్లు అని అన్నారు. బి.పి మండల్ 99 వ జయంతి సందర్భంగా జాతీయ బి.సి సంక్షేమ సంఘం బి.పి మండల్ జయంతి సభను జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ సిఫరసులలోని కేవలం 2 సిఫారసులను మాత్రమే అమలుల్లోకి వచ్చాయని.. మిగతా 38 సిఫారసులను ఇంతవరకు అమల్లోకి తేకపోవడం పట్ల ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాబద్దంగా ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ సిఫారసులు కూడా రాజ్యాంగబద్ధమే. అయినప్పటికీ ఆ సిఫారసులను ముప్పై ఏళ్ళయిన అమల్లోకి తేకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ రచనా కాలం నుండి అణువణువునా ఏదో ఒక సాకుతో, ఏదో ఒక కుట్ర తో బిసిలను అనచివేస్తూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లలోని అమాయకత్వం, అజ్ఞానం, అవిద్య, అనైక్యత కూడా ప్రధాన కారణమనే విషయాన్నీ బిసిలు గమనించకపోతే మరో 70 సవత్సరాలైన బిసిల జీవితాల్లో అభివృద్ధి, చట్ట సభల్లో రిజర్వేషన్లు సాధ్యం కాదనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. బిసిలకు చట్టసభలలో జనాభా ప్రకారం 50 % రిజర్వేషన్లు కల్పించాలని, ప్రమోషన్ల లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.


స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు కావస్తున్నప్పటికీ 18 రాష్ట్రాల నుండి బిసి కులాల నుండి ఒక్క లోక్ సభ సభ్యుడు కూడా ఎన్నిక కాకపోవడం ప్రజా స్వామ్యం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. 2600 పైగా గల బిసి కులాలలో 2550 కులాలు ఇంతవరకు చట్ట సభల్లో అడుగు పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. దేశంలోని 52శాతం జనాభా అయిన బిసిలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి చెందజాలదని అందుకు తన సిఫారసులు సామాజిక చైతన్యానికి , మార్పులు దోహదం చేస్తాయని బి.పి మండల్ దేశ వ్యాప్తంగా సుదీర్ఘంగా పర్యటించి, వాస్తవాలనుగునంగా అనేక సిఫారసులు చేశారని, అయితే ఆ సిఫారసులు అమల్లోకి తేవడానికి ఇన్నాళ్ళుగా ఈ ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం బిసిల పట్ల అగ్ర కులాల పార్టీలకు ,ప్రభుత్వాలకు ఉన్న వ్యతిరేకత స్పష్టమౌతుందని ఆయన అన్నారు. గుజ్జ కృష్ణ, రమేష్ మాట్లాడుతూ స్వాతంత్రానంతరం దశబ్దాల తరబడి రకరకాల సాకులతో బిసిలకు రిజర్వేషన్లను నిరాకరిస్తూ వచ్చారని ,జనతాపార్టీ అధికారంలోకి వచ్చాక కేంద్రంలో రాం మనోహర్ లోహియా వారసుల ద్వారా బిసి రిజర్వేషన్ల కోసం కృషి చేయడం జరిగిందని, ఆ క్రమంలోనే బి.పి మండల్ తో మండల్ కమిషన్ ఏర్పాటు జరిగిందన్నారు. జనాభా ప్రాతిపాదికన చట్టసభల్లో సీట్లను మూడు రెట్లు పెంచి బిసిలకు, రాజ్యాంగబద్ధంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం అవసరమని నొక్కి చెప్పారు. ఇప్పుడు పోరాటం చేయకపోతే మరెప్పుడు సాధ్యం కాదని,దేశ వ్యాప్తంగా బిసిలు, మహిళలు కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షెమ సంఘం, విద్యార్థి, యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, నీల వెంకటేష్, కె.నరసింహ గౌడ్, చీపురు మల్లేష్ యాదవ్, కృష్ణుడు, జి.కృష్ణ యాదవ్, గంగనబోయిన రాంబాబు, పగిల్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీతో మిత్రబంధం కొనసాగుతుంది'




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీతో తమ మిత్ర బంధం కొనసాగుతుం దని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా స్పష్టం చేశారు. శని వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ పార్టీతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్త స్నేహితుల ప్రస్తావన అవసరం లేదన్నారు. బీజేపీతో వైయస్సార్ సీపీ పొత్తు అంశంపై వస్తున్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాంటి వార్తలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మాత్రం ఒంటరిగానే పోరాడతామన్నారు. కొన్ని పార్టీలే కాదు దేశం మొత్తం తమ పార్టీతో టచ్‌లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

వెంకన్న సేవలో నేపాల్ ప్రధాని



తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి : నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా శనివారం తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు ఈఓ అశోక్ సింఘాల్, జేఈఓ శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. ఆయన సతీసమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకు న్నారు. అంతకుముందు తిరుమల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్లారు.

1న తిరుమల వెంకన్న దర్శనానికి రాష్ట్రపతి కోవింద్




తిరుపతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత రామ్‌నాథ్ కోవింద్ తొలిసారిగా రాష్ట్రానికి రానున్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి రెండు రోజులపాటు తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. అధికారికంగా ఇంకా షెడ్యూల్ వెల్లడి కానప్పటికీ ఈ పర్యటన దాదాపు ఖరారైనట్లేనని చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 1న కోవింద్ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంటలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆ తర్వాత రోడ్డు మార్గం ద్వారా నేరుగా తిరుమలకు వెళ్లనున్నారు. 1వ తేదీ రాత్రి అక్కడ బస చేసి 2న ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం తిరుమల నుంచి తిరుపతికి బయలుదేరుతారు. తిరుపతిలో శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రపతితో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొననున్నట్లు అధికారులు వెల్లడించారు.

బీసీ కమిషన్ ఛైర్మన్‌కు అవార్డు ప్రదానం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలుగు సాహిత్యంలో బహుముఖీన ప్రజ్ఞనతో అన్ని ప్రక్రియలలో తనదైన సాహిత్యాన్ని వెలువరించిన ప్రఖ్యాత రచయితలలో బిఎస్ రాములు ఒకరని అధికార భాషా సంఘం ఛైర్మన్ దేవులపల్లి ప్రభాకరరావు అన్నారు. తన రచనతో సామాజిక తత్వవేత్తగా గుర్తించబడ్డారని ఆయన అన్నారు. బహుగ్రంథ కర్తగా నిరంతరం రాములు చేస్తున్న కృషి నవతరానికి మార్గదర్శకమని అన్నారు.

శనివారం అమరజీవి పల్లేరు స్వయంప్రభ 12వ వర్ధంతి సందర్భంగా ఆమె పేరిట ఇస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన పురస్కారాన్ని ఈ ఏడాదికి గానూ బీసీ కమిషన్ ఛైర్మన్ రాములుకు అందించడం జరిగింది.



ఓబిసిలపై మోడి ప్రత్యేక దృష్టి

కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: దేశంలోనే అధికశాతం ఉన్న ఓబిసిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, బి.సి.ల ప్రయోజనాలపై భారత ప్రధాని నరేంద్ర మోడి ప్రత్యేకంగా వీటిపై తగిన దృష్టిని సారించడం జరిగిందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం బి.జె.పి. రాష్ట్ర కార్యాలయంలో ఓబిసిలను జాతీయ స్థాయిలో వర్గీకరించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై బిసి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం హర్షం వ్యక్తంచేస్త కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ బి.సి. ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ బి.సి. కమీషన్ కు రాజ్యాంగబద్ధత కల్పించడం, ఓబిసి కులాల్లోని 2437 కులాలలకు సమన్యాయం కల్పించి అట్టడుగు వర్గాల వారికికూడ రిజర్వేషన్ల ప్రతిఫలాలు దక్కేందుకు నరేంద్ర మోడి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. క్రిమిలేయర్ వల్ల బి.సి.లకు ఏలాంటి నష్టం జరుగకుండ దాన్ని వార్షిక ఆదాయ పరిమితిని ఆరు లక్షలనుంచి ఏనిమిది లక్షలకు పెంచడం జరిగిందని,వర్గీకరణకు ఇచ్చిన 12 వారాల గడువు సరిపోకపోతే, ఇంకొంత గడువు పెంచే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో జాతీయ బి.సి. కమీషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించే బిల్లును వంద శాతం ఆమోదింపజేస్తామన్నారు. ఇప్పటికైన బి.సిల. విషయంలో ప్రతిపక్షాలు సహకారం అందించాలని ఆయన కోరారు. బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలోని మొదటిసారిగా బి.సి. సామాజీక వర్గానికి చెందిన వ్యక్తి భారత ప్రధానమంత్రి కావడం, బి.సి.ల అభివృద్ధి గూర్చి చర్యలు తీసుకోవడం నరేంద్ర మోడికే దక్కిందన్నారు.

శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగిస్తూ ఓబిసిల విషయంలో కేంద్ర నిర్ణయాన్ని తాము ఎంతో అభినందిస్తున్నామని, జనాభా దమాషా ప్రకారం బి.సి. రిజర్వేషన్లు 27శాతంనుంచి 50శాతానికి పెంచాలని, కమీషన్‌కు ఇచ్చిన గడువును 12 వారల నుంచి 12 నెలల వరకు గడువును పెంచాలని, క్రిమిలే యర్‌ను పూర్తిగా ఏత్తివేయాలని, కేంద్రంలో బి.సిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్ట సభల్లో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బి.సి. ప్రతిని ,దుల బృందం కనకాల శ్యామ్ కురుమ, విక్రంగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, సింగం నాగేష్, మహేందర్ గౌడ్, జాజుల లింగం, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఆచారి, లక్ష్మినా రాయణ, గంగాధర్, ప్రసాద్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ పర్యటనకు వచ్చిన తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ ఇంద్రకీలాద్రిపై వెలిసిన దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ పాలక మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి నరసింహన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు ఆశీర్వాదాన్ని అందించారు. ఆలయ మర్యాదల ప్రకారం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆలయాలను గవర్నర్ సందర్శించారు. కొండపైన గల పానకాల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యంగా పానకం సమర్పించారు. అనంతరం కొండ దిగువన శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస్‌రావు ఆలయ మర్యాదలతో గవర్నర్‌కు స్వాగతం పలికారు. వేదపండితులు గవర్నర్‌కు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందించారు. ఈవో పానకాలరావు శ్రీవారి జ్ఞాపికను అందజేశారు.



విజేత ఎవరో ?



- నంద్యాల కౌంటింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ
- గెలుపుపై ధీమాగా ఇరు పార్టీల నేతలు
- ఎవరు గెలిచినా మెజారిటీ మాత్రం అంతంతే
- కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు- 15 బల్లల ఏర్పాటు
- 28న ఓట్ల లెక్కింపునకు సన్నద్ధం

నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన నంద్యాల ఉప ఎన్నికల్లో విజేత ఎవరన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇరు పార్టీలు ఈ ఎన్నికల్లో విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నా లోలోన మాత్రం విజయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం చంద్రబాబునాయుడుతో పాటు ప్రతిపక్ష నేత జగన్ స్వయంగా ప్రచారం చేయడంతో ఓటర్లు ఎవరికి పట్టం కడతారోనన్న విషయంపై జోరుగా పందాలు కూడా కొనసాగుతున్నాయి. విజయం ఎవరిని వరిస్తుందన్న విషయం తెలియడానికి మరో 24 గంటలు గడువు మాత్రమే ఉండడంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 28న నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కౌంటింగ్ చేయనున్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల (250 ఓట్లు) లెక్కించనున్నారు. ఉదయం 9.30 గంటల కల్లా ట్రెండ్ తెలిసిపోనుంది. ఉదయం 10.30 గంటల కల్లా ఫలితం వచ్చే అవకాశం ఉంది. మొత్తం 19 రౌండ్లలో కౌంటింగ్ జరుగనుంది. పోలింగ్ కేంద్రం ఎదుట ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. నంద్యాలలో మొత్తం 2,18,858 ఓటర్లు ఉన్నారు. 1 లక్షా 73 వేల 189 ఓట్లు పోలయ్యాయి. పురుషులు-84,549, మహిళలు-88,639 ఓట్ల పోలయ్యాయి. నంద్యాలలో గత కొద్ది రోజులుగా జరుగున్న వరుస ఘటనలను పోలీసులు దృష్టిలో పెట్టుకుని కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

28న నంద్యాల ఓట్ల లెక్కింపు...

నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈనెల 28న ఓట్ల లెక్కింపు జరగనుంది. కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. ఉప కలెక్టర్ శశిదేవి, ముఖ్య ప్రణాళిక శాఖ జేడీ ఆనంద్‌నాయక్, ఎన్ఐసీ అదనపు డీఐవో రాజశేఖర్‌తో ఓట్ల లెక్కింపుపై జిల్లా ఎన్నికల అధికారి సమావేశమయ్యారు. నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1,73,335(79.19 శాతం) పోలింగ్ జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. అక్కడే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచామన్నారు. ఓట్ల లెక్కింపునకు మొత్తం 14 బల్లలు ఏర్పాటు చేస్తున్నామని, అదనంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఒక బల్లతో కలిపి మొత్తం 15 బల్లలు ఉంటాయన్నారు. 14 బల్లలకు 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక సహాయ సూపర్‌వైజర్, ఒక సూక్ష్మ పరిశీలకులను ర్యాండమ్‌గా ఎంపిక చేశామన్నారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 2,18,858 మంది ఓటర్లు ఉండగా 45,523 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. నియోజకవర్గంలో గోస్పాడు మండలంలోనే అత్యధికంగా పోలింగ్ జరిగింది. నంద్యాల పట్టణంలో అత్యల్పంగా 74.06 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం మొత్తంలో పట్టణంలోనే అత్యధికంగా 36,999 మంది ఓటుకు దూరమయ్యారు. పురుష ఓటర్లతో పోలిస్తే 3,664 మంది మహిళా ఓటర్లు అత్యధికంగా ఓటేశారు. నంద్యాల రూరల్‌లో పోలింగ్ శాతం అధికంగా జరిగింది. నంద్యాల మండలంలో గ్రామాల్లో అత్యధికంగా 6వ పోలింగ్ కేంద్రంలో 94.54 శాతం పోల్ కాగా అత్యల్పంగా 168 పోలింగ్ కేంద్రంలో 79.48 శాతం పోలింగ్ జరిగింది. పురుష ఓటర్లతో పోలిస్తే 406 మంది మహిళా ఓటర్లే అధికంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. 5,872 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. 229 పోలింగ్ కేంద్రంలో 96.02 శాతం అత్యధికంగా 136 పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 51.08 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం 2,18,858 మంది ఓటర్లు ఉండగా అందులో 1,73,335 మంది(79.19 శాతం) మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులోనూ పురుష ఓటర్లు 84,831 మంది ఓటేయగా 88,495 మంది మహిళా ఓటర్లు ఓటేశారు.

ఎవరు గెలిచినా తక్కువ మెజారిటీనే...

ఉప ఎన్నిక పోలింగ్ ముగియడంతో ఇప్పుడంతా విజేత ఎవరనే దానిపై చర్చ సాగుతోంది. రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడంతో ఇది తమకే ఉపకరిస్తుందని ఇరుపార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. నాయకులు లెక్కల్లో మునిగి తేలుతున్నారు. గెలుపు తమదేనని, మెజార్టీ ఎంత వస్తుందో చూడాలని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 255 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎక్కడెక్కడ ఎంత శాతం పోలింగ్ నమోదైంది? పోలింగ్ కేంద్రం పరిధిలో ఏఏ సామాజిక వర్గాలు ఉన్నాయి? వారు ఎటువైపు మొగ్గు చూపి ఉంటారు? ఇలా లెక్కలను ముందేసుకుని అంచనాల్లో నిమగ్నమయ్యారు.

గెలుపుపై ఎవరి ధీమా వారిదే...

మరోవైపు పోలింగ్ సరళిని చూసి గెలుపుపై ఇరుపార్టీల నేతలు ధీమాగానే ఉన్నారు. అయితే టీడీపీ నాయకులు బలమైన ఆత్మవిశ్వాసంతో నంద్యాల కోటపై జెండా ఎగురవేస్తామని అంటున్నారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఓట్ల రూపంలో విజయం అందిస్తాయని వారి ధీమా. పట్టణంలో 1,42,628 మంది ఓటర్లు ఉంటే 1,05,629 మంది ఓటు వేశారు. 74.06 శాతం పోలింగ్ నమోదైంది. వారిలో పురుషులు 51,410 మంది, మహిళలు 54,218 మంది ఉన్నారు. టీడీపీ మొదటి నుంచి పట్టణంపైనే నమ్మకం పెట్టుకున్నారు. 30 ఏళ్లుగా కలగా మారిన రహదారుల విస్తరణను చేపట్టారు. అత్యధికంగా ఉన్న మెప్మా పొదుపు మహిళలకు బకాయి ఉన్న పసుపు కుంకుమ నిధులు, వడ్డీ మాఫీ నిధులు ఒక్కొక్కరికి రూ.10వేల దాకా ఖాతాలో జమ చేశారు. సర్వే చేసి మహిళలకు అవసరమైన కుట్టుమిషన్లు, ఇతర సామగ్రి కూడా అందించారు. దీంతో మహిళలు టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారని భావిస్తున్నారు.

థ్యాంక్యూ బ్రాహ్మణి : నారా లోకేష్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి నారాలోకేష్, బ్రాహ్మణి దంపతులు వివాహ బంధంతో ఒక్కటై పదేళ్లు పూర్తయ్యాయి. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాల వేదికగా వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ ట్వీట్ చేస్తూ మేమిద్దరం కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభించి నేటికి 10 సంవత్సరాలు పూర్తయ్యాయి. వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి


అట్టుడికిన హర్యానా

గుర్మీత్ ఆస్తులను వినియోగించాలని సూచించింది. ఇందుకుగాను ఆయన ఆస్తులను అటాచ్ చేయా లని ఆదేశించింది. అత్యాచారం కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను పంచకుల సీబీఐ కోర్టు దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన మద్దతుదారులు సంయమనం కోల్పోయి విధ్వంసానికి పాల్పడ్డారు. దీంతో పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయన అనుచరులు హరియాణాలో విధ్వంసం సృష్టిస్తున్నారు. అయితే ఆయన అనుచరులకు ఆయుధాలు ఎలా లభ్యమవు తున్నాయి అన్న ప్రశ్న తలెత్తడంతో హర్యానాలో డేరాకు సంబంధించిన అన్నీ భవనాల్లో సోదాలు జరిపించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇప్పటికే సిర్సాలో భద్రతా బలగాలు తనిఖీలు నిర్వహించగా రెండు ఏకే47 తుపాకులు లభించిన సంగతి తెలిసిందే. గుర్మీత్ సింగ్‌కు సంబంధించి పంచకులతో పాటు రాష్ట్రంలోని అన్నీ నామ్ చర్చా కేంద్రాల్లో సోదాలు నిర్వహించాం. అక్కడ ప్రతి అణువణువునూ క్షణ్ణంగా పరిశీలించమని భద్రతా బలగాలను ఆదేశించాం. ఆయుధాలు లభిస్తే వెంటనే స్వాధీనం చేసుకోమని తెలిపాం అని రాష్ట్ర అదనపు హోం శాఖ ముఖ్యకార్యదర్శి రామ్ నివాస్ వెల్లడించారు. కురుక్షేత్రలో నిర్వహించిన తనిఖీల్లో 2,500 లాఠీలు, పదునైన ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. దీంతో అక్కడి 9 కేంద్రాలను మూసివేశామని అన్నారు. ఇప్పటి వరకు అల్లర్లలో పాల్గొన్న 524 మందిని అరెస్టు చేశామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని నివాస్ తెలిపారు. రోహ్‌తక్ జైల్లో ఉన్న డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు ఖైదీ నంబరు 1997 కేటాయించారు. ఆయనకు జైల్లో ఎటువంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించలేదు. సాధారణ ఖైదీ మాదిరిగానే ఆయనను చూస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. అంతకముందు గుర్మీత్‌కు ఏసీ, ప్రత్యేకంగా మినరల్ వాటర్, ఓ అసిస్టెంటు పక్కన ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కానీ ఆయనకు ఎటువంటి వీఐపీ సదుపాయాన్ని కల్పించలేదని హరియాణా చీఫ్ సెక్రటరీ డీఎస్.దేశీ తెలిపారు. అంతకుముందు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు జడ్ ప్లస్ భద్రతను తొలగించినట్లు దేశీ వెల్లడించారు. శుక్రవారం కోర్టు తీర్పు తర్వాత గుర్మీత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ వెంటనే అతడి జడ్ ప్లస్ భద్రతను తొలగించాం. జైల్లోనూ అతడిని సాధారణ ఖైదీలాగే ట్రీట్ చేస్తున్నాం. గుర్మీత్‌కు కేటాయించిన గదిలో ఏసీ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. అలాంటిదేమీ లేదు. ఇక భోజనం విషయంలోనూ మిగతా ఖైదీలను పెట్టిందే గుర్మీత్‌కు పెట్టారు అని దేశీ తెలిపారు. ఇద్దరు మహిళలను అత్యాచారం చేసిన కేసులో గుర్మీత్‌ను పంచకుల్ సీబీఐ ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చింది. శుక్రవారం ఈ కేసుకు సంబంధించి విచారణ జరిగింది. ఈ కేసులో విచారణకు హాజరయ్యేందుకు గుర్మీత్ సిర్సా నుంచి పంచకులకు రోడ్డుమార్గం ద్వారా వచ్చాడు. దాదాపు 200 కార్లతో కట్టుదిట్టమైన భద్రతతో గుర్మీత్ కోర్టుకు హాజరయ్యాడు. యూపీఏ హయాంలో గుర్మీత్‌కు జడ్ ప్లస్ భద్రత కల్పించారు. దీంతో పాటు అతడికి వ్యక్తిగత కమాండోలు కూడా ఉన్నారు. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌పై తీర్పు అనంతర ఘటనలపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్పందించారు. పలు చోట్ల జరిగిన హింసాత్మక ఘటనలను, ప్రజల ఆస్తులకు నష్టం చేకూర్చడాన్ని ఆయన ఖండించారు. సంయమనంతో వ్యవహరించాలని కోరుతూ ట్వీట్ చేశారు. అత్యాచారం కేసులో గుర్మీత్ సింగ్‌ను సీబీఐ కోర్టు దోషిగా తేల్చింది. దీంతో ఆయన మద్దతుదారులు హింసాత్మక సంఘటనలకు పాల్పడ్డారు. పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు.

హర్యానా ముఖ్యమంత్రిపై విరుచుకుపడిన హైకోర్టు

- ఖట్టర్ ప్రభుత్వం 'పంచకుల'ను తగులబెట్టేలా చేసిందని కోర్టు వ్యాఖ్య
- అనుచరులను కట్టడి చేయకుండా ప్రభుత్వం లొంగిపోయింది
- అన్ని వాహనాలను ఎందుకు అనుమతించారని ప్రశ్న
- గుర్మీత్ అనుచరులపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని ఆదేశం
- ఆస్తుల వివరాలను 29లోగా కోర్టు ముందు ఉంచాలి
- ఖట్టర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్
- సంఘవిద్రోహ శక్తుల వల్లే హింస : ఖట్టర్

హర్యానా: పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు సర్కారుకు శనివారం చివాట్లు పెట్టింది. రాజకీయంగా లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం 'పంచకుల'ను తగులబెట్టేలా చేసిందని కోర్టు వ్యాఖ్యానించింది. సీబీఐ కోర్టు తీర్పు అనంతరం రెచ్చిపోతున్న డేరా సచ్చా సౌధా అనుచరులను కట్టడి చేయకుండా వారికి ప్రభుత్వం లొంగిపోయిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. గుర్మీత్ కోర్టుకు వెళ్తున్న సమయంలో అన్ని వాహనాలను ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. పంచకుల తగులబడటానికి కారణమైన ఇద్దరు గుర్మీత్ అనుచరులపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గుర్మీత్ ఆస్తుల వివరాలను ఈ నెల 29లోగా కోర్టు ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కాగా, పంచకుల సీబీఐ తీర్పుకు 72 గంటల ముందు నుంచే హర్యానా ప్రభుత్వం ముందస్తు చర్యలను చేపట్టింది. సున్నితమైన ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలను కూడా నిలిపివేసింది. అయితే, డేరా అనుచరుల దుశ్చర్యల ముందు పోలీసు శక్తి సరిపోలేదు. కాగా, ప్రస్తుతం ఆర్మీ, పారామిలటరీ బలగాలు సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయం నుంచి అనుచరులను బయటకు తరలించేందుకు యత్నిస్తున్నాయి. పంచకుల ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ఖట్టర్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. డేరా మద్దతుదారుల గుంపులో నేరస్థులు చేరి హింస సృష్టించారని హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ ఆరోపించారు. గుర్మీత్‌పై సీబీఐ కోర్టు తీర్పు నేపథ్యంలో డేరా సచ్చా సౌధా అనుచరుల గుంపులో సంఘ విద్రోహ శక్తులు చేరి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాయని, వాళ్ల వల్లే ఆందోళనలు ఉద్రిక్తంగా మారాయని సీఎం తెలిపారు. చట్టాన్ని అతిక్రమించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను దోషిగా తేలుస్తూ శుక్రవారం పంచకుల సీబీఐ న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. దాంతో డేరా అనుచరులు ఆందోళన



చేపట్టారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. డేరాల హింసలో ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోగా.. 250 మందికి పైగా గాయపడ్డారు. హరియాణాలో పరిస్థితులను అదుపు చేయడంతో ఖట్టర్ ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. శాంతి, భద్రతలను అదుపు చేయడంలో విఫలమయ్యారని వెంటనే ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. హరియాణా, పంజాబ్ ప్రాంతాల్లో భద్రతను కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమీక్షిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లు

స్వాగతం లభించడం సంతోషంగా ఉందన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తాను ఆ పదవి స్థాయిని పెంచేందుకు కృషి చేస్తానని వెంకయ్యనాయుడు తెలిపారు. తాను రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు పూర్తయ్యిందన్నారు. నేను రాజకీయాల నుంచి రిటైర్ అయినప్పటికీ ఐయామ్ నాట్ టైర్డ్ అంటూ తన వాగ్ధాటిని మరోసారి చాటారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలని సూచించారు. ప్రతిపక్షాలకు కూడా మాట్లాడేందుకు అవకాశమివ్వాలని, అదే విధంగా ప్రతిపక్షాలు సైతం అర్థవంతమైన చర్చలకు ముందుకు రావాలని సూచించారు. ఆకలి, అవిద్య, అసమానతలు తొలగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. ప్రధాని, సీఎం, మంత్రి నీతిమంతంగా ఉన్నంత మాత్రాన అవినీతి లేనట్లు కాదని, కిందిస్థాయిలో కూడా పరిస్థితి మారాలన్నారు. నేటికీ కులం పేరుతోనూ, మతం పేరుతోనూ వివక్ష చూపడం సరికాదన్నారు. విభజన బిల్లుపై చర్చ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపీని కానప్పటికీ ఒక జాతీయ పార్టీ నాయకుడిగా ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతం గురించి రాజ్యసభలో మాట్లాడడం సరికాదని అనిపించిందన్నారు. అయినా మూడు రోజుల పాటు ఆలోచించాక రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూడలేక రాష్ట్రం తరపున మాట్లాడానని వెంకయ్య చెప్పారు. ఏ రాష్ట్రానికీ చేయని స్థాయిలో ఏపీకి న్యాయం చేశానని అన్నారు. 2020 తర్వాత ప్రజల్లో ఉండాలన్నదే తన కోరిక అని, కానీ అది తీరలేదని వెంకయ్య చెప్పారు. 2019లో భాజపాను గెలిపించాక పార్లమెంట్ సభ్యుడిగా రాజీనామా చేసి 2020 సంక్రాంతికి ఇంటికెళ్లి పండగ జరుపుకోవాలని అనుకున్నానని చెప్పారు. ఆ తర్వాత సమాజ సేవలో ఉండాలన్నదే తన కోరిక అని తెలిపారు. ఈ విషయాన్ని తన భార్యకు ఎప్పుడో చెప్పానని అన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక ఆ కోరిక తీరే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఏ పదవిలో ఉన్నా తెలుగువారికి చేయాల్సింది చేస్తానని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలిద్దరూ కలిసే ఉండాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మనసు విప్పి మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందా లన్నదే తన ఆకాంక్ష అన్నారు. తెలుగులోనే మాట్లాడుకోవాలని, తెలుగుభాషను రక్షించుకోవాలని ఇరు రాష్ట్రాలకు సూచించారు. తెలుగును పరిపాలనా భాషగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.



తెలుగు రాష్ట్రాలను మరువను...

ప్రజాస్వామ్యంలో చట్టసభలకు చాలా ప్రాధాన్యత ఉందని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. చట్టసభలు చర్చలకు వేదిక కావాలే కానీ, ఘర్షణలకు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తానన్నారు. రాజ్యసభకు పునర్ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని, ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. అర్థవంతమైన చర్చతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, పార్లమెంట్ ఔన్నత్యాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వంలో ఉన్నవారు ప్రతిపక్షాన్ని గౌరవించాలని కోరారు. ప్రభుత్వంపైనా ప్రతిపక్షం కూడా సద్విమర్శలు చేయాలని, వ్యక్తిగత ద్వేషాలు రాజకీయాల్లో ఉండకూడదన్నారు. నేడు చట్టసభల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిద్దామని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

నాకున్న బలం-బలహీనత అదే...

నాకున్న బలం-బలహీనత ఒక్కటేనని, అది జనంతో మమేకం కావడమని, నాకు ఎప్పుడూ జనం...జనం కావాలని అన్నారు. 2020 జనవరి నుంచి రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకోవాలనుకుంటున్నానని, ఆ తర్వాత సమాజ సేవలో పాల్గొంటానని వెంకయ్య అన్నారు. ఇదే విషయాన్ని మా ఆవిడకు కూడా ముందే చెప్పేశానని, ఏదైనా అనుకుంటే పట్టుదలతో ఆ పని చేసేవాడినని, అధిక సమయం కేటాయించి ఎక్కువగా శ్రమించేవాడినన్నారు. దేశంలోని 623 జిల్లాలు పర్యటించానని, అనేక పార్టీలను, ప్రభుత్వాలు చూశానని, సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన నేను ఈ స్థాయి వరకూ వస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నారు. ఉప రాష్ట్రపతిగా ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాలను



మరచిపోనని, తన స్థాయి వరకూ సాయం చేసేందుకు ప్రయత్నిస్తానని పునరుద్ఘాటించారు. రాష్ట్ర విభజన విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని, అయితే ఇంత తక్కువ సమయంలో ఎక్కువ సహాయం జరిగింది ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమేనన్నారు. అది ప్రజలకు రావాల్సిన న్యాయమైన వాటా అని, ఈ విషయంలో అప్పడప్పుడు నాపై విమర్శలు వచ్చాయన్నారు. వెంకయ్య నాయుడు ఏపీపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, ఏపీ కూడా దేశంలోనే ఉందన్నారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా అన్నారని, ఏపీకి ఏమైంది వెంకయ్య నాయుడు ఉన్నారు కదా అని, అన్యాయం జరిగింది కాబట్టే న్యాయం జరిగే ప్రయత్నం చేయాలని, రోడ్ల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు.


వెంకయ్యకు ఘన సన్మానం..

అంతకుముందు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఘన సన్మానం జరిగింది. గవర్నర్, సీఎం పూలమాలతో వెంకయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా అభినందన సన్మాన పత్రికను, వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను ముఖ్యమంత్రి అందజేశారు. సభాపతి కోడెల శివప్రసాదరావు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు పండితులు వెంకయ్యకు వేద ఆశీర్వచనం అందించారు.

అమరావతిలో వెంకయ్యకు ఘనస్వాగతం...

అంతకుముందు ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వరాష్ట్రానికి విచ్చేసిన వెంకయ్యనాయుడుకు విజయవాడలోని గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. గవర్నర్ నరసింహన్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వాగత ర్యాలీ ప్రారంభమైంది. ప్రత్యేక వాహనంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. లక్ష మందితో 23 కి.మీ మేర ప్రకాశం బ్యారేజీ వరకు ఈ స్వాగత ర్యాలీ కొనసాగింది.

వెంకయ్య సేవలు అమోఘం



తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్, కేంద్రమంత్రులు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో పుట్టి మొట్టమొదటి ఉప రాష్ట్రపతి అయిన వ్యక్తి వెంకయ్య అని చంద్రబాబు కొనియాడారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి అన్నారు. తామిద్దరమూ 1978లోనే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యామని చెప్పారు. మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచే ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా, రాజస్థాన్ నుంచి ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా, భాజపా జాతీయ అధ్యక్షుడిగా ఇలా ఎన్నో పదువులు అలంకరించారని చెప్పారు. విభజన సందర్భంలో ఏపీ తరపున నిలబడిన ఏకైక వ్యక్తి వెంకయ్యనాయుడు అన్నారు. దేశ వ్యాప్తంగా పట్టణ గృహ నిర్మాణ పథకం కింద 26 లక్షల ఇళ్లను ఇస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 5.29లక్షల ఇళ్లను మంజూరుకు చొరవ చూపారని చెప్పారు. ఉప రాష్ట్రపతి అయ్యే ముందు కూడా రాష్ట్రానికి 2.25లక్షల ఇళ్లను మంజూరుకు సంతకం చేశారని చెప్పారు. ఆయన నేతృత్వంలోనే రాష్ట్రానికి మూడు స్మార్ట్ సిటీలు వచ్చాయని చెప్పారు.

సమయపాలన...సేవా భావం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగులో ఏ విధంగా మాట్లడతారో హిందీలోనూ, ఆంగ్లంలోనూ అదే స్థాయిలో అనర్గళంగా మాట్లాడగల వ్యక్తి అని కొనియాడారు. ఎప్పుడూ సమయపాలన పాటించేవారని చెప్పారు. స్వర్ణభారతి ట్రస్టు ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తికి అమరావతిలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి వెంకయ్య అని కొనియాడారు.

పౌరసన్మానం చేయడం నా అదృష్టం...

ప్రజల తరపున వెంకయ్యకు సన్మానం చేయడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతిలో వెంకయ్యకు పౌరసన్మానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వెంకయ్యనాయుడు, నేను ఒకేసారి ఎమ్మెల్యేలుగా గెలిచామన్నారు. తన వాగ్ధాటితో అధికార పక్షాన్ని వెంకయ్య గడగడలాడించారని తెలిపారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి వెంకయ్య అని ఆయన అన్నారు. దేశ రాజకీయాల్లో రాణించేందుకే వెంకయ్య హిందీ నేర్చుకున్నారని వెల్లడించారు. విభజన సమయంలో ఏపీకి వెంకయ్య అండగా నిలిచారని చెప్పారు. రాజ్యసభలో ఏపీ తరపున తన గళం విన్పించారని చెప్పుకొచ్చారు.



పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తాం

పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందులాల్

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో పేదల కళ్లలో ఆనందం నింపేందుకే ముఖ్యమంత్రి డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను కొనసాగిస్తున్నారని రాష్ట్ర టూరిజం శాఖమాత్యులు అజ్మీరా చందులాల్ వ్యాఖ్యానించారు. ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లను నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి నాలుగు వందల ఇళ్లను కెటాయించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి సర్కార్ చర్యలు తీసుకుంటుందన్నారు. శనివారం ములుగు నియోజకవర్గంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఏటూరు నాగారం మండలం మల్లూరు గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లను త్వరలోనే లబ్దిదారులకు అందజేస్తామని వివరించారు. సంక్షేమ రంగంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందన్న ఆయన కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. భూపాలపల్లి జిల్లాలోని ములుగు నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలు కెటాయించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, మౌలిక వసతుల కల్పనలకు కృషి చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాలలో మార్పులు తీసుకురావాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ములుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్ అజ్మీరా ప్రహ్లద్, జడ్‌పి ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఓరుగల్లు టిఆర్ఎస్‌లో నివురుగప్పిన అసమ్మతి

- పదవుల పంపకాలలో మొదలైన పంచాయతీలు
- ప్రభుత్వం ఏర్పాటు తరువాత టిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
- పాత కొత్త వారిని సమన్వయం చేయడంలో నేతలు విఫలం
- పలు నియోజకవర్గాలలో బహు నాయకత్వ సమస్య
- ఉద్యమకారులకు ప్రాధాన్యత తగ్గిందంటున్న ఓ వర్గం
- ఎర్రబెల్లి, కడియం పెత్తనంపై ఆగ్రహిస్తున్న నాయకులు
- ఏడాదిలో భారీగా మార్పులుంటాయంటున్న మరో వర్గం

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలిచిన వరంగల్ జిల్లాపై ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టి నిలిపారు. పాలన వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు అప్పటి దాకా ఎంపిగా ఉన్న కడియం శ్రీహరిని ఏరి కోరి తన క్యాబినేట్‌లో చేర్చుకుని ఉప ముఖ్య మంత్రి పదవిని కట్టబెట్టారు. టిడిపి హయాంలో తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన ఆయన అదే అనుభవంతో అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. సిఎం కెసిఆర్ ఆలోచనల మేరకు ఆయనిచ్చిన హమీలను అమలు చేసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. తాను ఎంపిగా రాజీనామా చేసిన వరంగల్ పార్లమెంటు సీటును రికార్డు మెజారిటీతో టిఆర్ఎస్ గెలుచుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఓ వైపు రాజకీయంగా మరోవైపు పాలన వ్యవహారాలను చక్కదిద్దుతూ సిఎం కెసిఆర్ మన్ననలు పొందుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏదైనా అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయాలని కలలు కంటున్నారు. మరోవైపు టిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్ ముఖ్య అనుచరుడిగా ముద్రపడిన వినయ్ ఆయన ఆశీస్సులతో ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేశారు. అభివృద్ధి విషయంలో నేతల మధ్య పోటీ ఉన్నా పదవుల పంపకాల సమస్యే ఇపుడు ఎదురవుతుంది. తెలంగాణ ఉద్యమకారులకు వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డిలు నాయకత్వం వహిస్తుండగా టిడిపి నుండి టిఆర్ఎస్‌లో చేరిన వారికి కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వం వహిస్తున్నారు. జిల్లాకు చెందిన ఆరుగురు నేతలకు రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ ఛైర్మన్ పదవులు దక్కాయి. మరో ఇద్దరికి రేపో మాపో పదవులు దక్కనున్నాయని ప్రచారం జరుగుతుంది. అయినా పలు నియోజకవర్గాలలో నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి.

గ్రూపులతో సతమతమవుతున్న పలువురు ఎమ్మెల్యేలు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు ప్రస్తుతం టిఆర్ఎస్‌లోకి మారారు. గత సార్వత్రిక ఎన్నికలలో అనూహ్య రాజకీయ పరిణామాల నడుమ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కొండా సురేఖ ఇక్కడి నుండి పోటీ చేసి విజయం సాధించారు. ఆమెపై పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నాటి మంత్రి బసవరాజ్ సారయ్య, టిడిపి మాజీ ఎంపి గుండు సుధారాణి, సిపిఎం సీనియర్ నేత మెట్టు శ్రీనివాస్‌లంతా గులాబీ కండువాలు కప్పుకోవడంతో ఆ పార్టీ బలం రెట్టింపయింది. పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన కొండా మురళి తన వర్గానికి చెందిన కార్యకర్తలను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం నగర మేయర్‌గా ఉన్న నన్నపునేని నరేందర్‌కు కొండా దంపతుల మధ్య గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. గత సార్వత్రిక ఎన్నికలలో పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాదించిన చల్లా ధర్మారెడ్డి అనతి కాలంలోనే అధికార టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తనకిచ్చిన హామీ మేరకు టిఆర్ఎస్ నేతలు నియోజకవరగ అభివృద్ధి కోసం ఐదు వందల కోట్ల రూపాయల నిధిని కెటాయించారని ఆయన ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్‌కు ఈ నియోజకవర్గంలో గెలిచే అవ కాశాలు ఎక్కువగానే ఉన్నా పలువురు ముఖ్య నేతలు ఇక్కడి నుండి పోటీచేసేందుకు ఆసక్తి చూపెడుతున్నారు.



పాలకుర్తిలో దయాకర్‌రావుతో జంగా ఢీ

పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు అనంతర పరిణామాలలో టిఆర్ఎస్‌లో చేరారు. రెండేళ్లపాటు టిఆర్ఎస్ నేతలతో యుద్ధం సాగించిన ఆయన ఇపుడు అదే పార్టీలోకి మారడంతో టిఆర్ఎస్‌కు బలం పెరిగింది. టిఆర్ఎస్, టిడిపి క్యాడర్ గ్రామాలలో కలసి పనిచేసేలా చేయడంలో ఎర్రబెల్లి తన మార్కును చూపెట్టారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా పేరుండడంతో ఆయన ఎక్కడ పోటీ చేసిన విజయం సాదిస్తారు. అయితే ప్రస్తుతం పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను జంగా రాఘవరెడ్డి శాసిస్తుండడంతో పాటు విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడానికి జంగా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కోట్లాది రూపాయలు నీళ్లలా ఖర్చు పెడుతుండడంతో పాలకుర్తి రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎర్రబెల్లి బరిలో లేకుంటే జంగా గెలుపు ఖాయమనే ప్రచారం జరుగుతుంది. మిగితా పార్టీలు ఇక్కడ పోటీ ఇచ్చే పరిస్థితులు కనిపించడం లేదు.

మానుకోటలో ఎమ్మెల్యేపై పెరుగుతున్న వ్యతిరేకత

మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రస్తుతం తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో అనూహ్య పరిణామాల మధ్య టికెట్ దక్కించుకున్న ఆయన స్వల్ప మెజారిటీ తో విజయం సాదించారు. అంతకుముందు ఇంజనీర్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్కు చూపెడతారని ప్రజలు భావించారు. కానీ ఆ విషయంలో ఎమ్మెల్యే విజయం సాధించలేకపోయారు. రెడ్ల రాజకీయాలకు నెలవైన మానుకోటలో ఆ వర్గ నాయకులను సంతృప్తి పరచడంలో శంకర్‌నాయక్ విఫలమయ్యారు. గత ఎన్నికలలో ఈ వర్గ నాయకులే ఆయన విజయానికి కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే కవిత కూడ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం, టిఆర్ఎస్ సీనియర్ నేత తక్కళ్లపల్లి రవీందర్‌రావుకు ప్రత్యేక వర్గం ఉండడంతో ఎమ్మెల్యేకు తలనొప్పులు ఎక్కువయ్యాయి.

ములుగు ప్రజల నుండి చందులాల్‌కు తీవ్ర వ్యతిరేకత

ములుగు నియోజకవర్గ సీనియర్ నేతగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయిన చందులాల్ కెసిఆర్ మంత్రి వర్గంలో గిరిజన శాఖ మంత్రిగా విదులు నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ గాలిలో విజయం సాదించిన ఆయన అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ టిఆర్ఎస్ బాధ్యతలు ఆయన కుమారుడు ప్రహ్లద్‌కు అప్పగించారు. ములుగు మార్కెట్ కమిటీ ఛైరమన్‌గాఉన్న ఆయన టిఆర్ఎస్ వ్యవహారాలను చక్కదిద్దడంలో విఫలమయ్యారు. పైగా అనేక వివాదాలలో ఇరుక్కుంటున్నారు. ములుగు జిల్లా ఉద్యమం మంత్రికి మైనస్‌గా మారింది. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి స్పీకర్ మధుసూదనాచారి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నరు. ప్రభుత్వంలో తనకున్న పలుకుబడితో వందల కోట్ల రూపాయల నిధులను తన నియోజకవర్గానికి తీసుకవస్తున్నారు. సింగరేణి ప్రాంతం కావడంతో టిబిజికెస్ బలంగా ఉండడం ఆయనకు ప్లస్, కానీ స్పీకర్ తనయుల వ్యవహారం మైనస్‌గా మారింది. నియోజకవర్గంలోని ఆరు మండలాలను పంచుకున్న ఆయన తనయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుతన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

'సంక్షేమ పథకాలలో తెలంగాణదే అగ్రస్థానం'



తాండూర్‌టౌన్, మేజర్‌న్యూస్: ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని నిజామాబాద్ ఎంపి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శనివారం తాండూర్ మండలంలోని జిన్‌గుర్తి గ్రామంలో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మంత్రి మహేందర్‌రెడ్డి నివాసంలో ఆమెకు మంత్రి మహేందర్‌రెడ్డి మొక్కను బహుకరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేవలం ముఖ్యమంత్రికేసిర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీ అబివృద్ధి కోసం నిదులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అందులో బాగంగానే తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ నిధులతో తాండూర్ పట్టనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన మహిళలకు బతుకమ్మ సంబరాలలో కోటి చేనేత చీరలకు పంపిణీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతం అబివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకోసం ప్రత్యేకంగా ఉచిత విద్యుత్, రుణమాఫీ, సాగుకోసం నిధులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి ఇంటింటికీ తాగు నీరుఅందించేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాక మంత్రి మహేందర్‌రెడ్డి తాండూర్ ఎంపిపికోస్గి లక్ష్మమ్మ , మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, కౌన్సిలర్లుశోభారాణి, పరిమళ, నీరజా బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుపై కోదండరామ్ ఆగ్రహం



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనపై సర్కార్ నుండి స్పష్టమైన ప్రకటన చేయాలని జెఎసి ఛైర్మన్ కోదండరామ్ డిమాండ్ చేశారు. శనివారం కాకతీయ యూనివర్శిటిలో ఏర్పాటు చేసిన సన్నాహక ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జెఎసి ప్రతిష్ట కోసం ర్యాలీలు చేపట్టడం లేదని యువకుల ఆవేదనతోనే నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డుంకులు సృష్టించిన ర్యాలీ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనపై సర్కార్‌ను నిలదీస్తే అసహనం వ్యక్తం చేస్తుందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా 1 లక్ష ఏడు వేల ఉద్యాగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హమీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు కేవలం ఐదు వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. డిఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటి వరకు ప్రకటించక పోవడం దారుణమన్నారు. యుపిపిఎస్పీ మాదిరిగా ఉద్యోగాల కల్పన కోసం క్యాలెండర్ ఇయర్ ప్రకటిం చాలన్నారు. యువకులను రెచ్చగొడుతున్నామని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడడం వారి విగ్నతకే వదిలేస్తున్నామన్నారు. నిరుద్యోగ ర్యాలీకి పోలీసులు అనుమతిస్తారని ఆశాభావం వ్యక్తం చే శారు. దీనిని విజయవంతం చేసేందుకు ప్రతిపక్షాల మద్దతును కోరామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు జెఎసి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు అంబటి శ్రీనివాస్, రవిందర్, నరేందర్, కెయు విద్యార్థి సంఘం నేతలు దుర్గం సారయ్య, బుర్రి ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కోణంలో జిల్లాల ఏర్పాటు

- రూరల్ జిల్లాతో ప్రజలకు లాభాలేమిటి?
- నర్సంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలి
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి


వరంగల్, రూరల్, మేజర్‌న్యూస్ : రాజకీయ కోణంలో జిల్లాలను ఏర్పాటు చేసారే తప్ప ప్రజల అభివృద్ధి కాదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం వరంగల్‌రూరల్ జిల్లా నర్సం పేట్ పట్టణంలో జిల్లా కేంద్రాన్ని నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజక వర్గ పరిదిలోని కార్యకర్తలు, నాయకులు , ప్రజాప్రతినిధులు నర్సంపేట ముఖ్య రహదారును దిగ్బంధం చేశారు. వరంగల్ రోడ్డుపైన దుగ్గొండి మండలం కార్యకర్తలు, నెక్కండ మండలంకు చెందిన వారు నెక్కొండ రోడ్డుపైన, మల్లంపెల్లి జాతీయ రహదారిపైన నల్లబెల్లి మండల కార్యకర్తలు, పాఖాల రోడ్డుపైన ఖానాపురం మండలానికి చెందిన టిడిపి కార్యకర్తలు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి, నర్సంపేట మాజీ ఎమ్మేల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరైన వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా రేవూరి మాట్లాడుతూ రూరల్ జిల్లా కేంద్రాన్ని వరంగల్ అర్బన్‌లో ఉంచడం, రాజకీయ దురుద్దేశంతో అనడానికి నిదర్శనంగా 31 జిల్లాలు అవసరం ఉన్నప్పటికి 30 జిల్లా కేంద్రాలకు జి వో ను విడుదల చేసి రూరల్ జిల్లాను మాత్రం అర్బన్‌లోనే ఉంచారని వివరించారు. రూరల్ జిల్లా కేంద్రాన్ని



ఏనియోజకవర్గంలో ఏర్పాటుచేసిన మిగతా రెండు నియోజక వర్గాలకు అన్యాయం జరుగుంతదని, అర్బన్ జిల్లాలో రూరల్ జిల్లా కేంద్రాన్ని ఉంచితే జిల్లా అభివృద్ధి ఏలా జరుగుతుంది, లాభం ఏమిటని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఇప్పటికైనా ఒక అవకాశం ఉందని వర్దన్నపేట్ ప్రజలు అర్బన్‌లో కలుస్తామని, పర్కాల ప్రజలు ఇటు అర్బన్‌లో, అటు భూపాలపల్లి జిల్లాలో కలుస్తామని తెలుపుతున్నారని అన్నారు. నర్సంపేట జిల్లా కేంద్రానికై గూడూరు, కొత్తగూడెం, పర్వతగిరి, నర్సంపేట నియోజక వర్గ మండలాలతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైన కెసిఆర్ ప్రభుత్వం రూరల్ జిల్లాను నర్సంపేటలో ఏర్పాటు చేయకపోతే టిడిపి ఆద్వర్యంలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెస్తామని ప్రకాశ్‌రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ సంతోష్‌నాయక్, మండలాల మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, ఎర్ర యాకూబ్‌రెడ్డి, అజ్మీర శ్రీనివాస్, వేముల బొందయ్య, మామిండ్ల మోహన్‌రెడ్డి, స్వామి, బూర్గు రవిందర్, నల్లబెల్లి సుదర్శన్, బోగి సాంబయ్య, బొల్లేపెల్లి రాము, కృష్ణలతోపాటు పలువురు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాలో డేరా పాగా



హైదరాబాద్,మేజర్‌న్యూస్: అత్యాచార కేసులో దోషిగా తేలి, ప్రస్తుతం రోహతక్ సునారియా జైల్లో ఉన్న వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు గుర్మిత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబా తెలంగాణ లోని నల్లగొండ జిల్లా లోనూ పాగా వేశాడు. చిట్యాల మండలం వెలిమి నేదులో 56 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ స్థలంలో డేరా సచ్చ సౌదా పేరుతో ఆశ్రమాన్ని ఏర్పాటు చేశా రు. ఈ ఆశ్రమ భూముల్లో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాక ఆ ఆశ్రమంలో అసాంఘిక కార్యకలాపాలు జరగు తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. 10 సంవత్సరాల క్రితం డేరా సచ్చ సౌదా పేరుతో 56 ఎకరాల భూమిని అతి తక్కువ ధరతో రైతుల వద్ద కొనుగోలు చేసినట్టు సదరు గ్రామస్తులు తెలిపారు. కొనుగోలు చేసిన భూమితోపాటు అసైన్డ్ భూములు ఆక్రమించుకున్నారని వెల్లడించారు. ఈ ఆశ్రమంలో శ్యామ్‌లాల్ అనే వ్యక్తి నిర్వాహకుడిగా వ్యవహ రిస్తున్నాడు. బాబా దోషిగా తేలడంతో ఈ భూములను పేదలకు పంపిణీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఏసిబికి చిక్కిన వీఆర్వో సస్పెన్షన్

సూర్యాపేట, మేజర్‌న్యూస్: సూర్యాపేట జిల్లాలో రైతుల నుంచి లంచం తీసుకున్న వీఆర్వోపై సస్పెన్షన్ వేటు పడింది. ఆత్మకూర్(ఎస్) మండలం ముక్తాకొత్తగూడెం వీఆర్వో శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టా పాసుపుస్తకాల కోసం రైతుల నుంచి లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంలో కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఘటనపై విచారణ చేపట్టాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ నుంచి జారీ అయిన సస్పెన్షన్ ఉత్తర్వులను వీఆర్వోకు అందజేసిన తహసీల్దార్ విచారణ చేపట్టారు.

కన్యాశుల్కం 125 వసంతాల వేడుక

- సాగరతీరంలో చరిత్రాత్మక కార్యక్రమం
- వేదిక విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయం
- 28న విజయనగరంలో గౌరవ రజత ఫలకం ఏర్పాటు


అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉత్తరాంధ్రలో మూడు రోజులు కళ.. కలం. విశాఖ తీరాన కావ్యసుధామధురం. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణాన కన్యాశుల్క నాటక ప్రదర్శనం. గురజాడవారి కన్యాశుల్కం నాటకప్రదర్శనకు 125 వ వసంతోత్సవం. తీరమంతా తీయగా ఉలిక్కిపడే సందర్భం. గురజాడ సాహితీ సుగంధాలు మోసుకొస్తున్నవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా, సాంస్కఎతిక శాఖ అయితే, ఆయన కన్యాశుల్కం నాటకాన్ని సజీవంగా కళ్లముందు ఆవిష్కరించనున్నది మొజాయిక్ సాహితీ సంస్థ. ఈ వూళ్ళో నారదుడు వచ్చి పాడితే నాలుగు దమ్మిడీ లివ్వరు, బుద్ధికి అసాధ్యం ఉందేమో కానీ, డబ్బుకు అసాధ్యం లేదు అనే మధురవాణిని, తాంబూలాలిచ్చేశాను, తన్నుకు చావండి అంటూ అగ్గిరాముడయిన అగ్నిహోత్రావధానిని, డామిట్ కథ అడ్డంగా తిరిగింది అని పలాయనం చిత్తగించే గిరీశాన్ని, ఏదీ ఒక పర్యాయం అబ్బీ మీరూ ఇంగిలీషులో మాట్లాడండి నాయనా అని ఆసక్తిగా గిరీశాన్ని అడిగే వెంకమ్మ. సౌరాజ్యం వస్తే మా ఊరి కనిస్టీబుకి బదిలీ అవుతుందా బాబయ్యా? అనే బండివాడు.. వీళ్లందరూ కళ్లముందుకొచ్చి కళ..కలం సృష్టించబోతున్నారు. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం 125 సంవత్సరాల వేడుకలు ఈనెల 26,27,28 తేదీలలో విశాఖ, విజయనగరం కళావేదికలపై నిర్వహిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకమైన ఈ కళా, సాహితీ కార్యక్రమాలు ఏర్పాటవుతున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబిలీ హాలులో కన్యాశుల్కం 125 ఏళ్ల వేడుక, సందర్భం, చారిత్రక ప్రాధాన్యంపై జాతీయస్థాయి చర్చా గోష్ఠి ఉంటుంది. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. సుప్రసిద్ధ కవయిత్రి జగద్ధాత్రి, రామతీర్థ, స్వామి తదితరులు ఈ కార్యక్రమాలకు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 9 గం. 30 నిమిషాలకు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. తొలి సదస్సు ఉదయం 11 గం. 45 నిమిషాలకు ఆరంభం కాగా రెండో సదస్సు మధ్యాహ్నం 2 గం. నుంచి సాయంత్రం 4 గం. దాకా కొనసాగింది. సాయంత్రం 4 గం. నుంచి 6 గం. వరకు యువస్వరాలు ప్రత్యేక కార్యక్రమం ఆహూతులను అలరించింది. విఖ్యాత కవి, గురజాడ కన్యాశుల్కం వేడుకల నిర్వహణలో ముఖ్యభూమిక పోషిస్తున్న రామతీర్థ రచించిన జెండాపై గురజాడ-సాంస్కృతికాంజలి పుస్తకావిష్కరణ సభ శనివారం సాయంత్రం 6 గం. నుంచి 7. గం. దాకా కొనసాగింది.

కన్యాశుల్కం వేడుకల్లో నేడు...

27వ తేదీ ఆదివారం ఉదయం ప్రారంభ చర్చాగోష్ఠి ఉదయం 9 గం.30 నిమిషాల నుంచి 11 గం..45నిమిషాలదాకా ఉంటుంది. తర్వాత 2వ, 3వ సదస్సులు నిర్వహిస్తారు.

28న విజయనగరంలో గౌరవ రజత ఫలక ఏర్పాటు...

ఈనెల 28వ తేదీ సోమవారం ఉదయం 11. గం. లకు విజయనగరం గురజాడ స్మారక మందిరంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాల గౌరవ రజత ఫలకాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ తర్వాత జాతీయ ఉత్సవాల సావనీర్ ఆవిష్కరణ సభ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డి. విజయభాస్కర్ గౌరవ అతిథులుగా పాల్గొంటారు. కేంద్ర మంత్రి వూసపాటి అశోక గజపతి రాజు, రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాస రావు, సుజయకృష్ణ రంగా రావు, జిల్లాపరిషత్ అధ్యక్షులు శోభా స్వాతిరాణి, శాసన సభ్యులు మీసాల గీత, కలెక్టర్ వివేక్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొంటారు. ఆధునిక భారతీయ నాటకాల్లో తొలి నాటకం, రైతుల కడగండ్లను చిత్రిస్తూ దీనబంధు మిత్రా బెంగాలీలో రాసిన నీల్ దర్పణ్ కాగా, మన దేశంలో రెండో ఆధునిక నాటకం కన్యాశుల్కం కావడం విశేషం. తెలుగు నాటక సాహిత్యానికి విజ్ఞాన సర్వస్వం అనదగిన కన్యాశుల్కం లో పాత్రధారుల సంభాషణలు నేటికీ తెలుగువారి నాల్కల మీద నర్తిస్తూనే ఉన్నాయి. కన్యాశుల్కం దురాచారం లేకపోవచ్చు. మహాకవి, మహోన్నత రచయిత దేవులపల్లి కృష్ణశాస్త్రి అన్నట్లు గురజాడ 1915లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించాడు.



ఎఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య



కరీంనగర్,మేజర్‌న్యూస్: కరీంనగర్‌లో ఏఆర్ కానిస్టే బుల్ చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన కరీంనగర్ పోలీస్‌హెడ్ క్వార్టర్స్ లో శనివారం వెలుగు చూసిం ది. హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మానసిక ఆందోళనతో తుపాకితో కాల్చుకుని ప్రాణం తీసుకున్నాడని సిపి కమలాసన్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ సమీపంలోని బహుపేటకు చెందిన చంద్రయ్య నగరంలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి బార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఐదేళ్ళుగా డిప్రెషన్‌లో ఉంటున్నాడని, హైదరా బాద్‌లో ఇటీవల వైద్యం చేయించుకున్నట్లు సిపి చెప్పారు. శనివారం నాడు డ్యూటికి వచ్చి హెడ్ క్వార్టర్‌లో సర్వీస్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని డిఐజి రవివర్మ సందర్శించి విచారం వ్యక్తం చేశారు.

చంద్రయ్యది ఆత్మహత్యే : డీఐజీ

కానిస్టేబుల్ చంద్రయ్య గౌడ్‌ది ఆత్మహత్యేనని డీఐజీ రవివర్మ తెలిపారు. కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్ లో తుపాకీ పేలిన సంఘటనలో చంద్రయ్య గౌడ్ మృతిచెందిన సంగతి తెలిసిందే. అయితే.. మృతదేహాన్ని డీఐజీ రవివర్మ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్ రెడ్డి తదితరులు పరిశీలించారు. అనంతరం డీఐజీ విలేకరులతో మాట్లాడుతూ... ఈ సంఘటనపై ఇద్దరు కానిస్టేబుళ్లను సాక్షులుగా విచారించామని తెలిపారు. చంద్రయ్య గత కొద్దిరోజులుగా డిప్రెషన్‌లో ఉన్నారని, తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోందన్నారు. అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని డీఐజీ తెలిపారు.



ప్రతి మహిళకు బతుకమ్మ పండుగా చీర

వరంగల్‌రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళలకు బతుకమ్మ పండుగా చీరను అందించనున్నట్లు రాష్ట్ర సివిల్ సప్లై ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో విలేకరుల సమావేశం ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఆధారంగా కోటి నాలుగు లక్షల 57 వేల ఆరు వందల మంది మహిళలకు చీరలను అందిస్తున్నట్లు తెలిపారు.

టెక్స్‌టైల్ వారిచే పంపిణీ చేసే చీరలను రేషన్ షాపుల ద్వారా సెప్టెంబర్ మాసంలో 18,19,20 తేదీలలో అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతాయని వరంగల్ రూరల్ జిల్లాలో రెండు లక్షల 59 ఏల ఏడు వందల ముప్పై మూడు చీరలను అందిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండి రేషన్ షాపులో పేరులేని వారికి కూడా వయస్సుతో కూడిన ఐడి కార్డులు ఉంటే అందిస్తామని వివరిం చారు. నర్సంపేట మండలానికి 26 వేల ఐదు చీరలు, చెన్నారావుపేట మండ లానికి 14 వేల 8 వందల ముప్పైమూడు, దుగ్గొండి మండలానికి 16 వేల ఆరు వందల తొంబైయేడు, ఖానాపురం మండలానికి 11 వేల ఆరు వందల యాభైఆరు, నల్లబెల్లి మండలానికి 13 వేల 543, నెకొక్కండ మండలానికి 18 వేల 7 వందల యాబై మూడు చీరలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫుడ్ కమీషన్ మెంబర్ బానోత్ సంగూలాల్, మునిగాల వెంకట్ రెడ్డి, నాయిని నర్సయ్య, మండల శ్రీనివాస్, మచ్చిక నర్సయ్య, లెక్కల విద్యా సాగర్‌రెడ్డి, జ్ఞాన్‌సాగర్, వెంకటేశ్వర్లు, దార్ల రమాదేవి, సాంబయ్య, సుదర్శన్, రాణాప్రతాప్‌రెడ్డి, యాకూబ్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడకు చంద్రబాబు చేసిందిి ఏమీ లేదు

సీఎంపై వైసీపీ సీనియర్ నేత ధర్మాన విమర్శ

కాకినాడ, మేజర్‌న్యూస్: చంద్రబాబు సర్కార్ మూడున్నరేళ్లలో కాకినాడకు చేసిందేమీ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. 70 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఏ ప్రభుత్వమూ విడుదల చేయని విధంగా చంద్రబాబు సర్కార్ మూడున్నరేళ్లలో 15వందల రహస్య జీఓలను విడుదల చేసిందని ఆయన ధ్వజమెత్తారు. అయిదేళ్ల పాలనలో నాలుగు లేదా ఐదు జీఓలను కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ప్రభుత్వాలు విడుదల చేస్తాయని అన్నారు. కానీ చంద్రబాబు సర్కార్ 15వందల రహస్య జీఓలు విడుదల చేయడం వెనుక ఆంతర్యమేంటని ధర్మాన నిలదీశారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ "మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నో హామీలు ఇచ్చారు. పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కాకినాడకు వర్సి టీ తీసుకొస్తామన్నారు ఆ హామీ ఏమైంది?. ప్రజాస్వామ్య విలువలకు చంద్ర బాబు తూట్లు పొడుస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థలకు ప్రభుత్వం గౌరవం ఇవ్వ దం లేదు. స్పీకర్ వ్యవస్థ అపఖ్యాతి పాలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఇప్పటివరకూ చర్యలు లేవు. శివరామకృష్ణ కమిటీ వద్దన్న అంశాలనే అమలు చేశారు. ప్రజా సంఘాలు, మేధావులు, పౌరుల అభిప్రాయాలను తీసుకోలేదు. రాజధాని వ్యవహారం చంద్రబాబు కుటుంబ వ్యవహారమా?. టీడీపీ ప్రభుత్వం ఏడాదిన్నర మాత్రమే ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం. కాకినాడ వాసుల చిరకాల కోరికలను వైసీపీ నెరవేరుస్తుంది." అని హామీ ఇచ్చారు. టీడీపీని మిత్రపక్షమైన ఎన్డీయే నమ్మడం లేదని, అందుకే చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ధర్మాన అన్నారు. కేంద్రంతో బాబుకు ఉన్న సంబంధాలు చెడిపోయాయన్నారు. కాకినాడ పెద్ద నాయకులు పుట్టిన ప్రాంతమని, ఇక్కడ మేధావులు ఉన్నారని, చంద్రబాబు నైజాన్ని గుర్తించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు.



అభివృద్ధికి ఓటెయ్యండి

- అరాచక రాజకీయాలకు మద్దతివ్వకండి
- మునిసిపల్ ప్రచార కార్యక్రమంలో చంద్రబాబు పిలుపు
- కాకినాడను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని హామీ



కాకినాడ,సూర్యప్రతినిధి: రౌడీయిజాన్ని తిప్పికొట్టి అభివృద్ధికి ఓటెయ్యాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు పిలుపు నిచ్చారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో బాగంగా జరిగిన రోడ్‌షోలు, బహిరంగసభల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ప్రతి పక్షపార్టీ అరాచకాలను ఆయన తూర్పరపట్టారు. నంద్యాల ఎన్నికల్లో తన ను రోడ్డుపై కాల్చమని, బట్టలూడదీసి తరమాలని, ఉరితీయాలని పిలుపు నిచ్చిన వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఉదహరించారు. అలాగే ఆ పార్టీ లో ఉన్న కాకినాడ నాయకులు చేపట్టిన భూకబ్జాలను ప్రజలకు ఆయన గుర్తుచేసారు. టిడిపి అంటే ఒక భరోసా, ప్రశాంతత, ఆస్తులకు, ప్రాణా లకు రక్షణ అని, అదే వైఎస్ఆర్‌సిపి అంటే అరాచకమని ఆయన తెలియ జేసారు. అరాచక రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాలని ఆయన కోరారు. స్థానికనాగమల్లితోట జంక్షన్ వద్ద జరిగిన సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 39సంవత్సరాలుగా నీతి నిజాయితీలతో బ్రతుకుతున్న తాను చేసే అబివృద్ధితో ఎవ్వరూ పోటీపడలేరని ఆయన పేర్కొన్నారు ఓడిపోయే పార్టీ వైఎస్ఆర్‌సిపి అని దానికి ఓట్లేస్తే మురిగిపోయినట్లే అని ఆయన పేర్కొన్నారు. నంద్యాలలో ప్రజలు అభివృద్ధికి ఓట్లేసారని, కాకినాడలో కూడా తమపార్టీ అభివృద్ధిని చూసే ఓటేయమని కోరుతున్నామని చంద్రబాబునాయుడు పేర్కొ న్నారు. కాకినాడకు లాజిస్టిక్‌యూనివర్సిటీ వస్తుందని,బకింగ్‌హోమ్ కెనాల్ మార్గాన్ని పునరుద్దరించి కాకినాడ-పుదుచ్చేరి రవాణావ్యవస్థను మెరుగుపరు స్తామని ఆయన వివరించారు. కాకినాడకు మరోపోర్టు రానుందని, విశాఖ పట్నం నుండి కాకినాడకు ఒక ప్రత్యేక రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. మేనిపెస్టోలో పెట్టని వైఎస్ఆర్‌సిపి కాపులగురించి మాట్లాడేది?

కాంగ్రెస్ పార్టీ తన మేనిపెస్టోలో 2009లో పెట్టినప్పటికీ కాపులకు న్యాయం చేయలేకపోయిందని, అయితే వైఎస్ఆర్‌సిపి 2014 ఎన్నికల్లో తన మేనిపెస్టోలో పెట్టలేదని,ఇటీవల జరిగిన ప్లీనరీలో కూడా ఈ అంశాన్ని చర్చించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే ఇక్కడ పదేపదే ఈ నాయకులు ఇక్కడ ఉన్న కొందరు నాయకులతో కలిసి కాపుల కోసం మాట్లాడుతుంటారన్నారు. మంజునాధ కమీషన్ నివేదికను త్వరలో రప్పించి, బి.సిలకు అన్యాయం జరగకుండా కాపు లను బి.సి.ల్లో చేర్చాలని కోరుతూ కేంద్రానికి ఈ ప్రభుత్వం పంపుతుందన్న విషయాన్ని ఆయన తెలియజేసారు.

ప్రతిఒక్కరికీ ఇల్లు కట్టి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయం

కాకినాడ నగరంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు కట్టి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 26 లక్షల ఇళ్ళు పేదలకు కట్టాలని నిర్ణయిస్తే దానిలో 5 లక్షల 38వేల ఇళ్ళు మంజూరు చేయ డం ద్వారా కేంద్రపట్టణాభివృద్ధి శాఖామంత్రిగా పనిచేసిన ఎం.వెంకయ్యనాయ్డు 25శాతాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన విషయాన్ని ఈసందర్భంగా ఆయన తెలియజేసారు.అన్ని డివిజన్లను అభివృద్ధి చేసి కాకినాడ ను ఒక ఆదర్శనగరం గా తయారు చేస్తామని, అవసరమైతే ఎన్నికల అనంతరం మరోసారి కాకినాడ వస్తానని చంద్రబాబు నాయుడు తెలియజేసారు.

టిడిపి, బిజెపి అభ్యర్థులను నగరపాలకసంస్థ ఎన్నికల్లో గెలిపించి అభివృద్ధిలో చోటు కల్పించాలని ఆయన కోరారు. బిడ్డ పుట్టినప్పటి నుండి మనిషి చనిపోయే వరకూ ప్రజలను అన్నిరకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసుకుందన్నారు. మురుగు లేకుండా రహదార్లను నిర్మిస్తామని, వీధి లైట్లు వెలిగిస్తామని, టిడిపి గెలిస్తేనే కాకినాడ ఆదర్శనగరంగా అభివృద్ధి చెందు తుందన్నారు. పండుగల్లో ప్రజలను ఆదరిస్తున్నామని, సంక్షేమంతోపాటు మరో ప్రక్క అభివృద్ధికి అనేక కార్యక్రమాలను టిడిపి చేపడుతుందని చంద్రబాబు నాయుడు తెలియజేసారు. నంద్యాలను పులివెందులగా మారుస్తామంటే అక్కడ ప్రజలు నంద్యాలను అలాగే కొనసాగించమని కోరుతూ అభివృద్ధికి ఓట్లేసార న్నారు. కాకినాడలోనూ అదే స్ఫూర్తితో ప్రజలు అభివృద్ధికి ఓట్లేయాలని చంద్ర బాబు నాయుడు కోరారు. చంద్రబాబునాయుడు వెంట మున్సిపల్ శాఖామంత్రి పి.నారాయణ, కార్మికశాఖమంత్రి పితాని సత్యనారాయణ కాకినాడ పార్లమెంట సభ్యులు తోటనరసింహం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణమూర్తి, కాకినాడ ఎమ్మెల్యే వనమాడివెంకటేశ్వరరావులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో పోటీ చేసే టిడిపి, బిజెపి అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి వారికి ఓట్లేసి గెలిపించాలని కోరారు.

వెంకయ్యనాయుడు రోడ్‌షోలో అపశ్రుతి



విజయవాడ, సూర్య బ్యూరో : ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాష్ట్రానికి రాక సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. శనివారం గన్నవరం విమానాశ్రయం నుంచి ఓపెన్‌టాప్ జీపులో ర్యాలీ గా బయల్దేరిన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దారిపొడవునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముం దు కెళుతున్నారు. ఈ క్రమంలో భద్రతా చర్యల్లో భాగంగా ఈ ర్యాలీని పైనుంచి డ్రోన్ కెమెరాతో పోలీసులు చిత్రీకరిస్తున్నారు. ఏలూరు రోడ్డులోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపానికి ర్యాలీ చేరుకోగానే రహదారి పక్కన ఉన్న చెట్టు కొమ్మల్లో డ్రోన్ కెమెరా చిక్కుకుంది. దీన్ని తప్పించేందుకు ఆపరేటర్లు ప్రయత్నాలు చేస్తుండగానే వెంకయ్య ప్రయాణిస్తున్న వాహనం సమీపించింది. అదే సమ యంలో పైనుంచి ఒక్కసారిగా డ్రోన్ కుప్పకూలింది. వెంకయ్య నాయుడుకు అతి సమీపంలోనే డ్రోన్ పడిపోయింది. దీంతో ప్రముఖులకు తృటిలో ప్రమా దం తప్పింది. ఘటనతో డ్రోన్ పాక్షికంగా దెబ్బతినడంతో మరో పరికరాన్ని తెప్పించి చిత్రీకరించారు. వూహించని పరిణామంతో భద్రతా అధికా రులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు.


సమస్త మానవాళికి
శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించా



నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ప్రపంచ మానవాళికి శ్రీవారి ఆశీస్సు లు అందించాలని ప్రార్థించినట్టు నేపా ల్ దేశ ప్రధానమంత్రి షేర్ బహదూర్ దేవ్‌బా ఉద్ఘాటించారు. నేపాల్ ప్రధాని శనివారం తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. స్వామి వారి దర్శనానం తరం ఆలయం వెలుపల నేపాల్‌దేశ ప్రధానమంత్రి షేర్ బహదూర్ దేవ్‌బా మీడియాతో మాట్లాడుతూ నేపాల్, భారతదేశాల మధ్య సాంస్క ృతికంగా, భౌగోళికంగా విడదీయరాని సంబంధం ఉందన్నారు. శ్రీవారిని దర్శించు కోవడం సంతోష కరమని తెలిపారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న నేపాల్‌దేశ ప్రధానికి టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జెఇఓ కె. ఎస్. శ్రీనివాసరాజు, అర్చకులు బృందం కలిసి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం టిటిడి ఇఓ, జెఇఓ కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని ప్రధానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు కాల్వ శ్రీనివాసులు, కలెక్టర్ పి.ఎస్. ప్రద్యుమ్న, టిటిడి సివిఎస్ఓ ఆకె రవికృష్ణ, శ్రీవారి ఆలయ డిప్యూటి ఇఓ కోదండరామారావు, రిసెప్షన్ డెప్యూటి ఇఓ హరీంద్రనాథ్, ఇతర అధికార ప్రముఖులు పాల్గొన్నారు.

కాకినాడలో రఘువీరారెడ్డి ప్రచారం



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కార్పొరేషన్ పర్యటన షెడ్యూలు ఖరా రైంది. రఘువీరారెడ్డి నేడు నగరంలో కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. ఈ మేరకు ఏపిసిసి రాష్ట్ర కార్యా లయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

నంద్యాల ఎన్నికల ఓట్ల లెక్కింపును వాయిదా వేయాలి

నంద్యాల ఎన్నికల ఓట్ల లెక్కింపును వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్ ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)ని డిమాండ్ గ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 29వ తేదీన జరిగే కాకినాడ మున్సిపల్ ఎన్నికలపై నంద్యాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రభావితం కాకుండా ఎన్నికల సంఘం వెంటనే స్పందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం (సీఈవో) చొరవ తీసుకుని ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)ని కోరాలన్నారు.

ప్రతి రైతుకు నెలకు రూ.10 వేలు కరువు పింఛన్ ఇవ్వాలి

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్నందున తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, ప్రతి రైతుకు నెలకు రూ.10 వేలు కరువు పింఛన్‌గా ఇవ్వాలని కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు డిమాండ్ గ చేస్తూ ప్రకటన విడుదల చేశారు.

హరితాంధ్రప్రదేశ్ చంద్రన్న లక్ష్యం

- ప్రభుత్వ లక్ష్యాలు అందిపుచ్చుకోవాలి
- 'వనం-మనం' ఉద్యమంలా చేపట్టాలి
- 'వనం-మనం'లో 25 కోట్ల మొక్కలు నాటే దిశగా సన్నాహాలు
- 'ప్రకృతి పిలుస్తోంది'లో మంత్రి శిద్ధా రాఘవరావు



రాజమండ్రి, మేజర్‌న్యూస్ : హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'వనం-మనం' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర పర్యావరణ, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవ రావు అన్నారు. రాజమండ్రిలో నేటి ఉదయం దివాస్ చెరువులో గల నందన వనం రిజర్వు ఫారెస్ట్‌లో మొక్కలు నాటిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ నిర్వహిస్తున్న 'ప్రకృతి పిలుస్తోంది' కార్యక్రమానికి హాజరైన విద్యార్థినుల చేత ప్రతిజ చేయించిన అనంతరం, మంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వల్ల అంతరించిపోతున్న అడవులను పునరుదీ ధకరించి, అడవుల వైశాల్యాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తితో చెట్లు నాటి, పచ్చదనం పెంపొందించే కార్యక్ర మానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లా ఓబుల నాయుడు పాలెంలో జూలై 1న శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జూలై 1 నుంచి నవంబరు 4 వరకు జరిగే ఈ కార్యక్రమంలో రూ. 25 కోట్లు మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 23 శాతం ఉన్న గ్రీన్ కవర్‌ను 2029 నాటికి 50 శాతానికి పెంచడానికి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని తెలిపారు. రహదారుల కిరు వైపులా, ఖాళీ స్థలాల్లో, స్కూళ్లు, పార్కులు మరియు ప్రభుత్వ కార్యక్రమాల్లో విస్తృతంగా చెట్లను నాటవల్సిందిగా అధికారులను ఆదేశిం చారు. రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజలు వనం-మనం కార్యక్రమంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెట్లను నాటడంతో పాటుగా వాటి సంరక్షణను కూడా బాధ్యతగా తీసుకోవాలన్నారు. చెట్లు నాటే కార్యక్రమాన్ని విద్యార్థులు ఒక సాజాజిక బాధ్యతగా గుర్తెరిగి, ప్రజలను కూడా చైతన్యపరచాల్సిందిగా మంత్రి పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు క్రియా శీలంగా వ్యవహరించి ప్రజలను బాధ్యులను చేయడమే కాకుండా ప్రచార మాధ్యమాల ద్వారా ఈ వనం-మనం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించివల్సిందిగా మంత్రి అధి కారులను ఆదేశించారు. ఎంతో ఉత్సాహభరితంగా, ఆహ్లోదకరంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా మంత్రి మొక్కలు పంపిణీ చేశారు. నందవనం సోషల్ ఫారెస్ట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ డీఎఫ్‌వో నందిని సలారియా (టెరిటోరియల్), డిఎఫ్ఓ సోషల్ ఫారెస్ట్రీ (కాకినాడ) ప్రసూన, డిఎఫ్‌వై వైల్డ్ లైఫ్ రాజమండ్రి, రీజనల్ మేనేజరు ఏపిఎఫ్‌డిసి భరత్ కుమార్, డిఎఫ్‌వో చింతూరు అటవీ శాఖకు చెందిన ఇతర ఉన్నతాదికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయ పోస్టర్లు ఆవిష్కరణ



తిరుపతి : తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయ పవిత్రోత్సవాల గోడపత్రికలను టిటిడి తిరుపతి జెఇఓ పోల భాస్కర్ ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోగల జెఇఓ కార్యాల యంలో శనివారం జరిగిన ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి జెఇఓ మాట్లా డుతూ సెప్టెంబర్ 1 నుంచి 3వ తేది వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయని, ఈ నెల 31వ తేదిన అంకురార్పణ నిర్వహిస్తారని తెలిపారు. సెప్టెంబరు 1న పవిత్ర ప్రతిష్ఠ, 2న మూలవర్లకు, ఉత్సవర్లకు, విమాన ప్రాకారానికి, ధ్వజస్తంభానికి, మాడ వీధుల్లోని శ్రీమఠం ఆంజనేయ స్వామి వారికి పవిత్రాలు సమర్పణ ఉంటుందని వివరించారు. సెప్టెం బర్ 3న పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయని, ఈ మూడు రోజులపాటు ఉదయం స్నపన తిరుమంజనం ఉంటుందని తెలియజేశారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500 టికెట్ కొనుగోలు చేసి ఈ పవిత్రోత్సవాలు ఆర్జిత సేవలో పాల్గొనవచ్చని, గృహ స్తులకు ఒక పవిత్ర ప్రసాదంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిటిడి స్థానికాలయాల డిప్యూటి ఇఓ వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో ఉప రాష్ట్రపతికి ఘనస్వాగతం



విజయవాడ, సూర్య బ్యూరో : భారత ఉపరాష్ట్రపతిగా పదవీబాధ్యతలు స్వీకరించి కృష్ణా, గుంటూరు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ విజయవాడ నగరాన్ని చేరుకున్న ముప్పవరపు వెంకయ్య నాయుడు పర్యటన సందర్భంగా గన్నవరం విమానాశ్రయం నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు పూలు జల్లుతూ, జాతీయ జెండాలు చేతబూని శనివారం ఆత్మీయ స్వాగత ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. గన్నవరం విమానాశ్ర యంలో ఉమ్మడి రాష్ట్రాల గవర్నరు ఇ.ఎస్.ఎల్. నరశింహన్, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్ కుమార్, కేంద్ర మంత్రులు అశోకగజపతిరాజు, సుజనాచౌదరి, శాసనసభ స్పీకరు కోడెల శివప్రసాద్, డిజిపి ఎన్.సాంబశివరావు, రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనందబాబు, పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, గల్లా జయదేశ్; కంభంపాటి హరిబాబు, సిఎం.రమేష్, జిల్లా పరి షత్ చైర్‌పర్సన్ గద్దే అనూరాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, నగర పోలీసు కమీషనర్ గౌతం సవాంగ్, పర్యాటశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ ఎన్.శ్రీకాంత్, జిఏడి సెక్రటరీ అశోక్‌లు తదితరులు స్వాగతం పలికినవారిలో పాల్గొన్నారు. భారీగా విద్యార్థినీ, విద్యార్థులు, కళాకారులు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు జనసందోహం ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. గన్నవరం నుండి 23 కిలోమీటర్ల పొడవు గల జాతీయ రహదారి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకు న్నారు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం. జిల్లాలో సుమారు లక్షమందికి పైగా ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, స్వయసహాయ సంఘాల మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛందంగా స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ బృందాలు వివిధ రకాల వేషధారణలతో వందలాది మంది కళాకారులు నృత్యాలతో, విన్యాసాలతో ప్రదర్శన చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఉప రాష్ట్రపతి కాన్వాయి విమానాశ్రయం నుండి బయలుదేరినది మొదలు ప్రకాశం బ్యారేజ్ వరకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ డ్రోన్ కెమేరాలతో పర్యవేక్షించారు. ఉప రాష్ట్రపతి ఓపెన్ టాప్ వాహనంలో రాష్ట్ర గవర్నరు నరశింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వున్నారు. అనంతరం ఉప రాష్ట్రపతి వెలగపూడిలో నిర్వ హించిన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లాలో భారీ వర్షాలకు అవకాశం వున్నదని వాతావరణ శాఖ తెలిపినప్పటికీ ఉప రాష్ట్రపతి పర్యటనా, ద్యాతం వరుణుడు కరుణతో విజయవంతమైంది.

ప్రతిపక్ష నేతను ఆహ్వానించే విధానం ఇదేనా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడి పౌర సన్మానానికి ఏపీ సర్కార్ ప్రతిపక్షాన్ని ఆహ్వానించిన తీరుపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సన్మానానికి ముందు రోజు సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానిస్తూ మెయిల్‌లో ఆహ్వానం పంపండంపై తమ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఒక్కరోజు ముందు నామ మాత్రంగా మెయిల్ ద్వార ఆహ్వా నం పంపండం అంటే ఉప రాష్ట్రపతి సన్మానానికి ప్రతిపక్షనేతను ఆహ్వానించ కూడదన్న ఉద్దేశంతో, ఆయన్ని దూరంగా ఉంచాలన్న యోచనతోనే టీడీపీ సర్కార్ అలా చేసిందని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై వైసీపీ సీనియర్ నేతలు విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తదితర సీనియర్ నేతలు చర్చించుకొన్నట్లు సమాచారం. నిజంగా ఉప రాష్ట్రపతి సన్మాన కార్యక్రమానికి ప్రతిపక్ష నేత జగన్‌ను ఆహ్వానించే ఉద్దేశం టీడీపీ సర్కార్‌కు ఉండివుంటే నేరుగా ఈ విషయాన్ని సీఎం గానీ ,ఆయన మంత్రివర్గ సహ చరులుగానీ స్వయంగా వెల్లడించేశారని వారు అభిప్రాయపడ్డారు. అలా కాకుండా కేవలం ఒక్కరోజు ముందు సాయంత్రం ఈమెయిల్‌లో ఆహ్వానం పంపడం అంటే ఈ కార్యక్రమానికి మీరు రావాల్సిన అవసరంలేదని టీడీపీ సర్కార్ సంకేతం పంపిందని వారు చర్చించుకొన్నట్లు తెలిసింది. తమ అధినేత వ్యక్తిగతంగా హాజరుకా లేకపో యినా ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడి అభ్యర్థిత్వాన్ని తమ అధినేత బలపర్చడంతోపాటు పలు సందర్భాలలో ఆయనకు బాసటగా నిలిచారని ఈ పార్టీ నేతలు అభిప్రాయపడినట్లు తెలిసింది.

నేనెప్పటికీ మరువలేను : వెంకయ్యనాయుడు



గుంటూరు, సూర్యప్రతినిధి : భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు కు వెలగపూడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వేద పండితుల ఆశీర్వచనాల నడుమ పౌర సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్ర ల గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు అశోక్ గణపతిరాజు, వై. సుజనా చౌదరి, రాష్ట్ర శాసనసభా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డిజిపి తదితరులు హాజరైయ్యారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు : ఈరోజు ప్రజలు చూపిన ప్రేమ, అభిమానంతో నాకు పలికిన స్వాగతం నెనెప్పటికీ మరువలేను. విద్యార్థి దశలో చేసిన ఉద్యమాలు, సభలు సభాముఖంగా ఈ సందర్భంగా ఆయనగుర్తు చేసు కున్నారు. ఈ సన్మానం నా బాధ్యతను గుర్తు చేస్తుంది.భారత ఉప రాష్ట్రపతిగా నా బాధ్యతను నిస్వార్థంగా రాజకీయాలకు అతీతంగా నిర్వర్తిస్తానని సభా ముఖంగా తెలియజేస్తున్నానన్నారు.రాజకీయాల నుంచి విశ్రమించానేమో గాని,కర్తవ్య నిర్వహణలో అలసిపోలేదని వెంకయ్య నాయుడు అన్నారు.చేపట్టి ప్రతి పదవి నా సొంత పనిగా భావించి స్వీకరిస్తాను. సాంఘీక వివక్షత లేని దేశం రావాలి,ప్రజలకు మేలు చేసే విధంగా పార్లమెంట్,అసెంబ్లీలు పనిచేయా లని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి పట్టణ గహ నిర్మాణ పథకంలో భాగంగా 2 లక్షల 25వేల ఇళ్ళ నిర్మాణానికి వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు.

గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ : ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అటువంటి ఆత్మీయత, ప్రేమాభిమానాలు, ప్రజాదరణ పొందినటువంటి వ్యక్తి అని క్రమ శిక్షణకు మారు పేరు ముప్ప వరపు వెంకయ్య నాయుడు అని ఉభయ రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ అన్నారు.

సీఎం నారా చంద్రబాబునాయుడు : ఇది ఒక అరుదైన అవకాశం. నవ్యాంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి 40ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన రాజీలేని వ్యక్తిత్వం, రాజకీయవేత్త వెంకయ్యనాయుడని రాజకీయ జీవితంలో నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తని,తన మేధా సంపత్తితో ప్రజా సమస్యలపై గళమెత్తిన వ్యక్తి బహుభాషా సంపన్నులు వెంకయ్య నాయుడని సీఎం చంద్రబాబు అన్నారు.ఆయన నేతత్వంలో రాష్ట్రానికి మూడు స్మార్ట్ సిటీలు వచ్చాయని, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పట్టణ గహ నిర్మాణ పథకం క్రింద 26లక్షల ఇళ్ళను మంజూరు చేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 5.29ఇళ్ళ మంజూరుకు చొరవ చూపారని అన్నారు.రాష్ట్రంపై ఎనలేని అభిమానంతో పట్టణ గహ నిర్మాణ పథకం క్రింద రాష్ట్రానికి అధిక మొత్తంలో ఇళ్ళు మంజూరు చేయించి ప్రత్యేక అభిమానం చూపారని చంద్రబాబు అన్నారు.అర్బన్ డెవలప్‌మెంట్‌లో ఆయన చేసిన సేవలు ఒక ప్రత్యేక స్థానాన్ని పొందాయనడంలో సందేహం లేదు.ఆయన ఏస్థానంలో ఉంటే ఆ స్థానానికే వన్నె తెస్తారని అన్నారు. తామిద్దరు 1976లోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యామని,మొదటి సారి ఎన్నికైనప్పటి నుంచే ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి యం.వెంకయ్య నాయుడని కొనియాడారు.సమైక్యాంధ్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ తరవున నిలబడిన ఏకైక వ్యక్తి నాయుడని అన్నారు. తెలుగులో ఏ విధంగా మాట్లాడతారో హిందీలోను,ఆంగ్లంలోను అదేస్థాయిలో అనర్గళంగా మాట్లాడ గలిగిన వ్యక్తిఅని,స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా ఎన్నొ సేవలందిస్తున్నారని,తెలుగు గడ్డపై వుట్టిన వ్యక్తికి అమరావతిలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని, తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి వెంకయ్య నాయు డని సీఎం అన్నారు.


కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు

ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా నిర్మించబడుతున్న రాజధాని నగర ప్రాంతమైన అమరావతి వెలగపూడిలో వెంకయ్య నాయుడుని సన్మానించుకోవడం చాలా సంతోషించ వలసిన అంశమని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విడదీపినపడు మన రాష్ట్రానికి అండగా నిలబడి మనలో మనోధైర్యాన్ని నింపిన వ్యక్తి వెంకయ్య నాయుడని వారికి పౌర సన్మానం ఇక్కడ చేయడం సముచితం గా భావిస్తున్నామని అన్నారు.

కేంద్ర మంత్రి సుజనా చౌదరి : క్రమశిక్షణకు మారుపేరని, రాజకీయ, సామాజిక రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న వ్యక్తి. బహుముఖ ప్రజ్ఞాశాలి వెంకయ్య నాయుడు అని సుజనా చౌదరి అన్నారు. పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంతమంది రాష్ట్ర పతులుగా, ఉప రాష్ట్రపతులుగా పదవులు అలంకరించినా మీను ఉప రాష్ట్రపతిగా పదవిని అలంకరిస్తే యావత్ తెలుగుజాతి గర్వంతో పొంగిపోయిందన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ రాష్ట్ర శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు రూపొందించిన "స్వచ్ఛమేవ జయతే" పుస్తకాన్ని భారత ఉప రాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్వచ్ఛభారత్ అమలుచేస్తున్న విధానం గురించి సీనియర్ పాత్రికేయులు డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు వివరిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ స్వాగతోపాన్యాం చేయగా, పొలిటికల్ సెక్రటరీ ఎన్. శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు.



విహారి





ఆనందాల పాలకోవా గోవా

సముద్ర తీరాలు, కొబ్బరి చెట్లు... గోవా అనగానే సాధారణంగా కళ్లముందు కదలాడే దృశ్యాలు ఇవే! గోవాలో అంతకుమించిన ఆకర్షణలు చాలానే ఉన్నాయి. హిస్టారికల్ సైట్స్‌తోపాటు ఎడ్వెంచర్ రైడ్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్స్... ఇలా చెప్పుకుంటూ పోతే గోవాలో ఎంజాయ్‌మెంట్స్‌కు కొదవే లేదు.

ఫెస్టివల్స్.. ఫీస్ట్స్..

ఇండియాలో మరెక్కడా కనిపించని రీతిలో గోవా కార్నివాల్ జరుగుతుంది. పురాతన రోమ్, గ్రీస్ కాలంలో కనిపించిన సంతోషపు పండుగలలో ఒకటిగా కనిపించే ఈ కార్నివాల్ గోవాలోని స్పానిష్, పోర్చుగీస్ కాలనీల్లో మరింత సందడిగా కనిపిస్తుంది. ఈ కార్నివాల్‌ను మినహాయిస్తే గోవాలో సంవత్సరమంతా ఏదో ఒక ఫెస్ట్, ఫీస్ట్‌లు జరుగుతూనే ఉంటాయి. మాన్‌సూన్‌లో వచ్చే టౌక్సీచెమ్ ఫెస్ట్, చికాల్‌కలో, పటోల్లెచెమ్, బోండెరామ్, శాన్‌గాడ్, పాన్‌శాచెమ్, సావ్‌జోవో.. ఇలా ఎన్నో



> **గోవాకు కనెక్టివిటీ బాగుందనే చెప్పాలి. నగరం నుంచి రోడ్డు, రైలు, ఎయిర్ కనెక్టివిటీ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు. హైదరాబాద్ నుంచి డబోలిమ్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రతి రోజూ స్పైస్‌జెట్, ట్రూజెట్ లాంటివి రోజూ విమానాలు నడువుతున్నాయి.**

ఫెస్ట్‌లు మాన్‌సూన్‌లో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. గ్రామీణ సంస్కృతిలో భాగమైన ఫెస్ట్‌లు కొన్నైతే, పోర్చుగీస్ ట్రెడిషన్స్‌వి మరికొన్ని. ఈ ఫెస్ట్‌లను పరిశీలిస్తే..

సావ్‌జోవో: .....

గోవన్స్‌కు వినూత్నమైన ఫెస్టివల్ సావ్‌జోవో. మాన్‌సూన్‌లో జరిగే అతిపెద్ద ఫెస్ట్‌లలో ఇది ఒకటి. పనాజీకి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోని సియోలిమ్‌లో ఈ ఫెస్ట్ జరుగుతుంది. క్రిస్టియానిటీలో ఈ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఫైర్ బ్రాండ్ ప్రొఫెట్ సెయింట్ జాన్‌కు నివాళిగా ఇది చేస్తారు. దాదాపు 150 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వర్షాకాలారంభంలో చేసే ఈ ఫెస్ట్ కలర్‌ఫుల్‌గా ఉంటుంది.

పోన్సాచెమ్ ఫెస్ట్:.....

జాక్‌ఫ్రూట్ ఫెస్ట్‌గా కూడా దీన్ని గోవన్స్ చెబుతారు. సావ్‌జోవోలో భాగంగా దీన్ని చేస్తారు. పనాజీకి 9 కిలోమీటర్ల దూరంలోని సాకొర్రో దగ్గర ఈ ఫెస్ట్ చేస్తారు. ఇక్కడే ఆగస్టు 15న పటోల్లెచామ్ ఫెస్ట్ చేస్తారు. పసువు ఆకులో బెల్లం, బియ్యం కలిపి చేసే స్వీట్ పేరు పటాల్లియె. గ్రామస్థులు ఈ స్వీటును ఫెస్ట్‌కు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పంచడం కనిపిస్తుంది.

శాన్‌గాడ్: ...

సెయింట్ పీటర్‌కు విందు సమర్పించడం ఈ ఫెస్ట్‌లో ప్రత్యేకత. గోవాలోని స్థానిక ఫిషింగ్ కమ్యూనిటీ ఈ ఫెస్ట్ చేస్తుంది. ఈ ఫెస్ట్‌లో విశేషమేమిటంటే.. బోట్లను ఒకదానిపక్కన మరోటి చేర్చి స్టేజ్‌గా మార్చడంతో పాటుగా ఆ స్టేజ్‌పై చర్చి, చాపెల్స్ నమూనాలను నిర్మించి ఫెస్ట్ చేయడం. గోవాలో ప్రతి చోటా ఈ ఫెస్ట్ మాన్‌సూన్‌లో చేస్తారు.

చికాల్‌కలో: .....

గోవాలో అత్యంత ఆనందంగా జరువుకునే బురద పండుగ ఇది. మరో విధంగా చెప్పాలంటే మడ్ ఫెస్ట్. ప్రతి సంవత్సరం ఆషాడ ఏకాదశి రోజున మార్సెల్ ప్రాంత ప్రజలు సంప్రదా యంగా జరువుకునే పండుగ. పనాజీకు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి జులై చివరి వారంలో గోవా చుట్టుపక్కల ప్రాంతాల వాసులందరూ గుమికూడతారిక్కడ.

వైట్ వాటర్ ర్యాప్టింగ్....

గోవా పర్యాటక శాఖ ఎడ్వెంచర్ టూర్స్ ఎన్నో అందిస్తుంది. అందులో ఒకటి ఈ వైట్‌వాటర్ ర్యాఫ్టింగ్. మాదే నదిలో జరిగే ఈ ర్యాఫ్టింగ్ ఒకేసారి ప్రకృతి అందాలను, నదీ సోయగాలను, పక్షుల కిలకిలరావాలు ఆస్వాదించే అవకాశమే కాదు.. గగుర్పాటు కలిగించే అనుభవాలనూ అందిస్తుంది. మాదే వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జరిగే ఈ ర్యాఫ్టింగ్, వెస్ట్రన్‌ఘాట్స్ అందాలనూ ఆస్వాదించే అవకాశం కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం జులై-అక్టోబర్ మధ్య కాలంలో ఈ ర్యాఫ్టింగ్ చేస్తారు. పనాజీ నుంచి వైట్ వాటర్ ర్యాఫ్టింగ్ స్టార్టింగ్ పాయింట్ వాల్‌పోయ్

పట్టణానికి వెళ్లటానికి ట్యాక్సీలు అందుబాటులో ఉంటాయి. వైట్ వాటర్ ర్యాఫ్టింగ్ వాల్‌పోయ్ నుంచి సత్తారీకు జరుగుతుంది.

వాటర్‌లో అద్భుతం......

దేశంలో మొట్టమొదటిసారిగా యాంఫీబియస్ వాహనాన్ని కేంద్రప్రభుత్వ అనుమతితో నడువుతున్న మొదటి రాష్ట్రం గోవా. నీటిలోనూ, రోడ్డు మీద ప్రయాణించే ఉభయచర వాహనం ఇది. బ్యాక్‌వాటర్స్, క్రోకడైల్ దండీస్, బర్డ్ వాచింగ్ ట్రిప్స్ లాంటివి వీటి ద్వారా చూపే ప్రయత్నం చేస్తోంది గోవా పర్యాటక శాఖ. ప్రస్తుతానికి ఆరు యాంఫీబియస్ వాహనాలను అందుబాటులో ఉంచింది. ఎంచుకున్న ప్రయాణం అనుసరించి దీనికి టారిఫ్‌లు



ప్రత్యేకంగా ఉంటాయి.

హెలీ జాయ్ రైడ్:........

లీకాప్టర్ జాయ్ రైడ్స్ ఫ్యామిలీలకు పూర్తి ఆనందం కలిగిస్తాయి. గోవాలో మారుమూల ప్రాంతాలను సైతం వీక్షించే అవకాశం ఇది కల్పించడమే కాదు.. ఫోర్ట్ అగూడ, మిరామర్ బీచ్, డోనా పౌలా, కండోలిన్ బీచ్‌లాంటి ప్రాంతాలను వీక్షించవచ్చు. 15 నిమిషాల పాటు జరిగే ఈ ప్రయాణం పూర్తిగా డీజీసీఏ అనుమతులకు లోబడి ఉంటుంది.

హౌసెస్ ఆఫ్ గోవా మ్యూజియం.....

పోర్చుగీసు, భారతీయ సంస్కృతుల మేళవింపు గోవా ఇళ్లలో సైతం కనిపిస్తుంది. గోవా గృహాల విశిష్టతను చూపడానికి ఆర్కిటెక్ట్ గోరార్డ్ డీ కున్హా దీనికి రూపకల్పన చేశారు. త్రిభుజాకారంలో నిర్మించిన ఈ మ్యూజియంలో గోవా సంస్కృతి మరీ ముఖ్యంగా ఆర్కిటెక్చర్ పరంగా వచ్చిన మార్పులను స్పష్టంగా చూపే ప్రయత్నం చేస్తారు. టోర్డా, సాల్వడార్-డో-ముండో దగ్గర ఇది ఉంది. ల్యాండ్ ఆఫ్ కలర్ అండ్ స్పైస్‌గా పేరున్న గోవా వైవిధ్యత తెలుసుకోవడమే కాదు.. గోవాలోని ప్రతి ఇంటి నేమ్ ప్లేట్‌పై నీలం, తెలువు రంగులను మాత్రమే ఎందుకు ఉపయోగిస్తున్నారు లాంటి ఆసక్తికర సందేహాలను తీర్చుకోవచ్చు. చర్చిలకు సింబాలిక్‌గా తెలువు వాడితే.. సముద్రానికి సింబాలిక్‌గా నీలం రంగును గోవన్స్ వాడుతుంటారట.

నోరూరించే గోవా చేపల కూర......

గోవాలో దర్శనీయ స్థలాలు ఎన్ని ఉన్నాయో.. అంతకు మించి ఈటరీలు కూడా ఉన్నాయి. మరీ ముఖ్యంగా గోవన్ ఫిష్ కర్రీ రుచి చూడకపోతే గోవా వెళ్లినట్లే కాదు. ర ట ౕ జ

క్లాసిక్, ఓ కో క ్య ం ు ు రో లాంటిచోట్ల అసలైన గోవన్ కర్రీ రుచులను ఆస్వాదించవచ్చు. ఓ కోక్యుయిరో రెస్టారెంట్ గురించి మరో విశేషం కూడా చెప్పాలి.. సీరియల్ కిల్లర్ చార్లెస్ శోభరాజ్ సైతం ఈ హోటల్‌లోని ఫిష్ కర్రీ ప్రేమికుడే! ఇక్కడి చేపల కూరను మైమరిచి ఆస్వాదిస్తూ అతను పోలీసులకు దొరికిపోయాడట.

ప్రయాణం చవకే!.....

గోవాకు కనెక్టివిటీ బాగుందనే చెప్పాలి. నగరం నుంచి రోడ్డు, రైలు, ఎయిర్ కనెక్టివిటీ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు. హైదరాబాద్ నుంచి డబోలిమ్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రతి రోజూ స్పైస్‌జెట్, ట్రూజెట్ లాంటివి రోజూ విమానాలు నడువుతున్నాయి. ఇక రైలు మార్గంలో అయితే వయా లోండా ద్వారా హైదరాబాద్ నుంచి గోవా చేరుకోవచ్చు. పనాజీకు హైదరాబాద్ నుంచి వాస్కో డ గామాకు నేరుగా రైలు సర్వీసలు ఉన్నాయి. ఇవేవీ వద్దనుకుంటే దాదావు 700 కిలోమీటర్ల దూరంలోని పనాజీకు ప్రతిరోజూ హైదరాబాద్ నుంచి బస్‌లు కూడా ఉన్నాయి. గోవా చేరుకున్న తరువాత ట్రావెలింగ్‌కు ఎలాంటి ఇబ్బంది పడనవసరం లేదు. ట్యాక్సీ, ఆటో, మోటార్‌సైకిల్ ట్యాక్సీ ఇలా విభిన్న మార్గాల్లో, అందుబాటు ధరల్లో ప్రయాణం ఉంటుంది. గోవాలో ట్యాక్సీలన్నింటికీ కిలోమీటరు చార్జీలు స్థిరంగా ఉంటాయి. ఇక గోవాలో చూడాల్సిన ప్రదేశాలన్నీ కూడా పనాజీ నుంచి 30-40 కిలోమీటర్ల దూరంలోనే ఉంటాయి కాబట్టి ప్రయాణం కోసం అధికంగా ఖర్చు చేయాల్సిన అవసరమూ ఉండదు. ఇక దీవార్ ఐల్యాండ్ లాంటి చోట్లకు చేరుకోవడానికి ప్రత్యేకంగా ఫెర్రీలు అందుబాటులో ఉంటాయి.





వెయ్యేళ్ళ చరిత్రకు సాక్ష్యం

కొలనుపాక


కొలనుపాక చండికాంబ సహిత సోమేశ్వరాలయానికి ఘనమైన చరిత్ర ఉంది. వీరశైవ మతాచార్యులు శ్రీశ్రీ రేణుకాచార్యుల జన్మస్థలంగా ఉన్న కొలనుపాక సోమేశ్వరాలయానికి వేయి సంవత్సరాల చరిత్ర ఉంది. సోమేశ్వర మహాలింగం నుంచి ఉద్భవించిన ఈ ఆచార్యులు వీరశైవమతాన్ని ప్రపంచానికి బోధించి లింగంలోనే ఐక్యం చెందాడని అంటారు. కొలనుపాక శివారుప్రాంతాల్లో జరిపిన తవ్వకాల్లో బయటపడ్డ శిలాశాసనాలు, దేవతా ప్రతిమల ఆధారంగా ఇక్కడి చరిత్ర మనకు తెలుస్తోంది. దక్షిణ కాశిగా పిలువబడే ఈ గ్రామంలో కాశీలో ఉన్నట్లుగా 18 సామాజిక వర్గాలకు మఠాలు ఉన్నాయి. అలాగే చండీశ్వరీ ఆలయం, కోటిలింగేశ్వరాలయం, భైరవస్వామి ఆలయం, రుదప్రమహేశ్వరాలయం, ఏకాదశరుద్రాలయం, మల్లికార్జున స్వామి ఆలయం, క్షేత్రపాలకుడు వీరభద్రస్వామి ఆలయాలు ఉన్నాయి.



వీరశైవ మతగురువైన రేణుకాచార్యులు చండికాంబ సహిత సోమేశ్వరాలయంలోని స్వయంభూ లింగం నుంచి ఉద్భవించి చివరకు అదే లింగంలో ఐక్యం అయినట్లు వీరశైవ కవి షడక్షరుడు రాసిన రాజశేఖర విలాసంలో ఉంది. వీరశైవ మతోద్ధరణ కోసం రేణుకాచార్యులు ఎంతోకృషి చేశారు . ఈ శైవపీఠానికి సంబంధించిన వివరాల ప్రకారం తానుకేశుడనే శైవాచార్యునికి రుదమునీశ్వరుడనే కుమారుడున్నాడు. తానుకేశుని అనంతరం రుదమునీశ్వరుని లింగాయతు మతానికి అధిపతిని చేశాడు. ఆయన కొలనుపాక కేంద్రంగా వీరశైవ మతాన్ని స్థాపించి ప్రచారం చేశాడని చెబుతారు. 10, 11వ శతాబ్దానికి చెందిన పశ్చిమ చాళుక్యుల కాలం నాటినుంచి నేటివరకు సోమేశ్వరుడు, చండికాంబ దేవతలు నిత్యపూజలు అందుకుంటున్నారు. చాళుక్యుల కాలంలో కొలనుపాక గ్రామం రాజప్రతినిధి స్థానంగా ఉండేదని సమాచారం. సైనికపరంగా దక్షిణాపథంలో కొలనుపాక ముఖ్యకేంద్రంగా ఉండేదట. రాజులు, రాజప్రతినిధులు ఆలయ నిర్మాణానికి పెద్దఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్లు దొరికిన శాసనాల్లోరాసి ఉంది అంటారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో ఉన్న ఈ దేవాలయానికి దేశ, విదేశాల నుంచి భక్తులు రోజు వచ్చి పోతుంటారు. మధ్యయుగానికి ముందు నుంచే ఇక్కడ ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా చెబుతారు. ఇక్కడ స్వామి వారు లింగాకారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఆలయంలో ఉన్న సహస్ర లింగేశ్వరుని కాకతీయ రాజు గణపతిదేవ చక్రవర్తి సోదరి మైలాంబ ప్రతిష్టించినట్లు ప్రతీతి. ప్రధానాలయంలోనే చండికాంబ అమ్మవారు ఉంటారు. కోరిన కోర్కెలు తీర్చమని అమ్మవారికి భక్తులు ముడుపులు కడతారు. కోర్కెలు తీరిన తర్వాత అమ్మవారికి ఒడిబియ్యం పోయడం ఇక్కడ ప్రత్యేకత. పక్కనే కోటొక్కలింగం అత్యంత రమణీయంగా భక్తులకు కనువిందు చేస్తుంది. దేవదేవుని ప్రతిరూపమైన లింగాకారానికి ఖర్జూరవు పండ్ల ఆకారంలో చెక్కబడిన చిన్నచిన్న లింగాలన్నిటినీ కలువుకుంటే కోటొక్కటి ఉంటాయని చెబుతారు. ఈ కోటొక్కలింగాన్ని దర్శిస్తే వునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం. ఆలయం ప్రాంగణంలోనే వురావస్తు శాఖ ఏర్పాటు చేసిన మ్యూజియం ఉంది. ఈ మ్యూజియం ఈ కొలనుపాక ఆలయం, గ్రామ చరిత్రకు సంబంధించిన పలు విషయాలను తెలియ జేస్తుంది. కళ్యాణ చాళుక్యులు, కాకతీయ రాజుల ఏలుబడిలో గొప్ప శైవక్షేత్రంగా కొలనుపాక వెలుగొందిన విషయాలను వివులంగా వివరిస్తోంది. శివరాత్రి పర్వదినం రోజు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.

చరిత్రను తెలిపే మ్యూజియం

ఆలయం ముందు వురావస్తు శాఖ ఏర్పాటు చేసిన మ్యూజియం ఉంది. ఈ మ్యూజియం ఈ కొలనుపాక ఆలయం, గ్రామ చరిత్రకు సంబంధించిన పలు విశిష్టతలను తెలియజేస్తోంది. కళ్యాణ చాళుక్యులు, కాకతీయ రాజుల ఏలుబడిలో గొప్ప శైవక్షేత్రంగా కొలనుపాక వెలుగొందిన విషయాలను వివులంగా వివరిస్తోంది. వీరశైవ, జైన, వైష్ణవ మతాలకు



సంబంధించిన మహోన్నత చరిత్రను మనకు అందిస్తోంది.

నాలుగు రాష్ట్రాల నుంచి భక్తులు

కొలనుపాక సోమేశ్వరాలయానికి తెలంగాణతో పాటు ప్రతి నిత్యం కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి లింగాయత్‌లు వస్తారు. తమ ఆరాధ్యదైవం సోమేశ్వరునితోపాటు జగద్గురువు రేణుకాచార్యులను దర్శనం చేసుకుని వెళ్తారు. శివరాత్రి పర్వదినం రోజు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. దేశ విదేశాల పర్యాటకులు వచ్చిపోతుంటారు.

ఎలా రావాలంటే..

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి పై సరిగ్గా 70 కిలో మీటర్ల వద్ద ఆలేరు ఉంటుంది. ఇక్కడి ఆర్టీసీ బస్‌లు, రైళ్లు ఉంటాయి. భక్తులు ఆలేరులో దిగిన తర్వాత ఆటోలు, ఆర్టీసీ బస్‌లలో ఐదుకిలోమీటర్ల దూరంలో ఉన్న కొలనుపాకకు వెళ్లవచ్చు. ఆలేరు చేర్యాల మార్గంలో కొలనుపాక ఉంది.

suryaacinema@gmail.com


సూర్య

cinema@suryaa.com

సినిమా

సూర్య
హైదరాబాద్
ఆదివారం
27 ఆగస్టు 2017

మన్మధుడి టైటిల్ లోగో వచ్చేసింది...



ప్రస్తుత కాలం లో ఊపిరి లాంటి డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న మన కింగ్ మరో డిఫరెంట్ జోనర్ కథ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. రాజుగారి గది చిత్రానికి సీక్వెల్ గా ఓంకార్ 2 ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే... అయితే ఈ చిత్రం లో కింగ్ నాగ్ నటించడం తో పాటు కోడలు సమంత కూడా నటించడం తో సినిమా కు మంచి హైప్ అందుకుంది. నాగ్ మానసిక వైద్యుని పాత్ర ఇప్పటికే డిజైన్ చేయగా, ఇక సమంత పాత్ర తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంచితే ఈ చిత్రం యొక్క టైటిల్ లోగోను, మరియు సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను కూడా వినాయక చవితి పండుగ సందర్భంగా విడుదల చేశారు యూనిట్. అదేవిధంగా అక్టోబర్ 13న చిత్రాన్ని భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు. పివిపి సినిమా, మ్యాటనీ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్ భారీ ఎత్తున ఉండనున్నాయి. ఇకపోతే థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో నాగార్జునకు జోడీగా శీరత్ కపూర్ నటిస్తుండగా అశ్విన్, వెన్నెల కిశోర్ లు పలు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

చిరు చేతుల మీదుగా శరభ పోస్టర్ విడుదల





జయప్రద ప్రధాన పాత్రలో ఆకాష్ కుమార్, మిస్టి చక్రవర్తి హీరో హీరోయిన్లు గారూపొందుతున్న చిత్రం 'శరభ'. యన్.నరసింహారావు దర్శకుడు. అశ్వనికుమార్ సహదేవ్ నిర్మాత. ఈ సినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను మెగాస్టార్ చిరంజీవి శనివారం ఉదయం ఇతని నివాసం లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి మాట్లాడుతూ 'కొన్ని రోజుల క్రితం జయప్రద వచ్చి ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేయాలని కోరారు. నేను ఈ మధ్య బయటకు పెద్దగా రావడం లేదని తనకు చెబితే మా ఇంట్లోనే ఈ ఫస్ట్‌లుక్, టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జయప్రద నన్ను కలిసిన సందర్భంలో ఈ శరభ సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పింగ్స్‌ను చూశాను. నాకు చాలా బాగా నచ్చాయి. జయప్రద, ఆకాష్ నటన అద్భుతంగా ఉంది. డైరెక్టర్ నరసింహారావు ఆషామాషీ సినిమాను తెరకెక్కించలేదని అర్థమైంది. ఇదొక సోషియో ఫాంటసీ మూవీ. దేవుడు, దెయ్యం, మనిషి మధ్య జరిగే కథ. నేను చేసిన సినిమాలతో పోల్చాలంటే జగదేకవీరుడు అతిలోక సుందరి మూవీలా ఉంటుంది. జయప్రద నటన చూసి ఎగ్జయిట్ అయ్యాను. తను గర్భం ధరించి పిల్లవాడిని కనే సమయంలో దెయ్యం ఆ బిడ్డను చంపాలనుకునే సందర్భంతో పాటు పిల్లవాడు వుట్టిన తర్వాత దెయ్యం జయప్రదను అవహించి బిడ్డను చంపేయాలనుకున్నప్పుడు జయప్రద పడే తపన అంతా చూసి గగ్గుర్పొడిచింది. అలాగే క్లైమాక్స్‌లో ఆకాష్ నరసింహస్వామిగా మారేటప్పుడు తనలో కలిగే మార్పులు, ఆకాష్ నటన చూసి అభినందించకుండా ఉండలేకపోయాను. సినిమా టేకింగ్ చూస్తే దర్శకుడు నరసింహ మాటల మనిషి కాదు, చేతల మనిషి అని అర్థం అయ్యింది. సినిమాటోగ్రఫీ, గ్రాఫిక్స్ అత్యుత్తమంగా ఉన్నాయి. సినిమా పెద్ద సెన్సేషనల్ హిట్ అవుతుందని నమ్మకంగా చెప్పగలను అన్నారు. అనంతరం జయప్రద మాట్లాడుతూ శరభ చిత్రం కంటే ముందు నాకు చాలా తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చినా మంచి పెర్ఫామెన్స్ ఉన్న రోల్‌ను చేయా లని వెయిట్ చేశాను. అలాంటి సమయంలో దర్శకుడు నరసింహ శరభ కథతో నా దగ్గరకు వచ్చారు. నా రోల్ చాలా బావుంటుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను చిరంజీవిగారు విడుదల చేయడం ఇంకా ఆనందంగా ఉంది. ఆయనకు నా ప్రత్యేకమైన కృాఎతజ్ఞతలు. హైటెక్నికల్ వేల్యూస్‌తో కూడిన సోషియో ఫాంటసీ మూవీ. ఆకాష్‌కు ఈ సినిమా పెద్ద బ్రేక్ అవుతుంది. మిస్టి, దర్శకుడు నరసింహ, నిర్మాతలు సహా అందరికీ అభినందనలు" అన్నారు.

చాలా సంవత్సరాలుగా డైరెక్టర్ కావాలనుకునే నా కల ఈ శరభ సినిమాతో తీరింది. ముఖ్యంగా చిరంజీవిగారు మా సినిమాకు సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. సినిమా గురించి చెప్పాలంటే మంచి చెడుల మధ్య పోరే ఈ సినిమా. రివేంజ్ కూడా ఉంటుంది. పక్కా కమర్షియల్ సోషియో ఫాంటసీ మూవీ. తండ్రి సెంటిమెంట్‌తో పాటు నరసింహస్వామి దైవబలం కూడా ఈ సినిమాలో ఉంటుంది. నన్ను నమ్మి నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, హీరో ఆకాష్‌కు నా కృాఎతజ్ఞతలని తెలిపారు దర్శకుడు ఎన్.నరసింహారావు. ఆకాష్ కుమార్, మిస్టి చక్రవర్తి, డా.జయప్రద, నెపోలియన్, నాజర్, వునీత్ ఇస్సార్, తనికెళ్ళ భరణి, ఎల్.బి.శ్రీరాం, పొన్‌వన్నన్, షాయాజీ షిండే, పృథ్వీ, చరణ్‌దీప్ తదితరులు నటించిన ఈ చిత్రానికి మ్యూజిక్: కోటి, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, కెమెరా: రమణ సాల్వ, ఆడియోగ్రఫీ: లక్ష్మీ నారాయణ ఎ.ఎస్, ఆర్ట్: కిరణ్‌కుమార్ మన్నె, పాటలు: వేదవ్యాస్, రామజోగయ్యశాస్త్రి, అనంతశ్రీరాం, నిర్మాత: అశ్వని కుమార్ సహదేవ్, రచన, దర్శకత్వం: యన్.నరసింహారావు.

ఈ చిత్రం లో మిల్కీ బ్యూటీ నటించనుందా ?



✦ ఈమె ప్రస్తుతం పలు తమిళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. మరో పక్క హిందీలోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు.

✦ మరి ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారా? లేక వీరిలో ఒకరు స్పెషల్ రోల్ లో నటించనున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


మిల్కీ బ్యూటీ తమన్నా కు ఇటీవల కాలం లో తెలుగులో ఏవిధమైన సినిమాలు లేవు. ఈమె ప్రస్తుతం పలు తమిళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. మరోపక్క హిందీలోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. కాగా, ఆమె మరో తెలుగు చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్, కూల్ బ్రీజ్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం యం.ఎల్.ఎ దర్శకుడు జయేంద్ర దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా తమన్నాను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ ఎటువంటి ప్రకటన రాలేదు కానీ ఇదివరకే కాజల్ నటిస్తున్నట్లు మాత్రం వార్తలు జోరుగా సాగాయి. మరి ఈ చిత్రం లో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారా? లేక వీరిలో ఒకరు స్పెషల్ రోల్ లో నటించనున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పీసీ శ్రీరాం సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. పూరి జగన్నాద్ దర్శకత్వం ఇజం చిత్రం తర్వాత కల్యాణ్‌రామ్ చేస్తున్న సినిమా ఇది. దీనితో పాటుఎన్టీఆర్ జై లవ కుశ చిత్రానికి నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు కల్యాణ్‌రామ్.

మేడ మీద అబ్బాయి థియేట్రికల్ ట్రైలర్ ఆవిష్కరణ



ఈ మధ్య మీ సినిమాలు మూస థోరణిలో వుంటున్నాయి. కొంచెం కొత్తగా ప్రయత్నించండి అని చాలా మంది చాలా రోజులుగా అడుగుతున్నారు. కొత్తగా ఏం చేయాలి? ఎలా చేయాలి? అని నేనూ ఆలోచిస్తూనే వున్నాను. అలా ఆలోచించి కొత్తగా నేను చేసిన ప్రయత్నమే మేడమీద అబ్బాయి అన్నారు అల్లరి నరేష్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి. ప్రజిత్ దర్శకత్వం వహించారు. నిఖిలా విమల్ కథానాయిక. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై బొప్పన చెంద్రశేఖర్ నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను శనివారం హైదరాబాద్‌లో హీరో అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీలో మరో నటుడున్నారు. ఆ నటుడిని బయటికి తీసుకురావాలి. మీలో వున్న ఆ నటన అంటే నాకు చాలా ఇష్టం. నేను, గమ్యం చిత్రాల తరహాలో సీరియస్ సినిమా చేద్దాం అని కెవ్వుకేక సమయంలో నిర్మాత బొప్పన చంద్రశేఖర్ అన్నారు. అయితే నిర్మాతగా ఆయనకు తొలి సినిమా కావడంతో ఆ సమయంలో అలాంటి సినిమా కరెక్టకాదని నేనే ఆయనను నిరుత్సాహపరిచాను. ఆ తరువాత నుంచి ఎప్పుడు కలిసినా మీ పంథాను మార్చండి. మిమ్మల్ని ప్రేక్షకులు కామెడీ పాత్రల్లోనే కాదు సీరియస్ పాత్రల్లోనూ చూడటానికి ఇష్టపడుతున్నారు అని చెబుతుండేవారు. గమ్యంలో గాలిశీను నవ్విస్తూనే ఏడిపిస్తాడు. అలాంటి కథ కోసం చాలా కాలంగా వెతికాను. దాదావు మూడేళ్ల క్రితం అలాంటి కథ దొరికింది. అదే ఒరు వడక్కన్ సెల్ఫీ. నిర్మాత ఈ సినిమా గురించి తెలిసి నన్ను చూడమన్నారు. కామెడీకి థ్రిల్లర్ అంశాల్ని మేళవించి చేశారు. అది నాకు బాగా నచ్చిడంతో రీమేక్ రీమేక్ చేశాం. మలయాళంలో ఈ చిత్రాన్ని నివీన్‌పాల్ చేశాడు. అతని బాడీలాంగ్వేజ్‌ని అనుసరించకుండా నా పంథాలో చేసిన చిత్రమిది. ఫీల్ మిస్సవకూడదనే ఉద్దేశ్యంతో మాతృాఎకను తెరకెక్కించిన దర్శకుడినే ఈ చిత్రానికి తీసుకున్నాం. మంచి సినిమా చేశానని మనస్ఫూర్తిగా చెబుతున్నాను. సెప్టెంబర్ 8న విడుదల కానుంది. సినిమాపై చాలా నమ్మకంతో వున్నాను. ఈ సినిమాతో నా కంటే హైపర్ ఆదికే ఎక్కువ పేరొస్తుంది అన్నారు. నిర్మాత బొప్పన చంద్రశేఖర్ మాట్లాడుతూ అల్లరి నరేష్ నటించిన అల్లరి, ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో..ఈ నాలుగు చిత్రాలు కలిస్తే ఎలా వుంటుందో మా మేడమీద అబ్బాయి చిత్రం ఆ స్థాయిలో వుంటుంది అన్నారు. హైపర్ ఆది మాట్లాడుతూ ఎక్కడ కామెడీ కావాలో అక్కడ కామెడీ వుంటుంది. ఎక్కడ థ్రిల్లింగ్ ఎలిమెంట్ కావాలో అక్కడ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ వున్న సినిమా ఇది. అల్లరి నరేష్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గేయరచయిత విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఎం.ఎస్.కుమార్, సీతారామరాజు పాల్గొన్నారు. అవసరాల శ్రీనివాస్, జయప్రకాష్, తులసి, సుధ, సత్యం రాజేష్, మధునందన్, జబర్దస్త్ ఆది, పద్మ జయంతి, రవిపక్రాష్, వెన్నెల రామారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఉన్ని ఎస్. కుమార్, సంగీతం: షాన్ రెహమాన్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: నందమూరి హరి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎం.ఎస్.కుమార్, సమర్పణ: శ్రీమతి నీలిమ, నిర్మాత: బొప్పన చంద్రశేఖర్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: జి.ప్రజిత్.

> గమ్యంలో గాలిశీను నవ్విస్తూనే ఏడిపిస్తాడు. అలాంటి కథ కోసం చాలా కాలంగా వెతికాను. దాదావు మూడేళ్ల క్రితం అలాంటి కథ దొరికింది. అదే ఒరు వడక్కన్ సెల్ఫీ. నిర్మాత ఈ సినిమా గురించి తెలిసి నన్ను చూడమన్నారు. కామెడీకి థ్రిల్లర్ అంశాల్ని మేళవించి చేశారు.



రామోజి ఫిల్మ్‌సిటి లో ఫైట్ చేస్తున్న స్టైలిష్ స్టార్

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అనుఇమ్మాన్యుయేల్ లు జంట్గా వ్కుంతం వంశి ద్రుష్కుడిగా ప్రిచ్యం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం నా పేరు సూర్య – నా ఇల్లు ఇండియా. కె. నాగబాబు సమర్పణలో, రామలక్ష్మి సినీ క్రియేషన్స్ బ్యానర్ లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసు సహ నిర్మాతగా ఈ చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రం లో యాక్షన్ కింగ్ అర్జున్, శరత్ కుమార్ లు ముఖ్య పాత్రల్లో న్టిస్తున్నారు. నా పేరు సూర్య – నా ఇల్లు ఇండియా చిత్ర షూటింగ్ రామోజీ ఫిలిం సిటీ లో ప్రుముఖ యాక్షన్ ఫైట్ మాస్టర్స్ రామ్– లక్ష్మణ్ సారధ్యం లో షూటింగ్ జరువుకుంటోంది. ఈ సినిమాను 2018, ఏప్రిల్ 27న విడుదల చేస్తున్నారు. బాలీవుడ్ సంగీత దర్శకుడు విశాల్– శేఖర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

ఈ సంద్ర్బంగా నిర్మాత శిరీషా శ్రీధర్ మాట్లాడుతూ.. స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న భారీ చిత్రం నా పేరు సూర్య – నా ఇల్లు ఇండియా ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీ లో జ్రుగుతుంది. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. అత్యంత భారీ తారాగణం, సాంకేతిక నిపుణులతో చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రీకరిస్తున్నాము అన్నీ కార్యక్రమాలు పూర్తి చేసి వచ్చే యేడాది ఏప్రిల్ 27 న విడుదల చేయడానికి సన్నాహాలు చేశేతున్నాము అని అన్నారు.

నటీనటులు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, యాక్షన్ కింగ్ అర్జున్, శరత్ కుమార్ తదితరులు, సాంకేతిక నిపుణులు: ఎడిటర్ – కోటగిరి వెంకటేశ్వరరావు (చంటి)

ఫైట్స్ – రామ్ లక్ష్మణ్, సాహిత్యం – రామజోగయ్య శాస్త్రి, ప్రొడక్షన్ డిజైనర్ – రాజీవన్, సినిమాటోగ్రఫి – రాజీవ్ రవి, సంగీతం – విశాల్ – శేఖర్, ప్రొడక్షన్ కంట్రోలర్ – డి. యోగానంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – బాబు, బ్యానర్ – రామలక్ష్మి సినీ క్రియేషన్స్, సమర్పణ – .నాగబాబు, సహ నిర్మాత – బన్నీ వాసు, నిర్మాత – శిరీషా శ్రీధర్ లగడపాటి, రచన, దర్శకత్వం – వక్కంతం వంశీ



దర్పణం చిత్ర ప్రారంభోత్సవం

వి. చిన్న శ్రీశైలం యాదవ్ గారి ఆశీస్సులతో శ్రీ సిద్ధి వినాయక ప్రొడక్షన్స్ సమర్పించు చిత్రం దర్పణం. ఈ నూతన చిత్ర ప్రారంభోత్సవం శనివారం రామానాయుడు స్టూడియోలో జరిగింది. ఈ చిత్రానికి క్లాప్‌ను పరచూరి వెంకటేశ్వర రావు ఇవ్వగా, కెమెరా స్విచ్ ఆన్ ఎన్ శంకర్ చేశారు. ఈ కార్యక్రమం లో నవీన్ యాదవ్, కాదంబరి కిరణ్, హీరో తనీష్ రెడ్డి, హీరోయిన్స్ అలెక్సియస్, సుబాంగి పంత్, సంగీత దర్శకుడు సిద్దార్థ్ సదాశివ, సహ నిర్మాత కేశవ్, నాగ మహేష్ లు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి నవీన్ యాదవ మాట్లాడుతూ నా తమ్ముడు ప్రవీణ్ యాదవ్ మొదటిసారిగా ఈ దర్పణం చిత్రానికి నిర్మాత గా వ్యవహరిస్తున్నాడు, ఏ ఆంటాకాలు కలగకుండా ఈ చిత్రం పూర్తి చేసి విజయం సాధించాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నా.. చిన్న సినిమా హాళ్ళను రాష్ట్రమంతటా ఏర్పాటు చేయగలిగితే చిన్న సినిమాలు బ్రతుకుతాయని ఈ సందర్భంగా గవర్నమెంట్ కు మనవి చేసుకుంటున్నా అన్నారు. దర్శకుడు వి రామకృాఎష్ణ మాట్లాడుతూ రెండు మూడు నెలల్లో సింగల్ షెడ్యూల్ తో సినిమా షూటింగ్ పూర్తిచేయనున్నాము, కథ విషయానికి వస్తే లవ్, సస్పెన్స్ థ్రిల్లర్. కథ బాగావచ్చింది, నాకు సహకరించిన నిర్మాతలకు నా కృాఎతజ్ఞతలని తెలిపారు. చైల్డ్ ఆర్టిస్ట్ గా నా కెరీర్ ప్రారంభించాను 'ఆ అయిదుగురు' చిత్రం లో ఒక పాత్ర చేసాను ఇప్పుడు దర్పణం చిత్రం తో హీరో గా నటిస్తున్నా అన్నారు హీరో తనిష్క్ రెడ్డి. నిర్మాత ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ మొదటిసారి నిర్మాతగా మారాను. దర్శకుడు చెప్పిన కథ నాకు బాగా నచ్చి సినిమా చేయడానికి నిర్ణయించుకున్నాను, తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా అని అన్నారు.



పంజాబ్ సీఎంతో ఫోన్‌లో మాట్లాడిన సోనియా

న్యూఢిల్లీ: వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు, డేరా సచ్చా సౌధ అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను సీబీఐ కోర్టు దోషిగా ప్రకటించిన నేపథ్యంలో పంజాబ్‌తో పాటు మరో మూడు రాష్ట్రాల్లో హింస చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్‌తో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఫోన్‌లో మాట్లాడారు. హింసాత్మక ఘటనలపై పంజాబ్ సీఎంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆందోళనకారులు పంజాబ్‌లో రెండు రైల్వేస్టేషన్లు, పెట్రోల్ బంకులకు నిప్పుపెట్టారు. మన్సా ప్రాంతంలో ఆదాయపన్ను శాఖ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయం ఆవరణలోని వాహనాలకు నిప్పుపెట్టారు. భటిండా, మన్సా, ముక్తిసర్, ఫిరోజ్‌పూర్‌లో కర్ఫ్యూ విధించారు.

ప్రధానికి కేరళ సీఎం లేఖ



తిరువనంతపురం: వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు, డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను సీబీఐ కోర్టు దోషిగా తెల్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చెలరేగిన అల్లర్లలో 30 మంది మృతిచెందగా, దాదావు 250 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. పౌరులకు, వారి ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్రధాని మోడీకి కేరళ సీఎం పినరయి విజయన్ లేఖ రాశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఉంటున్న మలయాళీలు భయాందోళనకు గురవుతున్నారని, తనకు అనేక ఫోన్‌కాల్స్ వస్తున్నాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సిర్సాలో తనిఖీలు.. తుపాకులు స్వాధీనం

- 144 సెక్షన్ విధించిన డీసీపీ సస్పెన్షన్
- ఆ జడ్జికి రక్షణ కల్పించండి
- గుర్మీత్ కేసు మూసేయాలని బెదిరించారు
- డేరా బాబా లీలలను బయటపెట్టిన జర్నలిస్ట్ ఆత్మహత్య



చండీగఢ్: ఆధ్యాత్మిక గురువు గుర్మీత్ సింగ్‌ను జైలుకు తరలించిన నేపథ్యంలో డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయం ఉన్న సిర్సాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆ ప్రాంతంలో ఆర్మీ బలగాలు భారీగా మోహరించాయి. ఈ సందర్భంగా భద్రతా బలగాలు తనిఖీలు నిర్వహించాయి. అక్కడే ఉన్న ఓ కారులో వారికి ఆయుధాలు లభ్యమయ్యాయి. రెండు ఏకే 47లు, తుపాకులు భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చడంతో ఆయన అనుచరులు పంజాబ్, హరియాణాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని పంచకుల ప్రాంతంలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు డీసీపీ అశోక్‌కుమార్ ప్రకటించారు. అయితే ఈ నిబంధన విషయంలో ఆయన స్పష్టత ఇవ్వకపోవడంతో అల్లర్లు ఇంకా పెచ్చుమీరాయి. 144 సెక్షన్ విధించినవుడు.. ఎవరైనా ఆయుధాలతో సంచరించినా, నలుగురైదుగురు ఒకే చోట గుమిగూడినా చర్యలు తీసుకుంటారు. ఆయుధాలతో కనిపిస్తే మాత్రమే చర్యలు తీసుకుంటామని డీసీపీ చేసిన ప్రకటన వల్లే హింస పేట్రేగిందని భావించిన హర్యానా పోలీసు శాఖ అశోక్‌కుమార్‌ను సస్పెండ్ చేసింది. డేరా బాబాను కోర్టు దోషిగా తేల్చిన నేపథ్యంలో ఆయన అనుచరులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఇది విధ్వంసకరంగా మారింది. బాబా అనుచరులు పెట్రోల్, డీజిల్ బాంబులతో భద్రతాసిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలో ఇప్పటి వరకు 31 మంది చనిపోగా, మరో 300 మందికి గాయాలైనట్లు తెలిసింది.అత్యాచార కేసులో డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను పంచకుల సీబీఐ ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఎంతో ఉత్కంఠ నడుమ సీబీఐ న్యాయమూర్తి జస్టిస్ జగ్దీప్ సింగ్ శుక్రవారం ఈ తీర్పును వెల్లడించారు. అయితే గుర్మీత్‌ను దోషిగా తేల్చడంతో హరియాణా, పంజాబ్ రాష్ట్రాల్లో విధ్వంసకర ఘటనలు చోటుచేసుకున్నాయి. లక్షలాది మంది ఆయన అనుచరులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో తీర్పు వెలువరించిన జస్టిస్ జగ్దీప్ సింగ్‌కు భద్రత కల్పించాలని హరియాణా ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించింది. డేరా అనుచరుల నుంచి జగ్దీప్‌కు ముప్పు ఉన్న నేపథ్యంలో ఆయనకు ఉన్నతస్థాయి భద్రత కల్పించాలని హరియాణా ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ తెలిపింది. అయితే జగ్దీప్‌కు కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలా లేదా అన్న దానిపై చర్చిస్తున్నట్లు హోంశాఖ పేర్కొంది. ఈ అంశంపై నిఘా వర్గాల సమాచారం పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. 2002లో ఇద్దరు సాధ్వీలపై అత్యాచారం చేసిన కేసులో గుర్మీత్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చింది. దీంతో ఆయనను హరియాణాలోని రోహ్‌తక్ జైలుకు తరలించారు. ఈ నెల 28న గుర్మీత్‌కు శిక్ష ఖరారు చేయనున్నారు. కాగా.. తీర్పు నేపథ్యంలో గుర్మీత్ అనుచరులు విధ్వంసానికి పాల్పడ్డారు. పలు వాహనాలను, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 30 మంది ప్రాణాలు కోల్పోయారు. సాధ్వీలపై అత్యాచారం కేసులో దోషిగా తేలిన డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ కేసును మూసేయాలని తనకు ఎన్నో బెదిరింపులు వచ్చాయని కేసును దర్యాప్తు చేసి సీబీఐ మాజీ పోలీసు అధికారి ములింజ నారాయణ్ వెల్లడించారు. 2002లో పంజాబ్, హరియాణా హైకోర్టు గుర్మీత్ కేసును సీబీఐకి అప్పగించినవుడు ఆయన ఢిల్లీ డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(స్పెషల్ క్రైం)గా విధులు నిర్వర్తిస్తున్నారు. గుర్మీత్ కేసును డిశంబర్ 12, 2002న తన అధీనంలోకి తీసుకున్న వెంటనే కొంతమంది సీబీఐ అధికారులు తన ఛాంబర్‌లోకి వచ్చి కేసును వీలైనంత త్వరగా మూసివేయాలని ఒత్తిడి చేసినట్లు 67ఏళ్ల నారాయణ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. పట్టు విడువకుండా కేసును దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎంతో మంది రాజకీయనాయకులు, వ్యాపారవేత్తల నుంచి కూడా బెదిరింపులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా చివరికి న్యాయమే గెలిచిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నారాయణ్ సీబీఐలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి పలు పదోన్నతులు పొంది జాయింట్ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారు. సీబీఐ చరిత్రలో ఈ విధంగా అగ్రస్థానాన్ని సంపాదించిన వారిలో ఈయనే ప్రథముడు. 38ఏళ్ల సర్వీసు అనంతరం 2009 నారాయణ్ పదవీవిరమణ చేశారు. వివాదస్పద ఆధ్యాత్మిక గురువు, డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌సింగ్‌పై నమోదైన అత్యాచారం కేసులో పంచకుల సీబీఐ కోర్టు నేడు తీర్పు వెలువరించనున్న విషయం తెలిసిందే. పూరా సచ్చా పేరుతో స్థానికంగా ఓ దిన పత్రికను నడిపే జర్నలిస్ట్ ఛత్రపతి సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయంలో ఇద్దరు మహిళలపై గుర్మీత్ బాబా అత్యాచారానికి పాల్పడినట్లు 2002లో బయటపెట్టారు. రామ్ రహీమ్ సింగ్ లైంగిక వేధింవులను బయటపెట్టిన కొద్ది నెలల తర్వాత అంటే 2002 అక్టోబరు 24 న జర్నలిస్ట్ ఛత్రపతి పాయింట్ బ్లాక్‌పై తుపాకితో కాల్చుకుని తన నివాసం సమీపంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన తండ్రిని హత్య చేశారని, ఇది ఆత్మహత్య కాదంటూ జర్నలిస్ట్ కుమారుడు అన్షుల్ న్యాయం కోసం ఒంటరి పోరాటం చేస్తున్నాడు. అంతకు ముందు గుర్మీత్ బాబా అక్రమాలపై పత్రిక ద్వారా ఛత్రపతి అనే విషయాలను వెల్లడించాడు. అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితోపాటు ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులకు గుర్మీత్ బాబా అక్రమాలు, లైంగిక వేధింపుల గురించి తెలువుతూ పూరా సచ్చా పత్రిక ద్వారా మూడు పేజీల లేఖను ప్రచురించారు. డేరా సచ్చా ప్రధాన కార్యాలయంలో గురువు రామ్ రహీమ్ సింగ్ మహిళలపై లైంగిక అకృత్యాలకు పాల్పడుతున్న విషయాన్ని స్పష్టంగా వివరించాడు. పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ విషయంపై న్యాయవిచారణ జరిపించాలని జిల్లా సెషన్స్ జడ్జిను ఆదేశించారు. హైకోర్టు ఆదేశాలతో జిల్లా న్యాయమూర్తి సమీక్షించి దీనిపై సీబీఐ విచారణ చేయాలని సిఫార్సు చేశారు. దీంతో 2002 డిసెంబరు 12 న సీబీఐ కేసు నమోదు చేసింది. ఐపీసీ సెక్షన్ 376, 506, 509 కింద కేసు నమోదు చేసిన సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది.

బ్రిడ్జిని జాతికి అంకితం చేయనున్న ప్రధాని



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 29న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్రాంతంలో పర్యటించనున్నారు. వచ్చే ఏడాది రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ పర్యటనకి ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ పర్యటనలో ప్రధాని మోడీ పలు ప్రాజెక్టులకి శంకుస్థా పనలు, మరికొన్నింటిని ప్రారంభోత్సవం చేయనున్నారు. రాజస్థాన్‌లోని 11 జిల్లాలని కలుపుతూ 873 కిమీ మేర పూర్తయిన 11 జాతీయ రహదారులని మోడీ జాతికి అంకితం చేయనున్నారు. కోటా, రాజ్‌సమంద్, ఉదయ్‌పూర్, బిల్వారా, నాగౌర్, బర్మేర్, సికర్, చురు, జోధ్‌పూర్, జైసల్మేర్ ప్రాంతాల్లో ఈ 11 జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది. కోటాకు సమీపంలోని చంబల్ నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 6 లేన్ల కేబుల్ బ్రిడ్జి కూడా ఈ ప్రాజెక్టుల్లో ఒకటి అవడం విశేషం. అంతేకాకుండా 556 కిమీ మేర నిర్మితం కానున్న మరో 6 జాతీయ రహదారులకి మోడీ భూమి వూజ చేయనున్నారు. మోదీ రాక నేపథ్యంలో అక్కడ అధికారంలో వున్న బీజేపీ మోదీకి భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

ఇదిలావుంటే, చంబల్ నదిపై కేంద్రం నిర్మించిన 6 లేన్ల కేబుల్ బ్రిడ్జిని డ్రోన్ కెమెరాల సహాయంతో చిత్రీకరించిన ఓ వీడియోను కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విటర్ ద్వారా విడుదల చేశారు.

లాలూకు ముఖం చాటేసిన రాహుల్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. దేశంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతుండటం, రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందు కు కాంగ్రెస్ సారథ్యం వహించాల్సిన తరుణంలో, అందులోనూ భాగస్వామ్య పార్టీల ర్యాలీలకు సైతం సంఘీభావం ప్రకటించాల్సిన తరుణంలో రాహుల్ ఈ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నార్వే ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఓస్లో వెళుతున్నట్టు రాహుల్ ఓ ట్వీట్‌లో తెలిపారు. 'నార్వే విదేశాంగ శాఖ ఆహ్వానం మేరకు కొద్ది రోజుల పాటు ఓస్లోకు వెళ్తున్నాను. అక్కడి రాజకీయ, వాణిజ్య, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్ల ప్రముఖులతో సమావేశమయ్యేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. ఆయన విదేశీ పర్యటన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఓరకంగా ఎదురుదెబ్బే. ఆదివారంనాడు పాట్నాలో లాలూ భారీ ర్యాలీ తలపెట్టారు. విపక్షాలతో కలిసి బలప్రదర్శన చేద్దామనుకుని ముందస్తు సన్నాహాలు కూడా చేసుకున్నారు. లాలూ ర్యాలీకి ఇప్పటికే బీఎస్‌పీ అధినేత్రి మాయావతి దూరంగా ఉండబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఇప్పుడు రాహుల్ కూడా ఆ జాబితాలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 'మహాకుటమి' ఏర్పాటు దిశగా లాలూ 'బీజేపీ భగావ్, దేశ్ బచావ్' పేరుతో ఈ ర్యాలీ తీస్తున్నారు. ఇక గుజరాత్‌తో సెప్టెంబర్ 1న విపక్షాలు మెగా ర్యాలీ తీయబోతున్నారు.

'సీఎంను తొలగించే ప్రశ్నే లేదు'




న్యూఢిల్లీ: రాం రహీం సింగ్ మద్ద తుదారుల విధ్వంసం నేపథ్యంలో హరి యాణ ముఖ్యమంత్రిగా మనోహర్ లాల్ ఖట్టర్‌పై బీజేపీ అధిష్టానం వేటు వేయనుందని వచ్చిన ఊహాగానాలకు తెరపడింది. హరియాణ సీఎంగా ఖట్టర్ ను తొలగించే ప్రసక్తే లేదని బీజేపీ అధి నాయకత్వం స్పష్టం చేసింది. హరి యాణ బీజేపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ అనిల్ జైన్, సీనియర్ నేత కైలాశ్ విజయ్‌వార్గి యాతో భేటీ అయిన పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ మేరకు స్పష్టత ఇచ్చినట్టు సమాచారం. అంతే కాకుండా తాజా విధ్వంసం నేపథ్యంలో ఖట్టర్‌ను ఢిల్లీకి పిలిపించి.. వివరణ కోరే అవకాశం కూడా లేదని షా క్లారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. డేరా స్వచ్ఛ సౌ దా చీఫ్ గుర్మీత్ రాంరహీం సింగ్‌కు రేప్ కేసులో శిక్షపడటంతో ఆయ న మద్ద తుదారుల దాడులు, విధ్వంసంతో హరియాణ అట్టుడికిన సంగతి తెలి సిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హింస తలెత్తడంతో హైకోర్టు సైతం సీఎం ఖట్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం పంచ కుల తగలబడుతున్న చూస్తూ మిన్నకుండిపోయారని ఖట్టర్‌ను హైకోర్టు మంద లించింది. అయినప్పటికీ ఖట్టర్‌పై చర్య తీసుకోరాదని బీజేపీ అధిష్టానం నిర్ణయించినట్టు తెలుస్తోంది. డేరా స్వచ్ఛ సౌదాకు భారీ మద్దతు ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున హింస తలెత్తకుండా ఖట్టర్ ప్రభుత్వం నియంత్రించగలిగిందని షా అభిప్రాయపడినట్టు సమాచారం.

బీహార్‌కు రూ. 500 కోట్ల ఆర్థిక సాయం



పట్నా: భారీ వరదలకు అతలాకుతలమై న బీహార్ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థికసాయం అందించారు. రాష్ట్రంలో ని వరద ప్రభావిత ప్రాంతాల్లో శనివారం ఏరియల్ సర్వే నిర్వహించిన మోదీ.. బిహార్ కు వెంటనే రూ. 500కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేగాక, వరద నష్టాన్ని అంచనా వేసేందుకు ఓ కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. ఈ ఉదయం పూర్ణియా చేరుకున్న ప్రధాని మోడీ.. బిహా ర్ సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం సుశీల్ మోడీతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. అనంతరం సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల బిహార్‌లో భారీ వరదలు సంభ వించిన విషయం తెలిసిందే. వరదల కారణంగా అనేక గ్రామాలు నీటముని గాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటివరకు 400 మందికి పైగా ప్రజలు వరదల్లో మృఎతిచెందారు. అటు ఉత్తర్‌ప్రదేశ్, అసోం, బంగాల్ రాష్ట్రాల్లోనూ వరదలు సంభవించి పదుల సంఖ్యలో గ్రామాలు నీటమునిగాయి.

ఆ మాట అంటే కాల్చేయండి




వెనిస్: అల్లాహ్ అక్బర్ అని ఎవరన్నా వారిని వెంటనే కాల్చిపారేయండి అంటూ వెనిస్ మేయర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేవుతున్నాయి. నీటి మీద తేలియాడే నగరంగా వెనిస్‌కు పేరుంది. ఇటీవల బార్సిలోనాలో ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించి 13 మంది ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనిస్ మేయర్ లూగీ బ్రుగ్నారో ఈ వ్యాఖ్యలు చేశారు. వెనిస్‌లోని సెయింట్ మార్క్స్ స్క్వేర్ దగ్గర ఎవరైనా అల్లాహ్ అక్బర్ అని అరిస్తే వాళ్లని పోలీసులు కేవలం నిమిషాల వ్యవధిలోనే కాల్చిపారే యండంటూ వ్యాఖ్యలు చేశారు. మార్చి నెలలో వెనిస్‌లో ప్రఖ్యాత రియాల్టో బ్రిడ్జిని పేల్చేసి ఎంతోమంది పర్యాటకుల ప్రాణాలను తీసేందుకు ప్రయత్నించిన నలుగురు ఉగ్రవాదులను అధికారులు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఉగ్రవాదులను హెచ్చరిస్తూ వారిని నేరుగా అల్లా దగ్గరకే పంవుతామని వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

రెచ్చిపోయిన ఉత్తర కొరియా



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరి కా సహా పొరుగుదేశాలతో కవ్వింపు చర్యల కు పాల్పడు తున్న కయ్యాల మారి ఉత్తర కొరియా మరో సారి రెచ్చిపోయింది. ఒకే రోజు మూడు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిం చింది. అయితే మూడు ప్రయోగా లు విఫలమైనట్లు అమెరికా మిలి టరీ వెల్లడించింది. కొరియన్ పెని న్సులాకు తూర్పున ఉన్న సముద్రంలోకి ఉ.కొరియా ఈ క్షిపణులను ప్రయోగిం చింది. అయితే ఇవన్నీ తక్కువ శ్రేణి గల క్షిపణులు అని యూఎస్ పసిఫిక్ కమా ండ్ తెలిపింది. మొదటి రెండు క్షిపణులు విఫలమ య్యాయని.. ఇక మూడో క్షిపణి ప్రయోగించిన కొద్ది క్షణాల్లోనే పేలిపోయిందని పేర్కొంది. అయితే గువా మ్‌ను లక్ష్యంగా చేసుకుని వీటిని ప్రయోగించలేదని వెల్లడించింది. క్షిపణి ప్రయోగాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వివరిం చినట్లు శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ సారా శాండర్స్ తెలిపారు. గత నెల్లో ఉత్తర కొరియా ఖండాంతర క్షిపణిని ప్రయోగించిన విషయం తెలిసిందే. అమెరికా ప్రధాన భూభాగాలను ధ్వంసం చేయగల సామర్థ్యం ఆ క్షిపణికి ఉందని ఉ.కొరియా హెచ్చరించింది. అంతేగాక అమెరికా భూభాగమైన గువామ్ ద్వీపం పై ఏ క్షణంలోనైనా క్షిపణి ప్రయోగిస్తానని ఉ.కొరియా కవ్వింపు చర్యలకు పాల్ప డింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా యి. ఉ.కొరియా తీరుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాస్త నెమ్మదించిన ఉ.కొరియా తాజాగా మళ్లీ క్షిపణి ప్రయోగాలు చేయడం గమనార్హం.

శ్రీజన్ కుంభకోణంపై సీబీఐ విచారణ



పాట్నా: బీహార్‌లో పెనుదుమారం రేపిన శ్రీజన్ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు ప్రారం భించింది. ప్రభుత్వానికి చెందిన దాదావు రూ.1000 కోట్ల సొమ్మును ఓ స్వచ్ఛంద సంస్థ ఖాతాల్లోకి అక్రమంగా మళ్లించిన వ్యవహారంపై 10 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. శ్రీజన్ మహిళా వికాస్ సమితి డెరెక్టర్ మనోర మాదేవితోపాటు ఆ సంస్థకు చెందిన మరో కొందరు ప్రతినిధు లు, బ్యాం కు అధికారులను నిందితులుగా పేర్కొంటూ కేంద్ర దర్యాప్తు సంస్థ కేసులు పెట్టింది. బాదల్‌పూర్ కేంద్రంగా పనిచేసే శ్రీజన్ మహిళా వికాస్ సమితి 2019-13 మధ్య వేర్వేరు ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకు అధికారుల తో కుమ్మక్కై సర్కార్ నిధులను తన ఖాతాల్లోకి మళ్లించుకుందన్నది ప్రధాన ఆరోపణ. ఈ నెల 4న శ్రీజన్ కుంభకోణం వెలుగులోకి రాగా.. బిహార్ పోలీసు శాఖలోని ఆర్థిక విభాగం దర్యాప్తు ప్రారంభించింది. అయితే, ఈ కేసును విచారణకు స్వీక రించాలని బిహార్ ప్రభుత్వం సిఫారసు చేయడంతో సీబీఐ రంగంలోకి దిగింది.

భేష్! బస్సు సిబ్బంది సాహసం



న్యూఢిల్లీ: ఆ డ్రైవర్, కండక్టర్లు 150 మంది ప్రయాణికులను రక్షించారు. సీబీఐ కోర్టు డేరా బాబాను దోషిగా ప్రకటించిన అనంతరం ఉత్తరాదిలో అల్లర్లు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఈశాన్య ఢిల్లీలోని జ్యోతి నగర్ లోనూ డేరా సచ్ సౌదా అనుచరులు రెచ్చిపోయారు. అల్లర్లు జరుగుతున్న సమయంలో హెల్మెట్ ధరించిన నలుగురు వ్యక్తులు బస్సు ఆపి, అద్దాలు పగలగొట్టడం మొదలుపెట్టారు క్షణాల్లో మరో 40 మందికి పైగా వ్యక్తులు హెల్మెట్ ధరించి బస్సును చుట్టుముట్టారు. ఆ సమయంలో బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నారు. అల్లరి మూక డ్రైవర్ రమేష్ కుమార్ మీద పెట్రోల్ పోశారు. మరికొందరు బస్సు వెనుక వైపు కూడా పెట్రోల్ పోయడం మొదలుపెట్టారు. డ్రైవర్ వెంటనే పెట్రోల్ పడిన తన షర్ట్ విప్పేసి, బస్సు తలువులు తెరిచాడు. అయితే, కొంతమంది దుండగులు బస్సులోకి వచ్చి ప్రయాణికులను బలవంతంగా కూర్చోబెట్టారు. ఈ బస్సు వెనకాలే వస్తున్న మరో బస్సు సిబ్బంది ఈ విషయం గమనించి, ఆ బస్సులో ఉన్న దాదావు మరో 70 మంది పైగా ప్రయాణికులను కిందికి దించేశారు. మరోవైవు డ్రైవర్ రమేష్ కుమార్ తన బస్సులో ప్రవేశించిన దుండగులను ఎదుర్కొంటూ ప్రయాణికులందరినీ కిందకి దించిన తర్వాతే చివరిలో బయటకు వచ్చాడు. అయినా సరే దుండగులు డ్రైవర్ కండక్టర్, ప్రయాణికులను వదిలిపెట్టలేదు. రాళ్లతో దాడులు చేయడం మొదలుపెట్టారు. ఆ బస్సులకు నిప్పటించారు. బస్సు సిబ్బంది కనుక అప్రమత్తంగా కానట్లయితే.. దుండగులు ప్రయాణికులతో సహా బస్సును తగలబెట్టేవారు. తమ ప్రాణాలు కాపాడిన ఆ బస్సు సిబ్బందికి ప్రయాణికులు సోషల్ మీడియా ద్వారా అభినందిస్తున్నారు.

అమెరికా చేతిలో ఆధార్ డేటా!

- సంచలన ప్రకటన చేసిన వికీలీక్స్
- ప్రత్యేక టూల్‌తో ఆధార్ డేటాను తెలుసుకునే ప్రయత్నం
- దీనిపై ఓ డాక్యుమెంట్‌ను ప్రచురించిన వికీలీక్స్
- రియల్ టైమ్‌లో ఆధార్ డేటాబేస్‌ను తెలుసుకోవచ్చని ప్రకటన



న్యూఢిల్లీ: వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అంటూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. దీంతో అనేక కేంద్ర పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేయడంపై సందిగ్ధత నెలకొంది. అయితే ఆధార్ డేటా సురక్షితమేనని ప్రభుత్వం చెప్పుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఆధార్ డేటాబేస్‌ను అమెరికా నిఘా సంస్థ తెలుసుకునే అవకాశం ఉందని వికీలీక్స్ సంచలన ప్రకటన చేసింది. అమెరికా కేంద్ర దర్యాప్తు సంస్థ(సీఐఏ) ఓ ప్రత్యేక టూల్ సాయంతో ఆధార్ డేటాను రహస్యంగా తెలుసుకునేందుకు ప్రయత్నిస్తోందని వికీలీక్స్ ఓ డాక్యుమెంట్‌ను ప్రచురించింది. ఈ మేరకు ట్విటర్ ద్వారా డాక్యుమెంట్ లింక్‌ను షేర్ చేసింది. ఎక్స్‌ప్రెస్‌లేన్ అనే టూల్‌ను సీఐఏ ఉపయోగిస్తోంది. ఈ టూల్‌ను అమెరికాకు చెందిన క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్ తయారుచేసింది. దీని సాయంతో క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్‌కు అనుసంధానంగా ఉన్న సర్వీసుల నుంచి డేటాను రహస్యంగా తెలుసుకోవచ్చు అని వికీలీక్స్ డాక్యుమెంట్స్‌లో పేర్కొంది. ఆధార్ నమోదు కోసం ఉపయోగించిన బయోమెట్రిక్ పరికరాలలో కొన్నింటిని క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్ తయారుచేసింది. ఈ పరికరాలను ఉడాయ్ కూడా ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో వికీలీక్స్ డాక్యుమెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. అంతేగాక.. క్రాస్‌మ్యాచ్ లాంటి కంపెనీల బ్యాగ్రౌండ్‌ను చూసుకోకుండానే ఉడాయ్ వీటిని ధ్రువీకరించి ఉంటుంది అని వికీలీక్స్ డాక్యుమెంట్‌లో పేర్కొంది. అంతేగాక రియల్ టైమ్‌లో ఆధార్ డేటాబేస్‌ను సీఏఐ తెలుసుకోవచ్చు అని తెలిపింది. క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్ వార్తల్లోకి రావడం ఇదే తొలిసారి కాదు. 2011లో అమెరికా పాక్‌లో సీక్రెట్ ఆపరేషన్ చేపట్టి.. అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అమెరికా మిలిటరీ క్రాస్‌మ్యాచ్ తయారుచేసిన ఓ పరికరంతోనే లాడెన్‌ను గుర్తించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

ట్రంప్ సంచలన నిర్ణయం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో తీసుకున్న నిర్ణయానికి స్వస్తి పలుకుతూ.. అమెరికా మిలటరీలో ట్రాన్స్‌జెండర్ల నియామకం చేపట్టొద్దని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాన్స్‌జెండర్ల రిక్రూట్‌మెంట్‌పై నిషేధం విధిస్తూ.. సంబంధిత మెమొరాండంపై ట్రంప్ సంతకం చేశారు. ట్రాన్స్‌జెండర్లకు మిలటరీలో ఉద్యోగాలు కల్పించి రక్షణశాఖ విధివిధానాలను చెడగొట్టారని ఒబామాపై ట్రంప్ విమర్శలు చేశారు. విభాగాల పాలసీలను గుర్తించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. అందుకే తాను ట్రాన్స్‌జెండర్ల నియామకంపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల మిలటరీపై ఎలాంటి తీవ్రమైన ప్రభావం ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ విషయంపై గత నెలలోనే ట్విటర్ ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించిన ట్రంప్.. తాజాగా మెమొరాండంపై సంతకం చేశారు.

ఈ మేరకు శ్వేతసౌధం ఆ మెమొరాండం విడుదల చేసింది. మిలటరీలో ట్రాన్స్‌జెండర్ల నిషేధంపై 2018 ఫిబ్రవరి 21లోగా ప్రణాళిక రూపొందించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిషేధాన్ని 2018 మార్చి 23 నుంచి అమల్లోకి తీసుకురావాలని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు మిలటరీలో స్థానం కల్పిస్తూ గతేడాది ఒబామా నిర్ణయం తీసుకున్నారు. మరోవెవు ట్రంప్ నిర్ణయంపై డెమొక్రటిక్ నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

చైనా షూ బాక్సులపై త్రివర్ణ పతాకం

- డోక్లామ్, లడఖ్ చర్యలతో చైనాపై మండిపడుతున్న భారతీయులు
- ఈ చర్యతో మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నవైనం
- ప్రతి బాక్సుపై చైనీస్ అక్షరాలతో రాసి ఉన్న లేబుళ్లు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన దుకాణం యజమాని



బీజింగ్:చైనా నుంచి ఉత్తరాఖండ్‌లోని అల్మోడాకు దిగుమతి అయిన షూ బాక్సులపై భారత త్రివర్ణ పతాకాన్ని ముద్రించడం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే డోక్లామ్, లడఖ్ చర్యలతో చైనాపై మండిపడుతున్న భారతీయులు ఈ చర్యతో మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన జాతీయ పతాకంలో ఉండే మూడు రంగులతో కూడిన బాక్సుల్లో బూట్లను ప్యాకింగ్ చేసి పంపినట్లు అల్మోడా పట్టణంలోని ఫుట్‌వేర్ దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. త్రివర్ణ పతాకంతో డిజైన్ చేసిన మొత్తం 12 బాక్సులను పోలీసులు సీజ్ చేశారు. ఈ బాక్సులు చైనా నుంచి వచ్చినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి బాక్సుపై చైనీస్ అక్షరాలతో రాసి ఉన్న లేబుళ్లను పోలీసులు గుర్తించారు. అలాగే చైనా నుంచి దిగుమతి అయినట్లు బాక్సులపై స్పష్టంగా రాసి ఉందని చెప్పారు. ఇప్పటికే డోక్లామ్ వివాదం నడుస్తుండటంతో.. ఇప్పుడు ఈ చర్య భారత్, చైనా దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. డోక్లామ్ వివాదం నేపథ్యంలో భారతీయుల మనోభావాలను దెబ్బతీసేందుకు చైనా కంపెనీలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చైనా సరిహద్దుకు ఆనుకొని ఉండే పిథోరగఢ్ జిల్లాకు అత్యంత సమీపంలో అల్మోడా పట్టణం ఉంటుంది. అల్మోడాలోని బోరా షూ కలెక్షన్ దుకాణం యజమాని బిషన్ సింగ్ బోరా ఫిర్యాదు మేరకు కేసు బుక్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని రుద్రపూర్‌కు చెందిన డీలర్ తమన్నా ఫుట్‌వేర్ నుంచి ఈ 12 బూట్ల పెట్టెలు వచ్చినట్లు బిషన్ సింగ్ పోలీసులు వెల్లడించారు. దీంతో తమన్నా ఫుట్‌వేర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే తమన్నా ఫుట్‌వేర్‌కు కూడా ఈ బాక్సులు ఢిల్లీ నుంచి సరఫరా అయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు అల్మోడా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ) రేణుకా దేవి వెల్లడించారు.

'నా నిర్ణయంలో తప్పు లేదు'

పల్లెకెలె : శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో భారత్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత జట్టు లంక పర్యటనలో ఇప్పటివరకూ ఏకపక్షం కాని మ్యాచ్ అదే. ఈ వన్డేలో శ్రీలంక... టీమిండియాను ఓడించినంత పనిచేసింది. లక్ష్యఛేదనలో 131 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన దశలో.. ఇక భారత్ ఓటమి ఖయామనే అంతా అనుకున్నారు. అయితే మిస్టర్ కూల్ ధోని.. భువనేశ్వర్ జోడీ అద్వితీయ పోరాటపటిమను ప్రదర్శించి భారత్‌కు విజయాన్ని అందించారు. రెండో వన్డేలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో సారథి కోహ్లీ చేసిన మార్పులు ఈ పరిస్థితికి కారణమని పలు విమర్శలు వినిపించిన నేపథ్యంలో... కోహ్లీ వివరణ ఇచ్చారు. తాను తీసుకున్న నిర్ణయంపై ఎలాంటి విచారం లేదని స్పష్టం చేశాడు. కెప్టెన్‌గా ఇతర బ్యాట్స్‌మెన్లకు కూడా అవకాశం కల్పించాల్సి ఉంటుందని చెప్పాడు. తాను మూడో స్థానంలో బ్యాటింగ్‌కి వచ్చినా... అదే ఫలితం ఉండేదని వివరించాడు. కేదార్ జాదవ్ ఔట్ అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లీని 4 పరుగులకే ధనుంజయ పెవిలియన్‌కు పంపించాడు.





సైనా ఓటమి

సెమీస్‌లో జపాన్ షట్లర్ నొజోవా ఒకుహర చేతిలో పరాజయం

- కాంస్యంతో సరిపెట్టుకున్న హైదరాబాదీ
- బరిలోంచి నిష్క్రమించిన శ్రీకాంత్
- సెమీస్‌కు చేరుకున్న పీవీ సింధు
- ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

గ్లాస్గో : ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్ మహిళల సింగిల్స్ విభాగంలో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మళ్లీ నిరాశ పరిచింది. తన ప్రత్యర్థి జపాన్ షట్లర్ నొజోవా ఒకుహర చేతిలో ఓటమి పాలైంది. ఎన్నో ఆశల మధ్య సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. తొలి గేమ్‌లో దూకుడు ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్న సైనా.. ఆ తర్వాత వరుస గేముల్లో ఓటమి పాలైంది. తొలి గేమ్‌లో 21-12తో విజయం సాధించిన సైనా ఆ తర్వాత 17-21, 10-21తో వరుస గేముల్లో ఓటమి పాలైంది. తొలుత రెండో గేమ్ ఉత్కంఠగా సాగింది. ఇద్దరి మధ్యా ఒకానొక సమయంలో పాయింట్లు సమానమైనప్పటికీ చివరికి ఒకుహరనే పై చేయిగా నిలిచి 21-17 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక మూడో గేమ్‌లో ఒకుహర మొదటి నుంచీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దాంతో సైనా 20-10 పాయింట్ల తేడాతో ప్రత్యర్థి చేతిలో సైనా ఓటమి పాలైంది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో స్కాట్లాండ్ క్రీడాకారిణి గిల్‌మార్‌పై విజయం సాధించి సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి సెమీస్‌లో ఓటమి పాలై కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.





సెమీస్‌కు సింధు

ఇదిలా ఉండగా... మరో తెలుగమ్మాయి పీవీ సింధు సైతం మరో పతకం ఖాయం చేసుకుంది. చాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సింధూ అద్భుత విజయం సాధించి సెమీస్‌లో అడుగుపెట్టింది. క్వార్టర్ ఫైనల్లో చైనా షట్లర్ సన్ యూపై పూర్తి స్థాయి ఆధిపత్యం ప్రదర్శించిన సింధూ 21-14, 21-9 తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి ప్రత్యర్థిని వుంజుకునేందుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగిన సింధు ముందు సన్‌యూ నిలవలేకపోయింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇది ఆమెకు మూడో పతకం కానుండటం విశేషం. ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్ కూడా సింధునే. ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం సింధు నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

కిదాంబి ఓటమి..

మరో తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ చాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాడు. ప్రపంచ నెం.1 సన్ వాన్ హో(కొరియా)తో హోరాహోరీగా జరిగిన పోరులో 14-21, 18-21 తేడాతో పరాజయం పాలయ్యాడు. తొలి గేమ్‌ను చేజార్చుకున్న కిదాంబి.. రెండో గేమ్‌లో వుంజుకొని మంచి ఆటతీరును కనబరిచినప్పటికీ.. అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు.

విరాట్ 300 దాటేశాడు



పల్లెకెలె : అసాధారణ ఫామ్‌తో భారత క్రికెట్‌లో ఓ ప్రత్యేక స్థానం దక్కించుకున్న ప్రస్తుత టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ తన జట్టును విజయపథంలో నడిపిస్తు అన్ని వర్గాల అభినందనలు అందుకుటున్నాడు. అదే క్రమంలో విరాట్ తాజాగా అరు దైన ఫీట్ అందుకున్నాడు. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న భారత్... ఆతిథ్య జట్టుతో వన్డే సీరీస్‌లో తలపడుతోంది. గత గురువారం పల్లెకెలె వేదికగా జరిగిన రెండో వన్డే విరాట్ కోహ్లీ కెరీర్‌లో 300వ అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. అంత ర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టినప్పటి నుంచి ఫిట్‌నెస్, అద్భుత ఫామ్‌తో రాణిస్తూ ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఇప్పటి వర కు 191 వన్డేలు.. 60 టెస్టులు.. 49 అంతర్జాతీయ టీ20 మ్యా చ్‌ల్లో పాల్గొన్నాడు. 2008లో శ్రీలంకతో దంబుల్లా వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన విరాట్ ఈ సుధీర్ఘ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అందుకు న్నాడు. తన 300వ మ్యాచ్ గురించి విరాట్ స్పందిస్తూ... 'నేను అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసి 9ఏళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా భారత్ క్యాపు ధరించడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. మైదానంలో అడుగుపెట్టినప్పుడల్లా నా అత్యుత్తమ ఆటను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా. ఎల్లప్పుడూ అలా చేయడానికే ఇష్టపడతా'నని చెప్పుకొచ్చాడు.

భయపడే ప్రశ్నే లేదు : శ్రీధర్

పల్లెకెలె : శ్రీలంకతో రెండో వన్డేలో బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాల వల్లే భారత జట్టు మిడిల్ ఆర్డర్ కుప్పకూలిందనే వాదనను ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ తోవుచ్చాడు. కొన్ని సందర్భాల్లో తడబాటు సహజమేనన్న కోచ్... విషయాన్ని గ్రహించాలన్నాడు. ఒక్క మ్యాచ్‌లో ఏదో జరిగిందని భయపడుతూ ప్రయోగాలకు దూరంగా మాత్రం ఉండలేమన్నాడు. లంకేయులతో రెండో వన్డేలో ప్రయోగాలు చేయడం వల్ల కొన్ని విషయాలను నేర్చుకున్నామని ఈ సందర్భంగా శ్రీధర్ పేర్కొన్నాడు. 'ప్రతీ గేమ్ నుంచి ఏదొకటి నేర్చుకుంటూ ముందుకు సాగడంపైనే మాదృష్టి. లంకతో ఆడిన గత మ్యాచ్‌లో ఒక అద్భుతమైన పాఠాన్ని నేర్చుకున్నాం. ఒకవేళ ప్రయోగాలు చేయకపోతే నేర్చుకునేది ఏముంటుంది'అని శ్రీధర్ ప్రశ్నించాడు.

స్క్వాష్ చాంప్ జోష్న చిన్నప్ప

పురుషుల సింగిల్స్ టైటిల్ సౌరవ్ ఘోషల్‌కు



గ్రేటర్ నొయిడా : హెచ్‌సీఎల్ జాతీయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టెటిల్‌ను జోష్న చిన్నప్ప కైవసం చేసుకుంది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరవ్ ఘోషల్ సొంతం చేసుకున్నాడు. శనివారం జరిగిన ఫైనల్స్‌లో చిన్నప్ప, ఘోషల్ వరుసగా లక్ష్య రవీంద్రన్, మహేష్ మంగోంకర్‌లను ఎదుర్కొన్నారు. గతేడాది ఫైనల్స్‌లో దీపికా పల్లికల్ చేతిలో ఓడిపోయిన చిన్నప్ప ఈ ఏడాది తుది పోరులో రవీంద్రన్‌ను 11-6, 8-11, 11-2, 11-4 తేడాతో ఓడించింది. జోష్నకు గట్టి పోటీనిచ్చే పల్లికల్ చీలమండ నొప్పికారణంగా చివరి నిమిషంలో టోర్నీ నుంచి వైదొలిగింది. పురుషుల సింగిల్స్‌లో మంగోకర్ నుంచి ఘోషల్ గట్టి పోటీ ఎదురైంది. 11-8, 11-13, 11-9, 11-6 తేడాతో ఘోషల్ టెటిల్‌ను దక్కించుకున్నాడు. జాతీయ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకున్న ఇరువురూ సమానంగా చెరో రూ.1.5 లక్షల ప్రైజ్ మనీని గెలుచుకున్నారు.

మా ఆత్మ విశ్వాసం చెక్కు చెదరలేదు : కపుగెదెర

పల్లెకలె : భారత్-శ్రీలంక ఐదు వన్డేల సీరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలు కావడంతో శ్రీలంక జట్టు సభ్యుల్లో ఆత్మవిశ్వాసం కొరవడిందన్న వాదనను ఆ దేశ జట్టు తాత్కాలిక కెప్టెన్ కపుగెదెర కొట్టిపారేశాడు. జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, ఇప్పటి వరకు తాము చెప్పుకోదగ్గ ప్రదర్శనే చేశామన్నారు. అయితే రెండో మ్యాచ్‌లో ఓడిపోవడం బాధాకరమైన విషయమనీ, జట్టు సభ్యులు అనుకున్న స్థాయిలో ప్రదర్శన చేయలేకపోయారని అభిప్రాయపడ్డాడు. ఆదివారం పల్లెకలె వేదికగా జరగబోయే మూడో మ్యాచ్‌పై పూర్తిగా దృష్టి సారిస్తామని తెలిపాడు. ఈ మ్యాచ్‌కు ఇప్పటి వరకు తుదిజట్టును ఎంపిక చేయలేదని, అన్ని కోణాల్లో ఆలోచించిన అనంతరం నిర్ణయం తసుకుంటామని వెల్లడించాడు. వరుస పరాజయాల బాట పడుతున్న శ్రీలంకకు సిరీస్‌లోని మిగతా మూడు మ్యాచ్‌లూ కీలకమే. ఐదు వన్డేల సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో... 2019లో జరిగే ప్రపంచ క్రికెట్ కప్ పోటీల్లో స్థానం సంపాదించాలంటే మిగతా మూడు మాచ్‌ల్లో శ్రీలంక కచ్చితంగా రెండు గెలవాల్సి ఉంటుంది. దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దాని గురించి ఆలోచించడం లేదనీ, ఆదివారం జరగబోయే మూడో వన్డేపైనే దృాఎష్టి సారిస్తున్నామని తెలిపాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·